# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జ్లు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.

ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094



ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 12, | సంచిక 217, | పేజీలు -12 | శనివారం - 14 - జూన్ - 2025 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,


## ఎలా బతికానో కూడా తెలియదు



న్యూఢిల్లీ : అహ్మదాబాద్ ఎయిరిండియా విమాన ప్రమాదంలో మొత్తం 265 మందికి(ఇప్పటిదాకా అధికారిక లెక్కల ప్రకారం) మరణించారు. విమానం నుంచి ప్రాణాలతో బయటపడింది రమేష్ ఒక్కడే. ప్రస్తుతం సివిల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అతన్ని ప్రధాని మోదీ పరామర్శించి ఘటన గురించి అడిగి తెలుసుకున్నారు.

## 'ఏపీలో శాంతి భద్రతలు క్షీణించాయి'



ఢిల్లీ: ఏపీలో శాంతి భద్రతలు దిగజారి పోయాయన్నారు వైఎస్సార్‌సీపీ ఎంపీ గురుమూర్తి. ఇందుకు అనంతపురం జిల్లాలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులపై టీడీపీ నేతల అత్యాచారానికి పాల్పడిన ఘటనలే ఉదాహరణ అని ఆయన పేర్కొన్నారు. ఈ అంశంపై ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేశామని, అత్యాచారానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరామన్నారు.

2లో

## ఆ ఒక్క ప్రయాణికుడు ఎలా తప్పించుకున్నాడో తెలుసా?



అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా విమానం ప్రమాదం

265 మంది మృతి.. ప్రాణాలతో బయటపడిన ఒకే ఒక్కడు

టేకాఫ్ అయిన వెంటనే విమానం ముక్కలైందన్న విశ్వాస్ కుమార్

సీటుతో సహా బయటపడటంతో అగ్నికీలల నుంచి తప్పించుకున్న ప్రయాణికుడు

## ట్యాపింగ్ కేసు.. వ్యూహం మార్చిన సిట్



ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తును సిట్ అధికారులు ముమ్మరం

హైదరాబాద్: సుదీర్ఘకాలం అమెరికాలో తలదాచుకున్న ఎస్ఐబీ మాజీ చీఫ్ టి.ప్రభాకర్‌రావు తిరిగి రావడం, ఆయన విచారణ పర్వం కొనసాగుతుండటంతో అక్రమ ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తును సిట్ అధికారులు ముమ్మరం చేశారు. విచారణ అధికారులు

# దమ్ముంటే లై డిటెక్టర్ టెస్టుకు రా

# రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్

- ఫార్ములా-ఈ కేసులో సోమవారం ఏసీబీ విచారణకు కేటీఆర్
- సీఎం రేవంత్ రెడ్డికి లై డిటెక్టర్ టెస్టుకు రావాలని కేటీఆర్ సవాల్
- న్యాయమూర్తి సమక్షంలో లైవ్‌లో పరీక్షకు సిద్ధమా అని ప్రశ్న
- నల్ల సంచిలో దొరికిన డబ్బుల వ్యవహారంపై సీఎంకు పరోక్ష విమర్శ
- ప్రభుత్వం నడపలేక ప్రజల దృష్టి మరల్చేందుకే ఆరోపణ అని ఆగ్రహం





2లో

హైదరాబాద్ : ఫార్ములా-ఈ కేసులో తనకు ఏసీబీ నుంచి నోటీసులు అందాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. దమ్ముంటే ఇద్దరం కలిసి లై డిటెక్టర్

## ఫార్ములా-ఈ రేసు కేసు కేటీఆర్‌కు మళ్ళీ ఏసీబీ నోటీసులు



వివరాలు 2లో..

- నెల 16న ఉదయం 10 గంటలకు విచారణకు హాజరుకావాలని ఆదేశం
- గత నెలలో అమెరికా పర్యటన కారణంగా విచారణకు హాజరుకాని కేటీఆర్
- రూ.55 కోట్ల నిధుల దుర్వినియోగం ఆరోపణలపై ఏసీబీ దర్యాప్తు
- కేసులో ఏ1గా కేటీఆర్, ఏ2గా అర్వింద్ కుమార్, ఏ3గా బీఎల్ఎన్ రెడ్డి



## తెలంగాణ వ్యాప్తంగా వానలు...

### హైదరాబాద్‌లో రోడ్లపైకి నీరు, ట్రాఫిక్ కష్టాలు

తెలంగాణ అంతటా విస్తరించిన నైరుతి రుతుపవనాలు

రాష్ట్రంలో రాబోయే ఐదు రోజులు వర్ష సూచన

దక్షిణ, పశ్చిమ తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం

## కుమారుడి అడ్మిషన్ కోసం పటాన్‌చెరు వెళ్లిన పవన్ కల్యాణ్



## విజయ్ భాయ్ ఇక లేరంటే నమ్మలేకపోతున్నాను: ప్రధాని మోదీ

అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ దుర్మరణం

రూపానీ కుటుంబ సభ్యులను శుక్రవారం పరామర్శించిన ప్రధాని నరేంద్ర మోదీ

"విజయ్‌భాయ్ ఇక లేరనే వార్తను జీర్ణించుకోలేకపోతున్నాను" అంటూ ప్రధాని ఆవేదన

రూపానీతో తనకున్న ఏళ్లనాటి స్నేహాన్ని, కలిసి పనిచేసిన రోజులను గుర్తుచేసుకున్న మోదీ

నిరాడంబరుడు, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడిన నేతగా రూపానీకి నివాళి

ప్రమాదంలో ప్రాణాలతో బయటపడ్డ ఏకైక వ్యక్తిని కూడా ఆసుపత్రిలో పరామర్శించిన ప్రధాని

న్యూఢిల్లీ : గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ సీనియర్ నేత విజయ్ రూపానీ అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదంలో మరణించడం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన విజయ్ రూపానీ కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



# 28 గంటల్లో బ్లాక్ బాక్స్ స్వాధీనం చేసుకున్నాం

## కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనలో కీలక పరిణామం

ప్రమాదం జరిగిన 28 గంటల్లోనే ఫ్లైట్ డేటా రికార్డర్ (బ్లాక్ బాక్స్) లభ్యం

ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) స్వాధీనం

విచారణకు ఈ పరికరం అత్యంత సహాయకారి అన్న కేంద్ర మంత్రి

కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ఎక్స్‌లో వెల్లడి



వివరాలు 2లో..

న్యూఢిల్లీ : అహ్మదాబాద్‌లో గురువారం జరిగిన ఘోర విమాన ప్రమాద ఘటనలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ విమానానికి చెందిన బ్లాక్ బాక్స్‌ను అధికారులు నేడు స్వాధీనం చేసుకున్నారు. ఈ దుర్ఘటనలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి

## గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ మృతి పట్ల పవన్ కల్యాణ్ సంతాపం



- అహ్మదాబాద్ వద్ద కూలిన ఎయిర్ ఇండియా విమానం
- గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ సహా 241మంది మృతి
- ఆయన మృతిపట్ల ఏపీ డిప్యూటీ సీఎం పవన్ దిగ్భ్రాంతి.. ప్రగాఢ సంతాపం
- లండన్‌లో కుటుంబాన్ని కలిసేందుకు వెళ్తుండగా ఈ ఘోర దుర్ఘటన
- విమాన ప్రమాదంలో మరణించిన రెండో గుజరాత్ సీఎంగా విజయ్ రూపానీ

అమరావతి : గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ సీనియర్ నేత విజయ్ రూపానీ (68) నిన్న అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదంలో మృతిచెందిన విషయం తెలిసిందే.

# ఇది చంద్రబాబు నిరంకుశత్వానికి చెంపపెట్టు అన్న వైఎస్ జగన్

## సుప్రీం తీర్పుతో చంద్రబాబు కుట్ర బట్టబయలైందని వ్యాఖ్య

- కొమ్మినేనికి సుప్రీంలో ఊరట లభించడంపై జగన్ స్పందన
- అమరావతి మహిళలపై వ్యాఖ్యల కేసులో కొమ్మినేనికి సుప్రీంకోర్టులో ఊరట
- సీనియర్ జర్నలిస్టును వెంటనే విడుదల చేయాలన్న సుప్రీం ఆదేశాలు
- ప్రజల దృష్టి మరల్చేందుకే చంద్రబాబు కృత్రిమ వివాదం సృష్టించారని ఆరోపణ
- కొమ్మినేనికి సంబంధం లేని వ్యాఖ్యలు ఆపాదించారని జగన్ విమర్శ



వివరాలు 2లో..

అమరావతి : అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యల కేసులో సీనియర్ పాత్రికేయుడు, సాక్షి చానల్ న్యూస్ యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావుకు సుప్రీంకోర్టులో ఊరట లభించడంపై వైసీపీ అధినేత జగన్ స్పందించారు. "సత్యమేవ జయతే" అంటూ ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు గారిని వెంటనే విడుదల చేయాలంటూ సుప్రీంకోర్టు ఆదేశాలు చంద్రబాబు గారికి పెద్ద చెంపపెట్టు.

## పేర్ని నాని పాపం పండింది.. అవినీతి సొమ్ము కక్కిస్తాం: మంత్రి కొల్లు రవీంద్ర

- మాజీ మంత్రి పేర్ని నానిపై కొల్లు రవీంద్ర ఫైర్
- తప్పు చేసిన వారిని చట్టం వదిలిపెట్టదని తీవ్ర హెచ్చరిక
- టిడ్కో ఇళ్లు, సీఆర్జెడ్ భూముల కేటాయింపులపై పేర్ని నానిని నిలదీత
- మెడికల్ కాలేజీ భూ సేకరణలో రూ.8 కోట్ల అవకతవకలు జరిగాయని ఆరోపణ
- పేర్ని నాని సానుభూతి రాజకీయాలకు కాలం చెల్లిందని విమర్శ



వివరాలు 2లో..

అమరావతి : వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి పేర్ని నానిపై రాష్ట్ర గనులు, అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పేర్ని నాని పాపం పండిందని,

## ఎలా బతికానో కూడా తెలియదు

మొదటి పేజి తరువాయి

ఘటన గురించి అడిగి తెలుసుకున్నారు. మరికొన్ని జాతీయ మీడియా సంస్థలు కూడా ఆయన నుంచి వివరాలు సేకరించే ప్రయత్నాలు చేస్తున్నాయి. అయితే.. "నమ్మలేకపోతున్నా.. ఎలా బతికానో కూడా తెలియట్లేదు" అంటూ అతను చెబుతున్నాడు. విమానంలో 11ఏ సీట్‌లో కూర్చున్న రమేష్.. ఎమర్జెన్సీ విండో నుంచి దూకి ప్రాణాలు రక్షించుకున్నారంటూ తొలుత పోలీసులు చెప్పారు. అతని సోదరుడు ధీరేంద్ర సోమ్‌బాయ్ కూడా అదే స్టేట్‌మెంట్ ఇచ్చారు. అయితే రమేష్ మాత్రం జరిగింది అది కాదని స్పష్టత ఇచ్చారు. అంతా క్షణాల్లో జరిగిపోయిందని, తమ విమానం నేలకూలుతుందన్న విషయం తనకు అర్థమైంది. ఆ వెంటనే విమానం కిందకు వచ్చి ముక్కలై.. పేలిపోయిందని.. ప్రమాద క్షణాలను గుర్తు చేసుకున్నారు. 40 ఏళ్ల బ్రిటిష్ ఇండియన్ అయిన విశ్వాష్ కుమార్ రమేష్.. ఏదో అద్భుతం జరిగినట్లే ప్రమాదం నుంచి బయటడ్డారు. ప్రమాద సమయంలో విమానం నేలను తాకి రెండు ముక్కలైంది. ఆ సమయంలో సీటు ఎగిరి కాస్త దూరం పడిపోయింది. ఈ క్రమంలోనే నాకు గాయాలయ్యాయి. ఈ ఘోర ప్రమాదంలో అసలు ఎలా బతికానో కూడా తెలియదు అని రమేష్ ప్రధాని మోదీ సహా తనను పలకరించిన వారికల్లా చెబుతున్నాడు. "ప్రమాదం జరిగాక నేను బతకడం కష్టమనే అనుకున్నా. అయితే నా సీటు దగ్గర్లో విమాన ప్రధాన భాగం ఉందని కనిపించింది. అక్కడ కొంచెం సందు కనిపించింది. నా సీటు బెల్ట్‌ను నెమ్మదిగా తొలగించి.. పాకుంటూ బయటకు వచ్చా. నా చుట్టుపక్కల వాళ్లలో కొందరు చనిపోయి ఉన్నారు. కొందరికి ఊపిరి ఆగిపోతున్న పరిస్థితి. అది చూశాక.. ఎలా తప్పించుకోవాలో నాకు అర్థం కాలేదు. బయటకు వచ్చాక.. విమానం పేలిపోయిందని ఏదో భాషలో(గుజరాతీ) అంతా అరుస్తున్నారు. ఆ గందరగోళ వాతావరణంలోనే నడుచుకుంటూ వచ్చి ఆంబులెన్స్ ఎక్కాను" అని రమేష్ తెలిపారు. ప్రస్తుతం కోలుకుంటున్న రమేష్‌ను.. త్వరలో పోలీసులు, దర్యాప్తు కమిటీ ప్రశ్నించే అవకాశం ఉంది.

## 'ఏపీలో శాంతి భద్రతలు క్షీణించాయి'

మొదటి పేజి తరువాయి

పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. 'అత్యాచారానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరాము. హరికృష్ణ పై దాడికి సంబంధించి జాతీయ మానవ హక్కుల సంఘం స్పందించి నివేదిక పంపాలని ఏపీ ప్రభుత్వానికి ఆదేశాలు ఇచ్చింది. బాధ్యులను కఠినంగా శిక్షించాలని కోరుతున్నాం. ఏపీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు చివాట్లు పెట్టింది. సాక్షి మీడియాను నిర్వీర్యం చేసేందుకు, ఏపీ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరించారు. కొమ్మినేని శ్రీనివాస్ పై ఏపీ ప్రభుత్వం అక్రమంగా ఎస్సీ ఎస్టీ కేసులు పెట్టింది. విశ్లేషకుడు చెప్పిన వ్యాఖ్యలకు కొమ్మినేనికి ఆపాదించడం సరికాదు కొమ్మినేనిని విడుదల చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఇది శుభపరిణామం' అని ఎంపీ గురుమూర్తి వ్యాఖ్యానించారు.

ఏపీలో మహిళలపై తీవ్రమైన అఘాయిత్యాలు

ఏపీలో మహిళలపై తీవ్రమైన అఘాయిత్యాలు జరుగుతున్నాయని అరకు ఎంపీ తనుజారాణి పేర్కొన్నారు. అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలలో చిన్న చిన్న బాలికలపై అత్యాచారాలు జరిగాయన్నారు. దీనిపై ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేశామని, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ఎంపీ తనుజా రాణి తెలిపారు. వైఎస్సార్‌సీపీ నేతలను ఏపీ పోలీసులు టార్గెట్ చేస్తున్నారని, చిత్రహింసలకు గురిచేస్తున్నారన్నారు.

## ఆ ఒక్క ప్రయాణికుడు ఎలా తప్పించుకున్నాడో తెలుసా?

న్యూఢిల్లీ : అహ్మదాబాద్‌లో గురువారం జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో 265 మంది మరణించగా, ఒక్క ప్రయాణికుడు మాత్రం అద్భుతంగా ప్రాణాలతో బయటపడ్డారు. ఎయిర్ ఇండియాకు చెందిన ఏఐ171 విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ఈ ఘోర దుర్ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడ్డ విశ్వాశ్ కుమార్ రమేశ్ తాను ఎలా రక్షించబడ్డాడో వివరించారు. విశ్వాశ్ కుమార్ విమానంలో 11ఏ నంబర్ సీటులో ఎడమవైపున ఉన్న అత్యవసర ద్వారం పక్కన కూర్చున్నారు. టేకాఫ్ అయిన కొద్దిసేపటికే విమానం గాల్లోనే ముక్కలైపోయిందని, తన సీటు విమానం నుంచి విడిపోయి దూరంగా ఎగిరిపడిందని ఆయన తెలిపారు. అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రమేశ్ వైద్యులతో మాట్లాడుతూ "విమానం ముక్కలైంది, నా సీటు ఊడివచ్చింది. అలా నేను ప్రాణాలతో బయటపడ్డాను" అని చెప్పారు. విమానం ఛిద్రమైనప్పుడు తాను సీటు బెల్టుతో ఉండగానే బయటకు విసిరివేయబడ్డానని, అంతేగానీ తాను దూకలేదని ఆయన స్పష్టం చేశారు. గాయాలతో బయటపడ్డ ఆయన ప్రస్తుతం ట్రామా వార్డులో వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. లండన్‌లోని గాట్విక్ విమానాశ్రయానికి వెళ్లాల్సిన బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం, అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి గురువారం మధ్యాహ్నం 1:39 గంటలకు టేకాఫ్ అయింది. టేకాఫ్ అయిన కొద్దిసేపటికే విమానం సమీపంలోని ఒక వైద్య కళాశాల హాస్టల్‌పై కుప్పకూలింది. ప్రమాద సమయంలో విమానంలో 230 మంది ప్రయాణికులు, 12 మంది సిబ్బంది ఉన్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం విమానం టేకాఫ్ అయ్యాక కేవలం 600 నుంచి 800 అడుగుల ఎత్తుకు మాత్రమే చేరుకుని, వెంటనే కిందకు కూలిపోయింది. కూలిపోయే ముందు విమానం నుంచి భారీగా మంటలు, దట్టమైన నల్లటి పొగలు ఎగిసిపడటం చాలా దూరం నుంచి కనిపించిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. టేకాఫ్ అయిన వెంటనే పైలట్ 'మేడే' (అత్యవసర పరిస్థితి) సందేశాన్ని అహ్మదాబాద్ ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌కు పంపినట్టు తెలిసింది. ఈ ఘటనపై అధికారిక దర్యాప్తు ప్రారంభమైంది. విమానం కూలిపోవడానికి గల కారణాలను తెలుసుకోవడానికి కీలకమైన బ్లాక్ బాక్స్ (ఫ్లైట్ డేటా రికార్డర్, కాక్‌పిట్ వాయిస్ రికార్డర్) కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఎయిర్ ఇండియా వెల్లడించిన వివరాల ప్రకారం మృతి చెందిన ప్రయాణికుల్లో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటిష్ వారు, ఏడుగురు పోర్చుగీస్ వారు, ఒక కెనడియన్ ఉన్నారు. మిగిలిన 12 మందిలో ఇద్దరు పైలట్లు, 10 మంది విమాన సిబ్బంది ఉన్నారు. గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ నాయకుడు విజయ్ రూపానీ కూడా ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు.

## ట్యాపింగ్ కేసు.. వ్యూహం మార్చిన సిట్

హైదరాబాద్: సుదీర్ఘకాలం అమెరికాలో తలదాచుకున్న ఎస్ఐబీ మాజీ చీఫ్ టి.ప్రభాకర్‌రావు తిరిగి రావడం, ఆయన విచారణ పర్వం కొనసాగుతుండటంతో అక్రమ ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తును సిట్ అధికారులు ముమ్మరం చేశారు. విచారణ అధికారులు అడుగుతున్న ప్రశ్నలకు ఆయన దాటవేత ధోరణిలో సమాధానాలు చెప్తుండటంతో తమ వ్యూహం మార్చారు. ఈ కేసులో ఇప్పటికే అరెస్టు అయి, బెయిల్‌పై బయటకు వచ్చిన నిందితులను మరోసారి ప్రశ్నించాలని నిర్ణయించారు. ఎస్ఐబీలోని ఎస్ఓటీకి నేతృత్వం వహించిన డి.ప్రణీత్‌రావు ఈ కేసులో అరెస్టు అయిన తొలి నిందితుడు. ప్రస్తుతం బెయిల్‌పై ఉన్న ఈయన్ను బుధవారం ప్రభాకర్‌రావుతో కలిపి విచారించారు. తాజాగా శుక్రవారం సైతం విచారణ హాజరుకావాల్సిందిగా నోటీసులు జారీ చేశారు. ప్రభాకర్‌రావు శనివారం మరోసారి సిట్ ఎదుట విచారణకు వస్తుండటంతో ఒక రోజు ముందు ప్రణీత్‌ను ప్రశ్నించనుండటం ప్రాధాన్యం సంతరించుకుంది. అక్రమ ఫోన్ ట్యాపింగ్ కేసుకు మూలం ఎస్ఐబీ కార్యాలయంలోని హార్డ్‌డిస్క్‌లు ధ్వంసం చేయడం. ఎస్ఐబీ అదనపు ఎస్పీగా పని చేస్తున్న డి.రమేష్ ఫిర్యాదు ఆధారంగా కుట్ర, నమ్మక ద్రోహం, నేరపూరిత చర్యలు, ప్రజా ఆస్తుల విధ్వంసం తదితర సెక్షన్ల కింద నమోదైన ఈ కేసులో చాన్నాళ్ల తర్వాత టెలిగ్రాఫిక్ యాక్ట్ చేర్చారు. నల్లగొండ జిల్లాలో పని చేస్తూ, ఇన్‌స్పెక్టర్ హోదాలో 2018లో ఎస్ఐబీలోకి ప్రవేశించిన దుగ్యాల ప్రణీత్ రావుకు 2023లో డీఎస్పీగా యాక్సిలేటరీ పదోన్నతి లభించింది. ఈయన ఎస్ఐబీలో ఉన్న మిగిలిన అధికారుల మాదిరిగా కాకుండా విధులు నిర్వర్తించారు. ఎస్ఐబీ కార్యాలయంలో తన కోసం ప్రత్యేకంగా రెండు గదులను ఏర్పాటు చేసుకున్నారు. హైస్పీడ్ ఇంటర్నెట్ కనెక్షన్ కూడా తీసుకు 17 అత్యాధునిక కంప్యూటర్లతో పని చేశారు. మావోయిస్టులు, ఉగ్రవాదులు, సంఘ విద్రోహక శక్తుల పేరుతో పలువురు రాజకీయ నాయకులు, ప్రముఖుల ఫోన్లు ట్యాప్ చేశారనేది ప్రధాన ఆరోపణ. ప్రణీత్ తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ నిఘాకు సంబంధించిన అనేక వివరాలను తన వ్యక్తిగత డ్రైవ్‌ల్లో భద్రపరుచుకున్నారని, 2023 డిసెంబర్ 4 రాత్రి ఎస్ఐబీ కార్యాలయంలోకి వచ్చిన ప్రణీత్ రావు అక్కడి సీసీ కెమెరాలు పని చేయకుండా ఆపేసి కంప్యూటర్లలో ఉన్న సమాచారాన్ని డిలీట్ చేయడంతో పాటు ఎస్ఐబీకి చెందిన 42 హార్డ్ డిస్క్‌లను ఎత్తుకెళ్లినట్లు అధికారులు గుర్తించారు. రెండు టీబీల డేటాను డిలీట్ చేయడంతో పాటు దాదాపు 1600 పేజీల కాల్ డేటాను కూడా ప్రణీత్ రావు తగులబెట్టినట్లు, కొన్ని హార్డ్ డిస్క్‌ల్ని ధ్వంసం చేయడంతో పాటు మరికొన్ని తీసుకుపోయి వాటి స్థానంలో కొత్తవి పెట్టినట్లు తేల్చారు. ప్రణీత్ రావు ఎస్ఐబీలో పని చేసినప్పుడు 30 మంది సిబ్బందితో ప్రత్యేక బృందం ఉంది. అప్పట్లో ఎస్ఐబీ చీఫ్‌గా ప్రభాకర్‌రావు ఉండటంతో ఆయనకు తెలిసే ఇదంతా జరిగిందని సిట్ అనుమానిస్తోంది. ఈ ఆరోపణల్లో అత్యధికం ప్రభాకర్‌రావు ఖండిస్తుండటంతో సిట్ అప్రమత్తమైంది. శుక్రవారం ప్రణీత్‌రావు నుంచి సేకరించే వివరాల ఆధారంగా శనివారం ప్రభాకర్‌రావుకు సంధించాల్సిన ప్రశ్నావళిని సిద్ధం చేయనున్నారని తెలిసింది. ప్రణీత్ తర్వాత భుజంగరావు, తిరుపతన్న, రాధాకిషన్‌రావులకూ నోటీసులు జారీ చేసి ప్రశ్నించేందుకు సిట్ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

## తెలంగాణ వ్యాప్తంగా వానలు... హైదరాబాద్‌లో రోడ్లపైకి నీరు, ట్రాఫిక్ కష్టాలు

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు చురుగ్గా విస్తరించడంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. రానున్న ఐదు రోజుల పాటు తెలంగాణలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ విభాగం శుక్రవారం వెల్లడించింది. వాతావరణ శాఖ అధికారుల వివరాల ప్రకారం, రుతుపవనాలు చురుగ్గా కదులుతుండటంతో రాష్ట్రంలోని దక్షిణ, పశ్చిమ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ సమయంలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు కూడా వీచే అవకాశం ఉందని వారు హెచ్చరించారు. ఈరోజు ఉమ్మడి మహబూబ్‌నగర్, నిజామాబాద్, మెదక్, నల్గొండ జిల్లాలతో పాటు వికారాబాద్ జిల్లాలోనూ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. మరోవైపు, రుతుపవనాల ప్రభావంతో హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం వర్షం కురిసింది. బేగంబజార్, కోఠి, సుల్తాన్ బజార్, అబిడ్స్, బషీర్‌బాగ్, నాంపల్లి, లిబర్టీ, హిమాయత్‌నగర్, నారాయణగూడ, లక్డీకపూల్, ఖైరతాబాద్, ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతాల్లో రోడ్లు నీటితో నిండిపోయాయి. దీంతో పలుచోట్ల ట్రాఫిక్ స్తంభించడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

# దమ్ముంటే లై డిటెక్టర్ టెస్టుకు రా





దమ్ముంటే ఇద్దరం కలిసి లై డిటెక్టర్ పరీక్షకు హాజరవుదామని సవాల్ విసిరారు. ప్రభుత్వం నడపడం చేతకాక, ప్రజల దృష్టిని మరల్చేందుకు కాంగ్రెస్ పార్టీ సర్కస్‌లు చేస్తోందని ఆయన ఆరోపించారు. ఫార్ములా-ఈ కేసులో భాగంగా సోమవారం ఉదయం 10 గంటలకు విచారణకు హాజరుకావాల్సిందిగా అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) తనను ఆదేశించిందని కేటీఆర్ తెలిపారు. ఈ కేసులో రూ. 44 కోట్లు బ్యాంకు నుంచి బ్యాంకుకు బదిలీ అయ్యాయని, ఆ మొత్తం ఫార్ములా-ఈ సంస్థ ఖాతాలోనే భద్రంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. చట్టాన్ని గౌరవించే పౌరుడిగా తాను సోమవారం ఏసీబీ అధికారుల ముందు హాజరై, దర్యాప్తునకు పూర్తిగా సహకరిస్తానని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ క్రమంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశిస్తూ కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. "పదేళ్ల క్రితం నల్ల సంచి నిండా డబ్బులతో దొరికిపోయిన వ్యక్తి ఎవరో ఎవరైనా గుర్తు చేయగలరా?" అంటూ పరోక్షంగా ఓటుకు నోటు కేసును ప్రస్తావించారు. "మిస్టర్ రేవంత్ రెడ్డి, మనమిద్దరం ఏసీబీ దర్యాప్తును ఎదుర్కొంటున్నాం కదా. అలాంటప్పుడు ఒక న్యాయమూర్తి సమక్షంలో ఇద్దరం లై డిటెక్టర్ పరీక్ష తీసుకుందాం. దానిని టీవీలో ప్రత్యక్ష ప్రసారం చేద్దాం. తెలంగాణ ప్రజలే ఎవరు దోషో నిర్ణయిస్తారు. నాతో పాటు ఈ పరీక్షకు వచ్చే ధైర్యం మీకుందా?" అని కేటీఆర్ సవాల్ విసిరారు. రాష్ట్రం దివాలా తీసిందని ప్రతిరోజూ చెబుతున్న మీరు, పదేపదే విచారణలు, ప్రచారాలతో ప్రజాధనాన్ని ఎందుకు వృధా చేస్తున్నారని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. "ప్రభుత్వం నడపడం చేతకాకపోతే, ప్రజలను సర్కస్‌లు, ఇతర పరధ్యానాలతో బిజీగా ఉంచుతారు! కాంగ్రెస్, వారి ముఖ్యమంత్రి చేసే విన్యాసాలు మమ్మల్ని నిరోధించలేవు" అని కేటీఆర్ తీవ్రంగా వ్యాఖ్యానించారు. ఫార్ములా-ఈ లాంటి అంతర్జాతీయ ఈవెంట్ ద్వారా హైదరాబాద్ కీర్తిని పెంచే ప్రయత్నం చేస్తే, దానిపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. నిధులన్నీ పక్కాగా ఖాతాలోనే ఉన్నప్పుడు, ఈ విచారణల పేరిట రాద్ధాంతం ఎందుకని ఆయన నిలదీశారు.

## ఇది చంద్రబాబు నిరంకుశత్వానికి చెంపపెట్టు అన్న వైఎస్ జగన్





మొదటి పేజి తరువాయి

సుప్రీంకోర్టు ఆదేశాలు చంద్రబాబు గారికి పెద్ద చెంపపెట్టు. నిరంకుశంగా, అప్రజాస్వామికంగా, అరాచకంగా వ్యవహరిస్తున్న చంద్రబాబుకు న్యాయస్థానం గట్టిగా బుద్ధిచెప్పింది. ప్రాథమిక హక్కులకు, స్వేచ్ఛకు ఈ అరెస్టు తీవ్ర భంగకరమని కోర్టు చెప్పడం ముదావహం. అమరావతి నిర్మాణం పేరిట వేల కోట్ల అవినీతి నుంచి, తన పాలనా వైఫల్యాల నుంచి, క్షీణించిన లా అండ్ ఆర్డర్ పరిస్థితులపై తీవ్రంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో ప్రజల దృష్టిని మళ్లించడానికి తన ఎల్లో ముఠాతో కలిసి చంద్రబాబుగారు కృత్రిమ వివాదాన్ని సృష్టించారు. అబద్ధాలు, మోసాలతో కూడిన పాలననుంచి మళ్లించడానికి, తాను చేయని వ్యాఖ్యలను కొమ్మినేని గారికి ఆపాదించి, దానిచుట్టూ తన ఎల్లో గ్యాంగ్‌ద్వారా పథకం ప్రకారం విషప్రచారం చేయించారు. వాటిని పట్టుకుని రాష్ట్రవ్యాప్తంగా రౌడీయిజం చేశారు, ఆస్తులను ధ్వంసం చేశారు. మహిళల నిరసన పేరుతో ఒక ముసుగు వేసుకుని సాక్షి మీడియా యూనిట్ ఆఫీసులమీద, కార్యాలయాలమీద అరాచకంగా దాడులు చేయించారు. మీడియా స్వేచ్ఛను, ప్రజాస్వామ్యాన్ని కాలరాశారు. చంద్రబాబుగారు తన తప్పును తెలుసుకోకుండా ఇంకా ఆ వ్యాఖ్యలను వైసీపీకి, సాక్షి మీడియాకు ఆపాదిస్తూ జుగుప్సాకరంగా మాట్లాడ్డంతోనే ఆయన రాజకీయ లబ్ధికోసం ఈ కుట్రపన్నారని అర్థం అవుతోంది. యాంకర్‌గా వ్యవహరించిన కొమ్మినేని గారికి విశ్లేషకుడి వ్యాఖ్యలతో ఏం సంబంధం అంటూ? ఇవాళ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆర్డర్ చంద్రబాబు కుట్రను బద్దలు చేసింది, ఎండగట్టింది. తద్వారా ఆంధ్రప్రదేశ్‌లో అక్రమ అరెస్టుల అంశం మరోసారి దేశం దృష్టికి వెళ్లింది. వక్రీకరణలు, అబద్ధాలు ఎల్లకాలం చెల్లుబాటు కావు.... సత్యమేవ జయతే" అంటూ జగన్ పేర్కొన్నారు.

## గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ మృతి పట్ల పవన్ కల్యాణ్ సంతాపం

అమరావతి : గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ సీనియర్ నేత విజయ్ రూపానీ (68) నిన్న అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదంలో మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటన పట్ల ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విజయ్ రూపానీ ఆకస్మిక మరణం పట్ల ఆయన ప్రగాఢ సంతాపం తెలిపారు. రూపానీ కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. గుజరాత్ రాష్ట్రానికి, భారత రాజకీయ రంగానికి విజయ్ రూపానీ చేసిన సేవలను పవన్ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ మేరకు జనసేనాని ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పోస్ట్ పెట్టారు. అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో ఇతర ప్రయాణీకులతో పాటు గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ కూడా చనిపోవడం విషాదాకరం. ఆయన మృతికి నా హృదయపూర్వక సంతాపాన్ని తెలియజేస్తున్నాను. ఈ విషాదకరమైన సమయంలో ఆయన కుటుంబ సభ్యులు, స్నేహితులు, బీజేపీ కార్యకర్తలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను అని పవన్ ట్వీట్ చేశారు. కాగా, అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిర్ ఇండియాకు చెందిన ఏఐ 171 విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే మేఘాని నగర్ సమీపంలోని నివాస ప్రాంతంలో కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో విమానంలో ప్రయాణిస్తున్న విజయ్ రూపానీతో సహా మొత్తం 241 మంది ప్రయాణికులు, సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. ఈ వార్త దేశవ్యాప్తంగా రాజకీయ వర్గాలను, ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. విజయ్ రూపానీ తన భార్య, కుమార్తెను కలిసేందుకు లండన్ వెళ్తుండగా ఈ విషాదం జరిగింది. వాస్తవానికి, బీజేపీ పంజాబ్ ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నందున, అలాగే ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనాల్సి రావడంతో ఆయన లండన్ ప్రయాణాన్ని గతంలో వాయిదా వేసుకున్నారు. ఆయన 2016 ఆగస్టు నుంచి 2021 సెప్టెంబర్ వరకు గుజరాత్ 16వ ముఖ్యమంత్రిగా సేవలందించారు. విమాన ప్రమాదంలో మరణించిన రెండో గుజరాత్ ముఖ్యమంత్రిగా రూపానీ నిలిచారు. గతంలో 1965లో బల్వంతరాయ్ మెహతా కూడా విమాన ప్రమాదంలోనే కన్నుమూశారు.

### విజయ్ భాయ్ ఇక లేరంటే నమ్మలేకపోతున్నాను: ప్రధాని మోదీ



న్యూఢిల్లీ : గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ సీనియర్ నేత విజయ్ రూపానీ అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదంలో మరణించడం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన విజయ్ రూపానీ కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా రూపానీతో తనకున్న దశాబ్దాల అనుబంధాన్ని, పార్టీ సిద్ధాంతాల పట్ల ఆయనకున్న నిబద్ధతను మోదీ గుర్తుచేసుకున్నారు. "విజయ్‌భాయ్ రూపానీ కుటుంబాన్ని కలిసి నా సంతాపం తెలియజేశాను. విజయ్‌భాయ్ ఇక లేరనే వార్తను నేను అంగీకరించలేకపోతున్నాను. ఆయనతో నాకు సంవత్సరాల తరబడి అనుబంధం ఉంది. ఎన్నో క్లిష్ట సమయాల్లో మేమిద్దరం భుజం భుజం కలిపి పనిచేశాం" అని ప్రధాని మోదీ సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. రూపానీ అత్యంత నిరాడంబరమైన, సౌమ్య స్వభావం కలిగిన వారని, కష్టపడి పనిచేసే తత్వం, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉండేవారని ప్రధాని కొనియాడారు. పార్టీ సంస్థాగత బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూనే ఆయన గుజరాత్ ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగారని గుర్తు చేసుకున్నారు. రాజ్‌కోట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేసినా, రాజ్యసభ సభ్యుడిగా, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా, కేబినెట్ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించినా, ప్రతి పాత్రలోనూ విజయ్ రూపానీ తనదైన ప్రత్యేక ముద్ర వేశారని ప్రధాని మోదీ పేర్కొన్నారు. "విజయ్‌భాయ్ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయనతో కలిసి పనిచేసే అవకాశం నాకు లభించింది. గుజరాత్ అభివృద్ధి ప్రస్థానాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ఆయన ఎన్నో చర్యలు తీసుకున్నారు, అందులో 'ఈజ్ ఆఫ్ లివింగ్' (జీవన సౌలభ్యం) ఒకటి. ఆయనతో జరిగిన సమావేశాలు, చర్చలు ఎప్పటికీ గుర్తుంటాయి" అని ప్రధాని మోదీ తెలిపారు. విజయ్ రూపానీ గురువారం మధ్యాహ్నం అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానంలో ప్రయాణిస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. టేకాఫ్ అయిన కొద్ది నిమిషాలకే విమానం కుప్పకూలింది. ఈ విమానంలో ఇద్దరు పైలట్లు, 10 మంది సిబ్బందితో పాటు 230 మంది ప్రయాణికులు, మొత్తం 242 మంది ఉన్నారు. ఈ ప్రమాదంలో భారత సంతతికి చెందిన బ్రిటిష్ ప్రయాణికుడు విశ్వాస్ కుమార్ రమేశ్ ఒక్కరే ప్రాణాలతో బయటపడ్డారు. ప్రధాని మోదీ అహ్మదాబాద్‌లోని సివిల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విశ్వాస్ కుమార్‌ను కూడా పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

## కుమారుడి అడ్మిషన్ కోసం పటాన్‌చెరు వెళ్లిన పవన్ కల్యాణ్



హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ శుక్రవారం సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో పర్యటించారు. ఇక్కడ ఉన్న ప్రఖ్యాత ఇక్రిశాట్ క్యాంపస్‌లోని ఇంటర్నేషనల్ స్కూల్ ఆఫ్ హైదరాబాద్ (ఐఎస్‌హెచ్)ను ఆయన సందర్శించడం చర్చనీయాంశంగా మారింది. తన కుమారుడు మార్క్ శంకర్ అడ్మిషన్ నిమిత్తమే పవన్ కల్యాణ్ ఈ పాఠశాలకు వెళ్లినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. కాగా, పాఠశాలలో అడ్మిషన్‌కు సంబంధించిన వివరాలను పవన్ అడిగి తెలుసుకున్నారని, అక్కడి సౌకర్యాలను కూడా పరిశీలించారని సమాచారం. ఇటీవల పవన్ కల్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ సింగపూర్‌లోని పాఠశాలలో అగ్నిప్రమాదం బారినపడిన విషయం తెలిసిందే. ఈ సంఘటన నేపథ్యంలోనే, కుమారుడి చదువుల కోసం హైదరాబాద్‌లోని ప్రత్యామ్నాయాలను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే పటాన్‌చెరులోని ఐఎస్‌హెచ్‌ను ఆయన సందర్శించి ఉంటారని భావిస్తున్నారు.

## ఫార్ములా-ఈ రేసు కేసు కేటీఆర్‌కు మళ్లీ ఏసీబీ నోటీసులు

హైదరాబాద్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు ఫార్ములా-ఈ రేసు నిర్వహణ కేసులో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) మరోసారి నోటీసులు జారీ చేసింది. ఈ నెల 16వ తేదీ (సోమవారం) ఉదయం 10 గంటలకు తమ ఎదుట విచారణకు హాజరుకావాల్సిందిగా శుక్రవారం జారీ చేసిన నోటీసుల్లో ఏసీబీ అధికారులు పేర్కొన్నారు. గతంలో మే నెల 28న విచారణకు రావాలని కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు పంపిన విషయం తెలిసిందే. అయితే, ఆ సమయంలో కేటీఆర్ అమెరికా పర్యటనలో ఉండటంతో విచారణకు హాజరుకాలేకపోయారు. తన విదేశీ పర్యటన ముగిసిన అనంతరం విచారణకు అందుబాటులో ఉంటానని ఆయన ఏసీబీకి సమాచారం అందించారు. అంగీకరించిన ఏసీబీ, తాజాగా మరోమారు నోటీసులు జారీ చేసి విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ వేదికగా ఫార్ములా ఈ రేసును నిర్వహించారు. ఈ రేసు నిర్వహణలో సుమారు రూ.55 కోట్ల నిధులు దుర్వినియోగం అయ్యాయని ఆరోపణలు రావడంతో ఏసీబీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. ఈ కేసులో మాజీ మంత్రి కేటీఆర్‌ను ఏ1గా, అప్పటి మున్సిపల్ శాఖ కార్యదర్శి, సీనియర్ ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్‌ను ఏ2గా, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డిని ఏ3గా పేర్కొంటూ ఏసీబీ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఈ కేసుకు సంబంధించి ఈ ఏడాది జనవరిలో కేటీఆర్‌తో పాటు అర్వింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డిలను ఏసీబీ అధికారులు వేర్వేరు తేదీల్లో విచారించి కొంత సమాచారాన్ని సేకరించారు. ఆ సమయంలోనే మరోసారి విచారణకు పిలిచే అవకాశం ఉందని వారికి చెప్పారు. వీరితో పాటు గ్రీన్‌కో ఏస్ నెక్స్ట్‌జెన్ ఎండీ చలమలశెట్టి అనిల్‌కుమార్‌ను కూడా ఏసీబీ ప్రశ్నించింది. జనవరి విచారణ తర్వాత దాదాపు మూడు నెలల విరామం అనంతరం, ఇప్పుడు కేటీఆర్‌ను రెండోసారి విచారించాలని ఏసీబీ నిర్ణయించింది. ఇందులో భాగంగానే తాజాగా నోటీసులు జారీ చేసి, సోమవారం విచారణకు హాజరు కావాలని స్పష్టం చేసింది.

## 28 గంటల్లో బ్లాక్ బాక్స్ స్వాధీనం చేసుకున్నాం

మొదటి పేజి తరువాయి

ఈ దుర్ఘటనలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీతో సహా మొత్తం 241 మంది ప్రయాణికులు, సిబ్బంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ప్రమాద కారణాలను వెలికితీయడంలో ఈ బ్లాక్ బాక్స్ అత్యంత కీలకమైన ఆధారంగా మారనుంది. విమాన ప్రమాదాల దర్యాప్తు సంస్థ (ఏఏఐబీ) తెలిపిన వివరాల ప్రకారం, ఈ బ్లాక్ బాక్స్‌ను ప్రమాద స్థలానికి సమీపంలోని ఒక భవనం పైకప్పుపై కనుగొన్నారు. అహ్మదాబాద్‌లోని మేఘానినగర్ ప్రాంతంలో ఉన్న బీజే మెడికల్ కాలేజీ హాస్టల్ భవనం మెస్ సమీపంలో విమానం కూలిపోయిన సంగతి తెలిసిందే. "బ్లాక్ బాక్స్‌ను బిల్డింగ్ పైకప్పు మీద కనుగొన్నాం" అని ఏఏఐబీ అధికారులు వెల్లడించారు. ఈ విషయాన్ని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కూడా ధృవీకరించారు. ప్రమాదం జరిగిన 28 గంటల వ్యవధిలోనే ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) అధికారులు బ్లాక్ బాక్స్‌ను గుర్తించి స్వాధీనం చేసుకున్నారని మంత్రి తెలిపారు. ఈ మేరకు ఆయన తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఒక ప్రకటన చేశారు. ఈ బ్లాక్ బాక్స్ లభ్యం కావడం దర్యాప్తు ప్రక్రియలో చాలా ముఖ్యమైన ముందడుగు అని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. "అహ్మదాబాద్‌లోని ప్రమాద స్థలం నుండి 28 గంటల్లోపు ఫ్లైట్ డేటా రికార్డర్ (బ్లాక్ బాక్స్)ను ఏఏఐబీ స్వాధీనం చేసుకుంది. ఇది దర్యాప్తులో ఒక ముఖ్యమైన ముందడుగు. ఈ ఘటనపై విచారణకు ఇది గణనీయంగా సహాయపడుతుంది" అని మంత్రి తన పోస్టులో పేర్కొన్నారు. ప్రస్తుతం ఏఏఐబీ అధికారులు ఈ బ్లాక్ బాక్స్‌లోని సమాచారాన్ని డీకోడ్ చేసే పనిలో నిమగ్నమయ్యారు. ఈ ప్రక్రియ పూర్తయితే ప్రమాదానికి సంబంధించిన అనేక ప్రశ్నలకు సమాధానాలు లభించే అవకాశం ఉంది.

## పేర్ని నాని పాపం పండింది.. అవినీతి సొమ్ము కక్కిస్తాం: మంత్రి కొల్లు రవీంద్ర

పేర్ని నాని పాపం పండిందని, గత ఐదేళ్లలో ఆయన దోచుకున్న అవినీతి సొమ్మును కక్కిస్తామని, వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఘాటుగా హెచ్చరించారు. దమ్ముంటే విచారణకు సిద్ధంగా ఉండాలని సవాల్ విసిరారు. "గత ఐదేళ్ల పాలనలో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసి, బందరు నియోజకవర్గాన్ని పూర్తిగా భ్రష్టు పట్టించారు. ఇప్పుడు ఓటమి తర్వాత కూడా బుద్ధి రాలేదు. అరెస్ట్ భయంతో పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారు. వైసీపీ ప్రభుత్వంలో పేర్ని నాని ఒక బ్రోకర్‌లా వ్యవహరించారు" అని కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు.

అక్రమాల చిట్టా విప్పుతామన్న మంత్రి!

పేర్ని నాని హయాంలో జరిగిన అక్రమాలను ఒక్కొక్కటిగా ప్రస్తావిస్తూ, వాటిపై త్వరలో పూర్తి ఆధారాలతో ప్రజల ముందుకొస్తామని మంత్రి తెలిపారు.

టిడ్కో ఇళ్ల నిర్లక్ష్యం: "పేదలపై నిజంగా ప్రేమ ఉంటే మచిలీపట్నంలో 6,400 టిడ్కో ఇళ్లను ఎందుకు పూర్తిచేసి లబ్ధిదారులకు అందించలేదు? ఐదేళ్లలో వాటిని పట్టించుకోకుండా ఇప్పుడు కబుర్లు చెబుతున్నారు" అని నిలదీశారు. సీఆర్‌జెడ్ భూముల కేటాయింపులు: "2023లో బదిలీ అయిన తహసీల్దార్‌తో 2024లో ఎన్నికల ముందు సీఆర్‌జెడ్ భూముల్లో ఇళ్ల పట్టాలు ఎలా ఇప్పించారు? ఇది చట్టవిరుద్ధమని న్యాయస్థానాలు సైతం తప్పుబట్టాయి" అని కొల్లు రవీంద్ర గుర్తుచేశారు.

భూ సేకరణలో అవినీతి: "ఇళ్ల స్థలాల పేరుతో అధిక ధరలకు భూములు కొనుగోలు చేయించి, పేర్ని నాని, ఆయన అనుచరులు కమీషన్లు దండుకున్నారు. మచిలీపట్నం మెడికల్ కాలేజీ భూముల కొనుగోలు వ్యవహారంలో ఏకంగా రూ.8 కోట్ల మేర అవకతవకలు జరిగాయని కాగ్ నివేదిక కూడా స్పష్టం చేసింది. ఈ అక్రమాలపై సమగ్ర విచారణ జరిపిస్తాం" అని హెచ్చరించారు. బియ్యం కుంభకోణం: "పేదలకు అందాల్సిన 8000 బియ్యం బస్తాలను స్వాహా చేసి, ఇప్పుడు బుకాయించడం సిగ్గుచేటు. దీనిపైనా చర్యలు తప్పవు" అని అన్నారు.

బందరు పోర్టుపై కుట్ర, కమీషన్ల దందా

బందరు పోర్టు విషయంలో పేర్ని నానిపై కొల్లు రవీంద్ర మరింత తీవ్ర ఆరోపణలు చేశారు. "2006లోనే బందరు పోర్టును అమ్మేసేందుకు పేర్ని నాని ప్రయత్నించారు. అప్పుడు ప్రజల పోరాటంతోనే బందరు పోర్టును సాధించుకున్నాం. మరి గత ఐదేళ్లలో ఈ పోర్టును ఎందుకు పూర్తి చేయలేకపోయారు? పోర్టు నిర్మాణ పనులను నత్తనడకన సాగించి, కమీషన్లు దండుకున్నారు. ఇప్పుడు ఓడిపోయాక పోర్టుపై ప్రేమ ఒలకబోస్తున్నారు" అని ఎద్దేవా చేశారు. తమ కూటమి ప్రభుత్వం 2026 నాటికి బందరు పోర్టును పూర్తి చేసి చూపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బందరును పర్యాటక, క్రీడా కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. పోర్టు పూర్తయితే వేలాది మందికి ఉద్యోగాలు వస్తాయన్నారు.

## నిజామాబాద్ ప్రభుత్వ జనరల్?
## ఆస్పత్రి ఆవరణలో అర్ధరాత్రి యువకుడి ఆత్మహత్య...



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:(లోకల్ గైడ్) నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో అర్ధరాత్రి జుక్కల్ మండలంలోని మహమ్మదాబాద్ గ్రామానికి చెందిన పొనుగంటి సాయిలు(37) ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.. భార్య సంగీత ఈ నెల 6న నిజామాబాద్? ఆస్పత్రిలో డెలివరీ అయ్యింది. కాగా.. వారికి కుమారుడు జన్మించి మృతి చెందినట్టు తెలిసింది.. అయితే భార్య సైతం సంగీత పల్స్? రేట్? తగ్గడంతో ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు... ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నట్టు తెలుస్తుంది..మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఒకటవ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు బదిలీ...



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: (లోకల్ గైడ్ ) .. నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతును బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు స్టాంపులు, రిజిస్ట్రేషన్లు, రెవెన్యూ శాఖ స్పెషల్ సెక్రటరీ గా బదిలీ చేశారు. అలాగే రిజిస్ట్రేషన్ల శాఖ కమిషనర్ గా భూభారతి కమిషనర్ గానూ అదనపు బాధ్యతలు అప్పగించింది. ఆయన స్థానంలో నూతన జిల్లా కలెక్టర్ గా2013 ఐఏఎస్ బ్యాచ్ కు చెందిన టీ.వినయ్ కృష్ణారెడ్డి ని బదిలీ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి.ఈయన ప్రస్తుతం ఐ అండ్ క్యాడ్ కమిషనర్ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు...క్షణికావేశంలో నాలుగేళ్ల కన్న కొడుకుని హతమార్చిన తండ్రి... నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: (లోకల్ గైడ్).. కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట్ మండలం పోచారం గ్రామానికి చెందిన అక్షిత అనిల్ దంపతులు తమ పిల్లలతో కలిసి శాలిపేట్ లో జరిగే బోనాల పండుగకు బంధువుల ఇంటికి వెళ్లినట్టు తెలిసింది.. అనిల్ కుమార్ తన కొడుకైన నాలుగేళ్ల బాలుడు శశాంక్, అనిల్ సోదరి కూతురిని తోసి వేయడంతో గొడవ జరిగినట్టు సీఐ రవీంద్ర నాయక్ తెలిపారు.. ఈ ఘటనలో కుమారుడు కారణమని తండ్రి అనిల్ క్షణికావేశంలో హత్య చేసినట్టు తెలిపారు.. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని చేపడుతున్నారు..పదిమంది పేకాట రాయుళ్లు అరెస్ట్...76000 నగదు, కారు, రెండు ద్విచక్ర వాహనాలు, 12 సెల్ ఫోన్లు స్వాధీనంలిలినిజామాబాద్ జిల్లా ప్రతినిధి: (లోకల్ గైడ్) పేకాట ఆడుతున్న పది మంది జూదారులను పట్టుకొని అరెస్ట్ చేసినట్లు ఆరవ టౌన్ ఎస్ఐ వెంకటరావు తెలిపారు.ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం నిజామాబాద్ రూరల్ పరిధిలోనిశాస్త్రి నగర్ గ్రామ శివారులో కొంత మంది పేకాట ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు స్థావరం పై దాడి చేసి 10 మందిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.వారి నుంచి రూ 76000 నగదు, కారు, రెండు ద్విచక్ర వాహనాలు, 12 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వారిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటరావు తెలిపారు.యువకుడిని హత్య చేసింది రిటైర్డ్ ఎస్సై కుమారుడే... కేవలం 3000 కోసమే జరిగిన హత్య...

## మంచి పేరు గడించిన ఎస్సై కుమారుడు
## ఈ ఘాతుకానికి పాల్పడడం పట్ల విస్తుపోతున్న నగర ప్రజలు



ప్రతినిధి.. (లోకల్ గైడ్) కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట్ మండలం పోచారం గ్రామానికి చెందిన అక్షిత అనిల్ దంపతులు తమ పిల్లలతో కలిసి శాలిపేట్ లో జరిగే బోనాల పండుగకు బంధువుల ఇంటికి వెళ్లినట్టు తెలిసింది.. అనిల్ కుమార్ తన కొడుకైన నాలుగేళ్ల బాలుడు శశాంక్, అనిల్ సోదరి కూతురిని తోసి వేయడంతో గొడవ జరిగినట్టు సీఐ రవీంద్ర నాయక్ తెలిపారు.. ఈ ఘటనలో కుమారుడు కారణమని తండ్రి అనిల్ క్షణికావేశంలో హత్య చేసినట్టు తెలిపారు.. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని చేపడుతున్నారు..

## పదిమంది పేకాట రాయుళ్లు అరెస్ట్...76000 నగదు, కారు, రెండు ద్విచక్ర వాహనాలు, 12 సెల్ ఫోన్లు స్వాధీనం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: (లోకల్ గైడ్) పేకాట ఆడుతున్న పది మంది జూదారులను పట్టుకొని అరెస్ట్ చేసినట్లు ఆరవ టౌన్ ఎస్ఐ వెంకటరావు తెలిపారు.ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం నిజామాబాద్ రూరల్ పరిధిలోనిశాస్త్రి నగర్ గ్రామ శివారులో కొంత మంది పేకాట ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు స్థావరం పై దాడి చేసి 10 మందిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.వారి నుంచి రూ 76000 నగదు, కారు, రెండు ద్విచక్ర వాహనాలు, 12 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వారిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటరావు తెలిపారు.

## యువకుడిని హత్య చేసింది రిటైర్డ్ ఎస్సై కుమారుడే...
## కేవలం 3000 కోసమే జరిగిన హత్య...
## మంచి పేరు గడించిన ఎస్సై కుమారుడు
## ఈ ఘాతుకానికి పాల్పడడం పట్ల విస్తుపోతున్న నగర ప్రజలు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి.. (లోకల్ గైడ్) నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నాలుగో టౌన్ పరిధిలో గల పాంగ్రా ప్రాంతంలో ఈ నెల 9న హత్యకు గురైన వసంత్ కుమార్ హత్య కేసును చేధించినట్లు ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి తెలిపారు. హత్యకు గల కారణాలను ఆయన గురువారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. గాజుల్ పేట్ లోని బురుడు గల్లీకి చెందిన సర్దార్ తేజ సింగ్ జల్సాలకు అటవాటు పడి దొంగతనాలకు పాల్పడేవాడు. ఇదే క్రమంలో ఈనెల 7న నగరంలోని గంగాస్థాన్ ఫేజ్ -2 ప్రాంతంలో ఒక ద్విచక్రవాహన్ని దొంగిలించాడు. దొంగిలించిన బైక్ ను అమ్మేందుకు ఈనెల 9న నగరంలోని ఆర్య నగర్ లో గల సంజీవరెడ్డి కాలనీకి చెందిన తన స్నేహితుడైన దోశి వసంత్ కుమార్ ను సంప్రదించాడు. తనకు డబ్బులు అవసరం ఉన్నాయని తన బైక్ పై రూ.25వేలు రుణం ఇప్పించాలని కోరాడు. వసంత్ కుమార్ వాహనానికి సంబంధించిన పత్రాలు ఇస్తే రెండు మూడు రోజుల్లో రుణం ఇప్పిస్తానని చెప్పాడు. దీంతో సర్దార్ తేజ సింగ్ ఆ వాహనం తన మిత్రుని పేరు మీద ఉందని ఎలాగైనా రుణం ఇప్పించాలని బతిమిలాడాడు. వసంత్ కుమార్ తానే తాకట్టు పెట్టుకుని రూ.3వేలు ఇచ్చాడు. అనంతరం ఇద్దరు కలిసి పాంగ్రా ప్రాంతంలో మద్యం సేవించారు. ఈ క్రమంలో వసంత్ కుమార్ వాహనానికి సంబంధించిన పత్రాల గురించి అడుగగా నిందితుడు పొంతన లేని సమాధానం ఇచ్చాడు. అనుమానం కలిగిన వసంత్ కుమార్ నిందితున్ని నిలదీశాడు. ఈ వాహనాన్ని దొంగతనం చేశావని, పోలీసులకు ఫిర్యాదు చేస్తానని అన్నాడు. దీంతో తాను చేసిన దొంగతనం బయటపడుతుందని సర్దార్ తేజ సింగ్ పక్కనే ఉన్న బండరాయితో వసంత్ కుమార్ తలపై, మొఖంపై బలంగా బాదాడు. దీంతో వసంత్ కుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నాలుగో టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా పాంగ్రా బోర్గాం(పి) గ్రామ శివారులో అనుమానాస్పదంగా తిరుగుతున్న సర్దార్ తేజ సింగ్ ను అదుపులోకి తీసుకుని విచారించగా తానే హత్య చేసినట్లు ఒప్పుకున్నాడు. దీంతో పోలీసులు నిందితున్ని అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి రెండు సెల్ ఫోన్లు, హత్యకు ఉపయోగించిన బండరాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు చేదనలో చాక చక్యంగా వ్యవహరించి నేరస్థులను పట్టుకున్న నిజామాబాద్ టౌన్ సీఐపీ 2. శ్రీనివాస్ రాజ్, నాల్గవ టౌన్ ఎస్ఐ కే. శ్రీకాంత్, సిబ్బందిని ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి అభినందించారు

## మహబూబాబాద్ నియోజక వర్గానికి
## 150 కోట్ల రూపాయల నిధులు మంజూరు. బీ మురళీ నాయక్



మహబూబాబాద్ **(లోకల్ గైడ్):**మహబూబాబాద్ నియోజక వర్గం లో మహబూబాబాద్ మున్సిపాలిటీలకు మరియు కొత్తగా ఏర్పడిన కెసముద్రం మున్సిపాలిటీల అభివృద్ధికి కొన్ని నిధులు కావాలని హైదరాబాద్ లో ముఖ్యమంత్రి ,మరియు ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి నీ మహబూబాబాద్ ఎమ్మెల్యే డా"భూక్యా మురళి నాయక్ కలిసి అడిగ గా వెంటనే కేసముద్రం మున్సిపాలిటీకి 100 కోట్ల రూపాయలు,మహబూబాబాద్ మున్సిపాలిటీకి 50 కోట్ల రూపాయలు మంజూరు చేశారు.ప్రత్యేక నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డిగారికి శాలువా కప్పి వారికి ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.అంతేకాకుండా మహబూబాబాద్ చుట్టు ఔటర్ రింగ్ రోడ్డు కి కూడా ఎమ్మెల్యే అడగగా దానికి ముఖ్యమంత్రి మరియు వేం నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించి దానిని కూడా అతిత్వరలో అనుమతులు ఇస్తానని తెలియజేశారని తెలిపారు.

## జిల్లా ఆయిల్ పేడ్ అధికారి శంకర్



జనగామ జిల్లా ప్రతినిధి.జూన్ 13(లోకల్ గైడ్ ) శుక్రవారం రోజున నర్మెట్ట మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆవరణలో తెలంగాణ ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో ఆయిల్ ఫాం పంటపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జనగాం జిల్లా ఆయిల్ ఫెడ్ మేనేజర్ శంకర్ మాట్లాడుతూ రైతులకు తగు సూచనలు ఇచ్చారు. ఆయిల్ ఫామ్ ముక్కలు ఒకసారి నాటితే 30 సంవత్సరాల వరకు దిగుబడిస్తాయి అని మొదటి మూడు సంవత్సరాల్లో అంతర పంటలు వేసుకోవచ్చు అని దీనికి చీడపీడల బెడద ఎక్కువగా ఉండదు కోతుల బెడద ఉండదు అకాల వర్షాలు ఎదురుగాలులు వడగాలులో సమస్యలు ఉండవుబిందు సేద్యం ద్వారా నీరు మరియు ఎరువులు అందించవచ్చు 50% వరకు నీరు ఎరువులు ఆదాయం చేసుకోవచ్చు కూలీల ఖర్చు తగ్గుతుంది. గెలలు ప్రతి 15 రోజులకు ఒకసారి కోయవచ్చు అంతర పంటలుగా వరి కాకుండా అన్ని పంటలు వేసుకోవచ్చు ఎకరానికి ఖర్చులు పోను లక్ష యాభై వేల రూపాయలు ఆదాయం వస్తుంది. అంతర పంటలతో అదనపు ఆదాయం పొందవచ్చు. నాలుగు సంవత్సరాల పాటు నిర్వాహణ ఖర్చుల కింద ఎకరానికి 4200 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తుంది గెలలు ఆయిల్ ఫీడ్ మాత్రమే కొనుగోలు చేస్తుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో నర్మెట మండల ఆయిల్ పేడ్ అధికారి హరిబాబు పి ఎం ఓ రాజేందర్ జైన్ డ్రిప్ కంపెనీ డిస్టిక్ కో ఆర్డినేటర్ భూసా రమేష్ యాదవ్ ఫీల్డ్ కోఆర్డినేటర్ మంచిల్లా ప్రభాకర్ ఫినోలెక్స్ డ్రిప్ ఫీల్డ్ కోఆర్డినేటర్ తలకొక్కుల వెంకటేశ్వర్లు రైతులు పాల్గొన్నారు

## భూ సమస్యలను సాధ్యమైనంత వరకు రెవెన్యూ సదస్సులోనే పరిష్కరించాలి
### వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా, **(లోకల్ గైడ్):**శుక్రవారం వికారాబాద్ మునిసిపల్ పరిధిలోని ఎన్నేపల్లిలో నిర్వహించిన రెవెన్యూ సదస్సును జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆకస్మికంగా సందర్శించారు. అర్జీదారుల సమస్యలను స్వయంగా వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. భూ సమస్యల పరిష్కార వేదికలుగా రెవెన్యూ సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల వివరాలను దరఖాస్తులు ఆన్లైన్ లో నమోదు చేస్తున్నారా? అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. వివరాల నమోదులో ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. స్వీకరించిన దరఖాస్తులకు రసీదులు అందించాలని, సంబంధిత రిజిస్టర్లలో వివరాలు నమోదు చేయాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణ నమోదురిజిస్టర్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. సమస్యల వారీగా అర్జీలను విభజిస్తూ, పక్కాగా రికార్డులను పొందుపర్చాలని అన్నారు. తహసీల్దార్ స్థాయిలో పరిష్కరించదగిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తును స్వీకరించాలని సూచించారు. ఒకవేళ సమస్యను పరిష్కరించేందుకు నిబంధనలు అంగీకరించని పక్షంలో దరఖాస్తుదారుడికి ఆ విషయాన్ని స్పష్టంగా అర్థమయ్యే రీతిలో తెలియజేయాలని అన్నారు. సదస్సులో అర్జీలు అందించేందుకు వచ్చే వారితో సున్నితంగా వ్యవహరించాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, పూర్తి రికార్డుల ఆధారంగానే వాటిని పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమం లో రెవెన్యూ డివిజనల్ అధికారి వాసు చంద్ర, తహసిల్దార్ లక్ష్మీనారాయణ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## జూన్ 18న వీరాంజనేయ స్వామి దేవాలయం ద్వితీయ వార్షికోత్సవానికి
### -ఎమ్మెల్సీ అంజిరెడ్డి దంపతులను ఆహ్వానించిన..కోలా రాజు బృందం



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): పఠాన్ చేరు నియోజవర్గంలోని అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని పటేల్ గూడ గల హరివిల్లు టౌన్ షిప్ కాలనీలో ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం ద్వితీయ వార్షికోత్సవం 2025 జూన్ 18న నిర్వహించు ఆహ్వాన పత్రికను ఎమ్మెల్సీ చిన్నమాయిల్ అంజిరెడ్డి కి, సంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి లకు అందజేసి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ బిజెపి మండల అధ్యక్షులు రాజు ముదిరాజ్, హరివిల్లు టౌన్ షిప్ కాలనీ అధ్యక్షులు కోల రాజు, వీరాంజనేయ స్వామి దేవాలయ కమిటీ అధ్యక్షులు నారాయణ, భారతీయ జనతా పార్టీ యువమోర్చా మండల అధ్యక్షులు ముత్యాల వెంకటేష్, రావి మురళీకృష్ణ, మల్లికార్జున్, శ్రీనివాస్ ముదిరాజ్, రాజిరెడ్డి, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా నమోదైన విద్యార్థులు అందరూ రెగ్యులర్ గా
## పాఠశాలకు హాజరయ్యేలా చూడాలి. జిల్లా విద్యాధికారి. పి. రామారావు



నిర్మల్ : లోకల్ గైడ్ :ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదు పెంపుదల నిలుపుదల కొరకై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రొ. జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా నిర్మల్ మండలంలోని మంజులాపూర్ ప్రాథమిక పాఠశాలను శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి పి. రామారావు సందర్శించి నూతనంగా నమోదైన విద్యార్థులు అందరూ రెగ్యులర్ గా పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని సూచించారు.ఈ సందర్భంగా గ్రామంలోని మొత్తం 50 పిల్లల సంఖ్య, పాఠశాలలో నమోదు, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత ఏకరూప దుస్తులు , మధ్యాహ్న భోజన పథకం మొదలైన కార్యక్రమాలను అమలు పరచడం ద్వారా తెలంగాణ ప్రభుత్వం ప్రాథమిక విద్య పటిష్టతకు చేస్తున్నటువంటి కృషిని వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలలో చదవడం ద్వారా విద్యార్థి సర్వతో ముఖాభివృద్ధి సాధించవచ్చు అని తెలియజేశారు. ఈ సందర్భంగా కృత్యాధారితంగా అభ్యసింపజేయడాన్ని ఉపాధ్యాయురాలు పోల కావ్య చేసి చూపించగా సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు ఆంగ్లములో ధారాళంగా చదవడం చూసి ఆయన సంతృప్తి వ్యక్తం చేస్తూ ఆంగ్ల ఉపాధ్యాయులు ఉమామహేశ్వర్ రెడ్డిని అభినందించారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ ముడారపు పరమేశ్వర్, జిల్లా విద్యాశాఖ సమన్వయకర్త సామ రాజేశ్వర్, ప్రధానోపాధ్యాయురాలు కవిత రాణి, జి. .సుధీర్, ఉమామహేశ్వర్ రెడ్డి పోల కావ్య లు పాల్గొన్నారు.

## నిబంధనలు వదిలేసి అన్ని అక్రమాలే
### -ఇష్టారాజ్యంగా సెల్లార్లు, మొద్దునిద్రలో టౌన్ ప్లానింగ్ అధికారులు
### -బిఆర్ఎస్ ఉపాధ్యక్షులు..మిద్దెల మల్లారెడ్డి



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లిలో 12 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. రాత్రి ఏకదాటిగా కురిసిన వర్షానికి భారీగా వరద నీరు చేరింది. రోడ్లన్నీ జలమయంగా మారాయి. శేరిలింగంపల్లి పరిధిలోని అన్ని బిల్డింగ్ సెల్లార్లకు చెరువులాగా కనిపించాయి. హైడ్రా సిబ్బంది, స్థానికులు మోటార్లతో వాననీటిని బయటకు పంపించారు. ' చిన్నపాటి వర్షానికి జనాలు ఇబ్బందులు పడ్డారు. వర్షాకాల నేపథ్యంలో రాబోయే రోజులలో భారీ వర్ష సూచనలు ఉన్నాయి. ఈ క్రమంలో ప్రమాదాలను పొంచి ఉన్నాయనే సంకేతాలను ఇస్తున్నాయి. అంతేకాక వర్షాకాలంలో ఎలాంటి సెల్లార్ త్రవ్వకాలు చేపట్టవద్దని జీహెచ్ఎంసీ కేంద్ర కార్యాలయం స్పష్టంగా ఆదేశాలు జారీచేసింది. శేరిలింగంపల్లి సర్కిల్ అధికారులు మాత్రం ఆ నిబంధనలు పాటించడం లేదు. పైగా ఇష్టారాజ్యంగా సెల్లార్ లు త్రవ్వకాలు జరుపుతున్న నామ మాత్రపు



నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక వైపు వర్షాకాలంమరోవైపు కుండ పోతగా వర్షాలు కురుస్తున్నాయి. సెల్లార్ గుంతను ఆనుకొని పలు బహుళ అంతస్తుల భవనాలు ఉన్నాయి. అవి ప్రమాదంలో పడే అవకాశం ఎంతైనా ఉందని ఆ ఇండ్ల యజమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు తక్షణమే సెల్లార్ గుంతలు పూడ్చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరుతున్నారు. శేరిలింగంపల్లి జంట సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగం అస్తవ్యస్తంగా తయా రైంది. ఓ వైపు సెల్లార్లు త్రవ్వు చున్నా పట్టించుకోవడం లేదు. శ్రీరామ్ నగర్ కాలనీలోనిగత సంవత్సరం సెల్లార్ నిర్మించడానికి గుంత త్రవ్వగా ఇంతవరకు ఎలాంటి నిర్మాణం చేపట్టలేదని ఇందులో నీరు చేరి దోమలు ప్రబలి ప్రజలకు విషజ్వరాలు వచ్చే ప్రమాదం ఎంతైనా ఉందన్నారు. తక్షణమే కొత్తగా త్రవ్విన సెల్లార్ తో పాటు పాత వాటిని మూసివేయా లని స్థానికులు కోరుతున్నా రు. ఇష్టారాజ్యంగా సెల్లార్లు నిర్మించేవారిపై చర్యలు తీసుకోవాలని, ఎప్పటి కప్పుడు పర్యవేక్షణ ఉండాలని బిఆర్ఎస్ ఉపాధ్యక్షులు మిద్దెల మల్లారెడ్డి కోరుతున్నారు.

## మిషన్ భగీరథ కార్మికుల వేతనాలు పెంచాలి.
## ఏఐటియుసి కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి డిమాండ్



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి **(లోకల్ గైడ్):**పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మిషన్ భగీరథ కార్మికుల వేతనాలు పెంచాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మిషన్ భగీరథ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు పల్లా దేవేందర్ రెడ్డి కోరారు. శుక్రవారం లో నల్లగొండ మిషన్ భగీరథ ఎస్ ఈ నాగేశ్వర్ రావు గారికి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మెమోరాండము ఇవ్వడం జరిగింది .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024లో పెంచాల్సిన వేతనాలు నేటి కి కూడా పెంచకుండా కాంట్రాక్టర్లు కాలయాపన చేస్తున్నారని అన్నారు. రోజురోజుకు నిత్యావసర సరుకులు ధరలు పెరుగుతున్న మిషన్ భగీరథ కార్మికుల వేతనాలు మాత్రం పెరగటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతినిత్యం ప్రజలకు తాగు నీరూ అందించే కార్మికులకు ప్రతినెల వేతనాలు సక్రమంగా రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కనీస వేతనం చట్టాలు అమలు చేయకుండా మిషన్ భగీరథ కార్మికులను శ్రమ దోపిడికి గురి చేస్తున్నారని ఆరోపించారు. కార్మికుల వేతనాలు వెంటనే పెంచి 2024 నుంచి ఏరియర్స్ తో సహా కలిపి చెల్లించాలని కోరారు. ఏజెన్సీలతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి వేతనాలు పెంచకపోతే పోరాటం చేయాల్సి వస్తుందని దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కే ఎస్ రెడ్డి, మిషన్ భగీరద కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎండీ జానీ, ఏ సైదులు, టీ సత్యనారాయణ,ఏం రామకృష్ణ, ఎస్ మహేష్, పి రాజు, లింగయ్య,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని, విద్యార్థులకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుక్స్ పంపిణీ
### -జిన్నారం మాజీ ఎంపీపీ..రవీందర్ గౌడ్



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): గడ్డపోతారం మున్సిపాల్ పరిధిలోని వావిలాలలో ఉన్న హైస్కూల్, ప్రైమరీ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థిని, విద్యార్థులకు జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ బుక్స్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలతో కూడిన నాణ్యతమైన విద్యాబోధనలు ఉపాధ్యాయులు చేస్తున్నారని తెలిపారు. విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పిన విధంగా నడుచుకొని మంచి ఉద్యోగాలతో క్రీడాకారులుగా ఉన్నత శిఖరాలు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, మాజీ వార్డ్ నెంబర్లు, నాయకులు, యువజన సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని, విద్యార్థులకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుక్స్ పంపిణీ

### -జిన్నారం మాజీ ఎంపీపీ..రవీందర్ గౌడ్



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): గడ్డపోతారం మున్సిపాల్ పరిధిలోని వావిలాలలో ఉన్న హైస్కూల్, ప్రైమరీ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థిని, విద్యార్థులకు జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ బుక్స్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలతో కూడిన నాణ్యతమైన విద్యాబోధనలు ఉపాధ్యాయులు చేస్తున్నారని తెలిపారు. విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పిన విధంగా నడుచుకొని మంచి ఉద్యోగాలతో క్రీడాకారులుగా ఉన్నత శిఖరాలు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, మాజీ వార్డ్ నెంబర్లు, నాయకులు, యువజన సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రభుత్వంలో బస్ చార్జీలు తగ్గించాలి....

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం

### ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాళ్ల నిరంజన్

లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా: ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజలపై బస్ చార్జీలను పెంచిన ప్రభుత్వము వెంటనే తగ్గించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాళ్ళ నీరంజన్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పేద ప్రజలపై, పేద విద్యార్థులపై పెంచిన బస్సు పాసు ధరలు వెంటనే తగ్గించాలి. అదేవిధంగా విద్యార్థులందరికీ విద్య నేర్చుకోవడానికి బస్సులలో ప్రయాణించడానికి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తూ రోడ్డు రవాణా సంస్థలలో భాగంగా ప్రతి ఒక్క విద్యార్థికి బస్సు పాసు ఫ్రీ ఇవ్వాలని అన వసరమైనటువంటి ఉచిత పథకాలు అమలు చేయకుండా ప్రజలకు అవసరమైనటువంటి పథకాలను అందజేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతూ ప్రభుత్వాలు జాగ్రత్త వహించాలని ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా శాఖలో వేరే ఇతర రాష్ట్రాల కంటే ముందంజలో కి తేవాలని ప్రభుత్వ పాఠశాలను చక్కదిద్దేలా విద్యాశాఖ మంత్రి కూడా ఆధ్యాత్మిక చర్యలు తీసుకోవాలని విద్యార్థుల పట్ల అవగాహన కల్పిస్తూ అనేక మంచి కార్యక్రమాలు చేపట్టాలని రాబోయే తరానికి కూడా విద్య యొక్క నైపుణ్యత జ్ఞానవంతంగా నడిపిస్తుందని తెలియజేస్తూ అన వసరమైనటువంటి ఉచిత పథకాలను జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాళ్ళ నిరంజన్ అమలు చేయరాదని కోరారు.

## అన్ని అర్జీలను పరిష్కరించాలి



కామారెడ్డి,లోకల్ గైడ్ :భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన అన్ని అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం పాల్వంచ మండలం ఫరీద్ పెట్ గ్రామంలో నిర్వహించిన భూభారతి రెవిన్యూ సదస్సును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నా రైతులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసున్నారు. భూ సమస్యల పరిష్కారానికి ఒక చక్కని వేదిక భూభారతి ఆర్ఓఆర్ చట్టం అని ఎలాంటి భూ సమస్యలు ఉన్న రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు పెట్టుకొంటె ప్రభుత్వ అధికారులు వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని సూచించారు. దరఖాస్తుల పరిష్కారానికి రెవెన్యూ సిబ్బంది చేస్తున్న కసరత్తును పరిశీలించి తమ సమస్యలను



తీరుస్తారనే నమ్మకంతో రెవెన్యూ సదస్సులలో రైతులు భూ సంబంధ సమస్యలపై దరఖాస్తులు పెట్టుకుంటున్నారని అన్నారు . వారు పెట్టుకునే ప్రతీ ఒక అర్జీని, ఆ అర్జీకి సంబంధించిన భూ వివరాలను రెవెన్యూ రికార్డులలో క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. దరఖాస్తులన్నింటిని కచ్చితంగా ఆన్లైన్లో పొందుపరిచాలని, ఆలస్యం చేయకుండా అవసరమైన వారికి నోటీసులు జారీ చేసి భూమికి సంబంధించిన త్వరగా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ హిమబిందు , రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం మొక్కలకు నీరు పోశారు. అలాగే గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఇందిరమ్మ లబ్ధిదారులు త్వరగా ఇండ్లు నిర్మించుకునేలా చూడాలని, ఇంకా ప్రారంభించని ఇండ్ల నిర్మాణం పనులు వెంటనే ప్రారంభించేలా చూడాలని ఎంపీడీవో శ్రీనివాస్ ను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా లబ్ధిదారులు ఉచితంగా ఇసుకను తీసుకువెళ్లేలా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వీణ, మండల ప్రత్యేక అధికారి శ్రీపతి తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ పట్టణంలో డాక్టర్ కేఎన్ఆర్ హాస్పిటల్ ప్రారంభోత్సవం



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.( లోకల్ గైడ్).మిర్యాలగూడ పట్టణంలో డాక్టర్ కె ఎన్ ఆర్ లోటస్ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా, ప్రభుత్వ సలహాదారులు జానా రెడ్డి క తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డ పాల్గొన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు శంకర్ నాయక్, స్థానిక శాసన సభ్యులు బత్తుల లక్ష్మా రెడ్డి మరియు స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న 13 మొబైల్ ఫోన్లను బాధితులకు అప్పగింత

### ఖమ్మం కమిషనరేట్ పరిధిలో ఇప్పటివరకు

### 2276 మొబైల్ ఫోన్లను రికవరీ వివరాలు వెల్లడించిన అడిషనల్ డీసీపీ లాం ఆర్డర్



లోకల్ గైడ్: ఖమ్మం:పోగొట్టుకున్న13 మొబైల్ ఫోన్లనుసెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ ద్వారా ట్రాక్ చేసి బాధితులకు అప్పగించినట్లు అడిషనల్ డీసీపీ లాంఆర్డర్ ప్రసాద్ రావు తెలిపారు. పోగొట్టుకున్న/చోరీకి గురైన మొబైల్ ఫోన్ ను బాధితులు పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయడంతో మొబైల్ ఫోన్ ట్రాక్ చేసిన ఐటి సెల్ బృందం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచనలతో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో యజమానులకు అడిషనల్ డీసీపీ చేతుల మీదుగా అప్పగించారు.ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ...సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ విధానంతో సుమారు నాలుగు లక్షల విలువ గల 13 ఫోన్లను ట్రేస్ చేసి, నిజమైన యజమానులకు అప్పగించినట్లు తెలిపారు.ఒక్కొక్క మొబైల్ ఫోన్ యాభై వేల నుండి 10 వేల రూపాయలు ఖరీదు గల ఫోన్లను ట్రాక్ చేయడం జరిగిందన్నారు. ఖమ్మం కమిషనరేట్ పరిధిలో ఇప్పటికే 4483 మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్నట్లు పోర్టల్ ఫిర్యాదులు నమోదు కాగా 2276 ఫోన్ల ట్రాక్ ను గుర్తించి మొబైల్ ఫోన్లను రికవరీ చేసినట్లు తెలిపారు. ప్రస్తుత జీవన శైలిలో మొబైల్ ఫోన్ అత్యంత కీలక పరికరం అయ్యిందని, ఏదైనా సమాచారం తెలుసుకోవాలన్న...నగదు లావాదేవీలు చేయాలన్న మొబైల్ ఫోన్ పైనే ఆదారపడేంతగా ప్రాదాన్యం సంతరించుకుందని అన్నారు. మొబైల్ ఫోన్ ఎక్కడైనా పోగొట్టుకున్న /చోరికి గురైతే పరిస్తితి ఎలా ఉంటుందో



ఊహించనవసరం కష్టమేనని అన్నారు. పోయిన ఫోన్ లను వెతికి పెట్టడానికి పోలీస్ యంత్రాంగం ఇప్పటికే పలు రకాల సాంకేతిక అంశాలను ఉపయోగిస్తుందన్నారు. సెల్ ఫోన్ల రికవరీ లో కీలకంగా వ్యవహరించిన ఐటి సెల్ ఎస్సై సత్యనారాయణ, టెక్నికల్ బృందాన్ని ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ అభినందించారు.

## ఇందిరా సౌర గిరి పథకం రైతులకు రాష్ట్ర స్థాయి శిక్షణ

గిరిజన రైతులు మాస్టర్ ట్రైనర్స్ గా,

నల్లమల్ల రైతులకు ఉద్యాన శిక్షణ,

రాష్ట్రానికి నల్లమల్ల ఆదర్శంగా మారాలి,

గిరిజన రైతుల ఆదాయం రెట్టింపు చేయడం లక్ష్యంగా,

నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్









లోకల్ గైడ్: నాగర్ కర్నూల్ జిల్లా ,నల్లమల్ల ఇందిరా సౌర గిరి వికాసం రైతులకు రాష్ట్రస్థాయి ఉద్యాన పరిశోధన శిక్షణా కేంద్రాల్లో ప్రత్యేక శిక్షణ,నల్లమల్ల గిరిజన రైతులు ఇందిర సౌర గిరి జల వికాసం పథకాన్ని రాష్ట్రస్థాయి శిక్షకులుగా మారాలని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఇందిరా సౌర గిరి జల వికాస లబ్ధిదారులకు కలెక్టర్ సూచించారు. ఉద్యాన పంటలపై పూర్తిస్థాయిలో శిక్షణ పొందిన తర్వాత రాష్ట్రస్థాయిలో వారి సేవలు వినియోగించుకోనున్నట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. మే నెలలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లోని అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో ఇందిరా సౌర గిరి వికాసం పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించి, 30 మంది లబ్దిదారులకు ఉద్యాన పండ్ల మొక్కలు సాగు చేస్తున్న ముగ్గురు నల్లమల్ల రైతులకు రాష్ట్రస్థాయిలోని ఉద్యాన పరిశోధనా కేంద్రాల్లో ప్రత్యేక శిక్షణ అందించి వారి సేవలను రాష్ట్రవ్యాప్తంగా వినియోగించుకోనున్నట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఈ సందర్భంగా తెలిపారు.శుక్రవారం కలెక్టరేట్లన చాంబర్లో ఇందిరా సౌర గిరి జల వికాస లబ్ధిదారులైన కే. రాజకుమార్, యు లక్ష్మి, యు అలివేల, లతో కలెక్టర్ మాట్లాడారు. పాలెం కె.వి.కె, నల్లగొండ మల్లేపల్లి ఉద్యాన శిక్షణా కేంద్రం, సంగారెడ్డి ఉద్యాన శిక్షణా, పరిశోధన కేంద్రాల్లో ఉద్యాన పంటలపై పూర్తిస్థాయి శిక్షణ అందించనున్నట్లు కలెక్టర్ వారికి తెలిపారు. శిక్షణ అనంతరం రాష్ట్రస్థాయిలో ఇందిరా సౌర గిరి జలవికాసం పథకాన్ని నల్లమల్ల ప్రాంతం నుండి రాష్ట్రస్థాయి మాస్టర్ ట్రైనర్స్ గా వ్యవహరించాల్సి ఉంటుందని, శిక్షణ తరగతుల్లో ఆ విధమైన నైపుణ్యాన్ని అందిపిచ్చుకోవాలని కలెక్టర్ ఇందిరా గిరి వికాస లబ్ధిదారు రైతులకు సూచించారు.నాగర్ కర్నూల్ జిల్లా కెవికె పాలెం పరిశోధనా కేంద్రంలో అన్ని రకాల ఉద్యాన పంటలపై, నల్లగొండ జిల్లా కొండ మల్లేపల్లి ఉద్యాన పరిశోధనా శిక్షణ కేంద్రంలో నిమ్మ, బత్తాయి పంట సాగుపై, సంగారెడ్డి జిల్లా ఉద్యాన శిక్షణ పరిశోధనా కేంద్రంలో మామిడి పంట సాగు పై పూర్తిస్థాయిలో శిక్షణ తరగతులను అందించనున్నట్లు కలెక్టర్ ఈ సందర్భంగా వారికి తెలియజేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న ఇందిరా సౌర గిరి జల వికాసం పథకానికి నాగర్ కర్నూల్ జిల్లా ఇందిరా సౌర గిరి జల వికాసం రైతులు రాష్ట్రస్థాయి సౌర గిరి లబ్ధిదారులకు శిక్షణా తరగతులను అందించేలా వారిని తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ , వారితో మాట్లాడుతూ...... రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ద్వారా ఆదివాసి, గిరిజన రైతుల ఆర్థిక అభ్యున్నతి పొందేలా కృషి చేయాలని, ఆ విధమైన శిక్షణ నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఉద్యాన పంటలతో పాటు మామిడి, అవకాడ, బత్తాయి, జీడి మామిడి, కొబ్బరితో పాటు జామ, సీతాఫలం, నిమ్మ, నేరేడు, రేగు, మునగ, గులాబీ, మల్లె వంటి పూలు, ఆయుర్వేద, సుగంధ తైల మొక్కల సాగు, మార్కెటింగ్, తదితర అంశాలపై క్షుణ్ణంగా నాగర్ కర్నూలు జిల్లా నల్లమల్ల ప్రాంతానికి చెందిన ముగ్గురు ఇందిరా సౌర గిరి రైతులకు పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. గిరిజన రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని, బీడు భూములకు నూతన జీవం పోసే మార్గంగానే ఎన్నో రకాల పండ్ల తోటల సాగుకు నాంది పలకడం జరిగిందని, శిక్షణ కేంద్రంలో ఉద్యాన శాస్త్రవేత్తల సలహాలు తీసుకుని, గిరిజనుల భూముల్లో అనువైన పండ్ల తోటల పంటల సాగుకు రాష్ట్రవ్యాప్తంగా కృషి చేయాలని, ఇందిరా సౌర గిరి వికాస రైతులందరి ఆదాయాన్ని రెట్టింపు చేసేలా మీ కృషి ఉండాలని, అప్పుడే ఈ నల్లమల్ల ప్రాంతానికి దేశస్థాయిలో ప్రత్యేక గుర్తింపు వస్తుందని కలెక్టర్ సూచించారు. నల్లమల ప్రాంత రైతుల జీవనోపాధిని మెరుగుపరచడం, వారి ఆదాయాన్ని రెట్టింపు చేయడం లక్ష్యంగా ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం కింద కృషి చేయాలని ,ఈ పథకం విజయవంతంగా అమలు చేయడం ద్వారా రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగుపడటమే కాకుండా, నల్లమల ప్రాంతానికి దేశ స్థాయిలో ఒక ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ పథకం కేవలం ఆర్థిక ప్రగతిని మాత్రమే కాకుండా, పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పడుతుందని నొక్కి చెప్పారు. సౌర శక్తి వినియోగం ద్వారా నల్లమల అటవీ ప్రాంతంలో విద్యుత్ అవసరాలను తీర్చడం, తద్వారా అటవీ సంపదకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా చూడటం ఇందిరా సౌర గిరి వికాస పథకంలోని కీలక అంశమని తెలిపినారు. నల్లమల ప్రాంతంలోని రైతులకు ఇందిరా సౌర గిరి జల వికాసం ఒక నూతన ఆశాకిరణంగా నిలుస్తుందని, వారి జీవితాల్లో గణనీయమైన మార్పు తీసుకువస్తుందని ఆయన అన్నారు. అంతిమంగా, ఈ సమగ్ర కృషి నల్లమల ప్రాంతాన్ని ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేస్తుందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి వెంకటేశం ఉన్నారు.

## స్వయం సహాయక బృందాలకు చెక్కుల పంపిణీ



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.( లోకల్ గైడ్).100 రోజుల ప్రణాళికలో భాగంగా నల్గొండ మున్సిపాలిటీ లో, సి అండ్ డిఎంఏ ఆఫీస్ డిప్యూటీ డైరెక్టర్ ,నల్గొండ కమీషనర్ అద్వర్యం లో స్వయం సహాయక బృందాలకు చెక్కులు పంపిణి చేయడం జరిగింది. పట్టణం లోని వివిధ ప్రాంతాల్లో వరద కాల్వల



శుభ్రత ని పర్యవేక్షించడం మరియు ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ని కూడా పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణం లో జరుగుతున్న కార్యక్రమాలని చూసి డిప్యూటీ డైరెక్టర్ వి. సాయినాథ్ అభినందించడం జరిగింది

## రాజీవ్ యువ వికాస్ పేరుతో యువకులపై కోరడా

### రంగారెడ్డి జిల్లా బిజెపి కౌన్సిల్ సభ్యులు కంచుకోట మహేష్



లోకల్ గైడ్. కేశంపేట: కేశంపేట్ మండల పరిధిలో భారతీయ జనతా పార్టీ నాయకులు కంచుకోట మహేష్ మాట్లాడుతూ, మీ పార్టీకి ఓట్లు వేసినందుకు ప్రజలపై మీకు ఉన్న చిత్తశుద్ధి ఇదేనా? రాజీవ్ యువ వికాసం పథకం పేరుతో రాష్ట్ర ప్రభుత్వం కల్లబొల్లి మాటలతో యువకుల భవిష్యత్తుతో ఆడుకోవడం సరికాదు. ఇచ్చిన హామీలను మర్చిపోయి ఇష్టానుసారంగా ప్రవర్తిస్తే మీ కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ రాష్ట్రంలో పుట్టగతులు కూడా ఉండవని గుర్తు చేస్తున్నాను. నేటి యువత రేపటి భవిత అని మీ పార్టీ తెలుసుకోలి, ఇకనైనా మీరూ దొంగ మాటలు మానుకొని, చాతనైన హామీలు ఇయ్యాలని యువకులను మోసం చేయడం సరికాదని మరోసారి హెచ్చరిస్తు వెంటనే రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేసి అర్హులైన యువతి,యువకులకు ఇచ్చిన మాటను వెంటనే నిలబెట్టుకోవాలని కంచుకోట మహేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు కర్రెడ్ల నరేందర్ రెడ్డి, కల్వకోల్ తిరుపతి, పర్వతాలు, వీరేందర్ నాయక్ తదితర నాయకులు పాల్గొన్నరు.

## హిందూ స్త్రీలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన చిలకలూరిపేట పాస్టర్ షాలెం రాజు పై

### నలగొండ వన్ టౌన్, టూ టౌన్ పోలీస్ స్టేషన్లలో కేసు నమోదు.



.నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.( లోకల్ గైడ్)హైందవశక్తి వ్యవస్థాపకులు శెడింబి ప్రసాద్ గారి సూచనలతో నల్గొండ జిల్లా అధ్యక్షుడు సురకారపు యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలోగడిచిన రెండు లేదా మూడు రోజులలో చిలకలూరిపేట"తండ్రి సన్నిధి మినిస్ట్రీస్" పేరిట అక్రమ చర్చి నడుపుతున్న పాస్టర్ షాలేంరాజు- హిందూ స్త్రీలు, ముత్తైదువలు, సుహాసినులు, మల్లెపూలు పెట్టుకునే ఆచారం పై కారు కూతలు కూసిన వీడియో సోషల్ మీడియాలో హల్చల్ అవ్వడం అందరికీ తెలిసిన విషయమే. ఈ సందర్భంగా హైందవశక్తి నల్గొండ జిల్లా అధ్యక్షుడు సురకారపు యాదగిరి గౌడ్ మాట్లాడుతూ హిందూ స్త్రీ జాతిని వేశ్యలతో పోల్చిన పాస్టర్ షాలేం రాజును అరెస్ట్ చేయించే ఉద్దేశంతో హైందవశక్తి ప్రసాద్ గారు రెండు తెలుగు రాష్ట్రాల్లో మన హైందవశక్తి జిల్లా అధ్యక్షులతో పలు పోలీస్ స్టేషన్ లలో కంప్లైంట్ లు ఇప్పించడం జరిగిందని మీడియా ముఖంగా తెలియచేస్తున్నాను. అందులో భాగంగా శుక్రవారం నలగొండ టూ టౌన్ పోలీస్ స్టేషన్ మరియు వన్ టౌన్ పోలీస్ స్టేషన్లలో అతనిపై కంప్లైంట్ చేయడం జరిగిందన్నారు.హైందవశక్తి అంటే పోరాటం - పోరాటం అంటే హైందవశక్తి కావున స్త్రీలను గురించి ఇంత తప్పుగా మాట్లాడిన అతను తిరిగి తన మాటలను వెనక్కు తీసుకొని, హిందూ స్త్రీలందరికి బహిరంగంగా క్షమాపణ చెప్పి తీరాలని హైందవశక్తి డిమాండ్ చేస్తుందన్నారు. లేకుంటే పోలీసులు తగిన చర్యలు తీసుకునేవరకు హైందవశక్తి పోరాటం చేస్తూనే ఉంటుందని తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో చర్లపల్లి అశోక్, బజరంగ్దళ్ నరసింహ, మాడిశెట్టి వెంకటయ్య గురుస్వామి, బల్లెం యాదగిరి గురుస్వామి, యలిజాల శంకర్, అయితరాజు ప్రసాద్, లక్ష్మణ్, వీరమల్ల ప్రభాకర్, విశ్వనాధుల రాము, కొండ విజయ్, చింతకాయల రేఖ, కాశమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బడులు పునః ప్రారంభం కావడంతో చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొన్న తాజా మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి



(లోకల్ గైడ్- కేశంపేట)సమాజ అభివృద్ధికి మూలం విద్యేనని నమ్మే ప్రముఖ ప్రజాప్రతినిధి, మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి కేశంపేట మండల పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం నిర్వహించిన ప్రత్యేక విద్యా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. మరియు విద్యార్థుల శిక్షణా సాధనాలైన పాఠ్యపుస్తకాలు, నోటుబుక్స్, మరియు స్కూల్ యూనిఫార్ములు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఉత్సాహం నింపింది. పాఠశాల ఆవరణ మొత్తం పండుగ వాతావరణాన్ని తలపించడంతో, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సిబ్బంది ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా విశాల శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ"విద్య ఎవరికి అయినా పునాదని. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు విద్యార్థులు ఎక్కువగా వెనుకబడిన తరగతులకు చెందిన వారని ఆమె అన్నారు. వారు బాగుపడాలి అంటే పాఠ్య వనరులు, ప్రోత్సాహం, తగిన శిక్షణ అవసరమని ఆమె అన్నారు. ఈ చిన్నపాటి కృషి వారి భవిష్యత్ నిర్మాణానికి కొంత తోడ్పడాలని నా ఆశ అని ఆమె తెలిపారు. చిన్నారి హక్కు చదువు అని, చదువు వృద్ధికి అడ్డుగా ఉండకూడదు," అని పేర్కొన్నారు.అలాగే, ప్రభుత్వ పాఠశాలల్లోని పరిస్థితులు మెరుగయ్యాయని, ఉపాధ్యాయుల కృషిని గుర్తించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రతిఒక్కరు ఒక అడుగు వేస్తేనే సమాజం ముందుకు సాగుతుందని ఆమె అన్నారు. రాజకీయ నాయకులు కేవలం పదవుల్లో మాత్రమే కాకుండా, పదవికి ముందు మరియు తరువాత కూడా సేవా దృక్పథంతో ఉండాలి అంటూ సమాజ సేవ పట్ల తన అంకితభావాన్ని వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో ఏంఈఓ చంద్ర శేఖర్, ఇంచార్జ్ ఎంపిడిఓ కిష్టయ్య, క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు విద్యావతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయులు సీతారామ్, అపర్ణ, స్వప్న, లోకేశ్వరి, మాజీ సర్పంచులు శ్రీధర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నాయకులు కర్ణాకర్ రెడ్డి, అనసూయ, ఐసీడీఎస్ సూపర్ వైజర్ దివ్య సింగ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి విద్యావతి, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, విద్యా సంరక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. విద్యార్థులు కూడా వారి భావోద్వేగాలను పంచుకుంటూ మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి కృతజ్ఞతలతో సత్కరించారు

## నాగర్ కర్నూల్ మండల స్థాయి బిజెపి సంకల్ప సభ




నాగర్ కర్నూల్ జిల్లా లోకల్ గైడ్ : ఈరోజు నాగర్ కర్నూల్ మండలం పుల్జలా గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల స్థాయి సంకల్ప సభ మండల అధ్యక్షుడు నోమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో మరణించిన వారికి సంతాపం తెలపడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా నాయకులు నాగేంద్ర గౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి సుపరిపాలన 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వారి పాలనలో భారతదేశం గతంలో ఆర్థిక రంగం లో 12వ స్థానం నుంచి నేడు నాలుగో స్థానానికి అభివృద్ధి దిశ లో ఉందని చెప్పుకోవచ్చు. పహాల్గం ఉగ్ర దాడికి ప్రతీకారంగా భారతదేశ ప్రజలందరికీ కోరిక మేరకు మన ఆడబిడ్డల సింధూరం తూడ్చినందుకు ప్రతీకారంగా మన ప్రధానినరేంద్ర మోడీ రాత్రికి రాత్రి 9 ఉగ్ర స్థావరాలపై దాడి చేయించి ఉగ్రవాదులను వంద మందికి పైగా హతమార్చడం జరిగింది. స్వచ్ఛభారత్ అభియాన్ ద్వారా భారతదేశంలో నిరుపేదలకు టాయిలెట్స్ కల్పించారు. నిరుపేదలకు జన్ధన్ పథకం ద్వారా జీరో అకౌంట్ తెరిచి లక్షలాదిమందికి ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా కల్పించారు. పీఎం కిసాన్ పథకం ద్వారా 37 లక్షల కోట్ల నగదు బదిలీలు చేయడం జరిగింది 55 కోట్ల మందికి ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య పథకం కల్పించారు పీఎం రహదారి ద్వారా రోజు దేశంలో 34 కిలోమీటర్ గ్రామీణ నూతన రహదారులు నిర్మిస్తున్నారు. జాతీయ రహదారు జాతీయ రహదారులు కాంగ్రెస్ పాలనలో 912087 కిలోమీటర్ల నుండి 146204 చేరింది అన్నారు. కోవిడ్ సమయంలో మన దేశంలోనే కాకుండా విదేశాల్లో కూడా వ్యాక్సిన్ ను సరఫరా చేయడం జరిగింది. ఎస్ 400 బ్రహ్మోస్ క్షిపణి ద్వారా ఉగ్రవాదుల స్థావరాలను హతమార్చడం జరిగింది. దేశంలో 370 ఆర్టికల్ రద్దు చేయడం అనేది చరిత్రలోనే మైలురాయి వంటిది. దేశంలో ముద్ర మరియు పిఎమ్ఈజీపి లోన్ల ద్వారా దేశ ప్రజలకు సబ్సిడీతో కూడిన ఉపాధి కల్పించడం జరిగింది గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం కింద దేశంలో 81 కోట్ల మందికి ఐదు కిలోల ఉచిత రేషన్ బియ్యం ఇవ్వడం జరుగుతుంది పీఎం ఆవాస్ యోజన స్కీం ద్వారా దేశంలోని నాలుగు కోట్ల మందికి పక్క గృహాలు నిర్మాణం చేయడం జరిగింది. అనేక తీర్మాలు ప్రవేశపెడుతూ నరేంద్ర మోడీ సైనికుల ఆధ్వర్యంలో తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుబ్బారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజ వర్ధన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పోల్దాసు రాము రాష్ట్ర కౌన్సిల్ నెంబరు శ్రీశైలం, మండల ప్రబారి రమణారెడ్డి, జిల్లా ఆఫీస్ సెక్రటరీ చందు, ప్రధాన కార్యదర్శులు గోపాల బాల మల్లయ్య కొమ్మ సత్యనారాయణ, కిసాన్ మోర్చా కార్యదర్శి రాజేశ్వర్ రెడ్డి వెంకట్ రెడ్డి,బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు విజేందర్రెడ్డి, నాయకులు తిరుపతి రెడ్డి జంగి రెడ్డి, బాలస్వామి, గణేష్, చంద్రశేఖర్ రెడ్డి బాలరాజు మాయని రాముడు, శివ ప్రసాద్ , మంగళగిరి శ్రీను, శంకరయ్య, నరేష్, తదితరులు పాల్గొన్నారు

## ఎయిర్ ఇండియా

## విమానం కుప్ప కూలిపోవడం బాధాకరం

### బీజేపీ రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు, మాజీ వైస్ ఎంపీపీ పసులు నరసింహ యాదవ్



(లోకల్ గైడ్ - కేశంపేట) అహ్మదాబాద్ లో జరిగిన ఘోర విమాన ప్రమాద ఘటన తనను తీవ్రంగా కలిచివేసిందని బీజేపీ మాజీ వైస్ ఎంపీపీ నరసింహ యాదవ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.అహ్మదాబాద్ విమానాశ్రయం నుండి లండన్‌లోని గాట్విక్‌కు వెళ్తున్న ఎయిర్ ఇండియా బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానం %ూ×%-171 టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కూలిపోయిందనీ తెలుసి ఎంతో బాధగా అనిపించిందని తెలిపారు. ఈ ఘటనలో సిబ్బందితో సహా 242 మందితో ప్రయాణిస్తున్న ఈ విమానం. విమానాశ్రయ సమీపంలో ఉన్న డాక్టర్ల హాస్టల్‌లోకి దూసుకెళ్లి కూలిపోయిందనీ బిల్డింగ్ లో ఉన్న డాక్టర్లు కూడా చనిపోవడం అత్యంత బాధాకరమని అన్నారు. ఈ ప్యాసింజర్ విమానం భారత్ లోని అహ్మదాబాద్ విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కూలిపోయిందనీ సాంకేతిక కారణాలవల్ల ఈ సంఘటన జరిగి ఉండవచ్చని ఏది ఏమైనప్పటికీ ఇంత పెద్ద ఘటన జరగడం భారతదేశాన్ని కాకుండా యావత్తు ప్రపంచాన్ని విషాదంలో ముంచిందని పేర్కొన్నారు. భారత ప్రయాణికులతో పాటు వివిధ దేశాలకు చెందిన ప్రయాణికులు ఈ దుర్ఘటనలు మృత్యువుపాలు కావడం ప్రజలు అందరినీ కంటతడి పట్టిస్తుందని బాధపడ్డారు వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నాను అని ప్రకటనలు తెలిపారు.

## భవన నిర్మాణ సంక్షేమ బోర్డును ఇన్సూరెన్స్ రంగానికి అప్పజెప్పే ప్రతిపాదన ఉపసంహరించుకోవాలిఏఐటీయూసీ డిమాండ్




నాగర్ కర్నూల్ జిల్లా లోకల్ గైడ్ :భవన నిర్మాణ సంక్షేమ బోర్డు లో ప్రమాదవశాత్తు సహజ మరణం జరిగినటువంటి క్లేవులను భీమారంగానికి అప్పజెప్పాలి అనుకున్న ప్రభుత్వ నిర్ణయాన్ని తక్షణమే ఉపశమహించుకోవాలని ఏఐటీయూసీ తెలంగాణ లిబిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మారేడు శివ శంకర్లిరాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు, నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఏఐటియుసి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా స్థాయి సమావేశం దాంగంట్ల వెంకటస్వామి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన జరిగింది, మారేడు శివ శంకర్ మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న సంక్షేమ బోర్డును ఇన్సూరెన్స్ రంగాలకు ఇవ్వాలని ప్రభుత్వము ఆలోచన చేయడం బాధాకరమని అన్నారు. 2009 నుంచి మన రాష్ట్రంలో లేబర్ డిపార్ట్మెంట్ ద్వారా కార్మికులకు పథకాలు అందుతున్నాయి ఇప్పుడు ఎలాంటి కారణాలు లేకుండా భీమా రంగానికి అప్పజెప్పడం ఎంతవరకు సమంజసం ఆలోచించాలి రాష్ట్రంలో 15 లక్షాకుపైగా మంది భవన నిర్మాణ కార్మికులు నమోదయి ఉన్నారు. భవన నిర్మాణ సంక్షేమ బోర్డు ద్వారా చెల్లిస్తున్నటువంటి డబ్బులు లేబర్ డిపార్ట్మెంట్ చేతులు దులుపుకొని బీమా కంపెనీకి అప్పజెప్పడంలో మతలబు ఏంటో చెప్పాలని అన్నారు అధికారులు ఎలాంటి కారణాలు చెప్పకుండా గోప్యంగా ఉంచడంలో అంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు. భీమా కంపెనీలకు అప్పజెప్పడం అంటే సంక్షేమ బోర్డు ఎత్తి వేసే కుట్రలో భాగమే అని ఆరోపించారు. ఈ నెల నాలుగో తేదీన గుట్టు చప్పుడు కాకుండా సంక్షేమ బోర్డు వారు ఇన్సూరెన్స్ కంపెనీ నుంచి టెండర్ కోరుతూ నోటిఫికేషన్ విడుదల చేశారు .ఇన్సురేన్స్ కంపెనీకి అప్పజెప్పడం వల్ల కార్మికులకు వచ్చే అదనపు ప్రయోజనాలు ఏంటో చెప్పట్లేదు. సంక్షేమ బోర్డులో కోట్ల రూపాయలు ఉన్నప్పటికీ లేబర్ అధికారులు కార్మికులకు నిధులు మంజూరు చేయకుండా జాప్యం చేస్తూ ఈరోజు అప్పనంగా బీమా కంపెనీ లకు అప్పచెప్పటం విచారకరమని అన్నారు. కార్మికులను కార్మిక శాఖకు దూరం చేసే కుట్రలో భాగంగా ఇలాంటి ప్రయత్నం లేబర్ అధికారులు ప్రభుత్వం కూడాబల్కు కొని చేస్తున్నారని అన్నారు. లేబర్ అధికారులు తమ పని భారం తగ్గించుకోవడం కోసం బీమా కంపెనీలకు సంక్షేమ బోర్డు నిధులు మళ్ళిస్తున్నారని అన్నారు. ఒక్కొక్క కార్మికునికి ఎంత ఇన్సూరెన్స్ కంపెనీ చెల్లిస్తున్నారు అధికారులు అడిగితే సమాధానం చెప్పడం లేదని ఈ పథకాన్ని ఏ విధంగా అమలు చేస్తారు దీని మీద ఎవరిది అజమాయిషీ ఉంటది కూడా అధికారుల సమాధానం దాటవేస్తున్నారని అన్నారు. భవన నిర్మాణ సంక్షేమ బోర్డును కార్మిక సంఘాల ప్రతినిధులతో కమిటీ ఏర్పాటు చేయాలని కోరారు. కార్మిక సంఘాలతో చర్చలు జరిపిన అనంతరం వీటి పై ముందుకు వెళ్లాలని కోరారు. రెన్యువల్ గ్యాప్ పేరుతో క్లెయిమ్ నిలిపివేయడం విచారకరమని అన్నారు. వెంటనే బీమా కంపెనీలకు ప్రమాదవశాత్తు మరణించిన కార్మికులకు అప్పచెపితే ఏ విధంగా డబ్బులు ఇవ్వకుండా తప్పులు వెతుక్కోవాలి అని ఇన్సూరెన్స్ కంపెనీలు చూస్తాయని అన్నారు. కార్మికుల స్థితిగతుల గురించి కార్మిక శాఖ అధికారులకు సరైన అవగాహన ఉంటుందని నిజమైన కార్మికులను గుర్తించడంలో లేబర్ శాఖ మరింత లోతుగా పనిచేయాలని తద్వారా కార్మికులకు న్యాయం జరుగుతుందని అన్నారు. భవనిర్మాణ సంక్షేమ బోర్డు క్లైములు భీమా కంపెనీలకు అప్పజెప్పే టెండర్లు వెంటనే రద్దు చేయకపోతే ఏఐటియుసి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో లిఏఐటీయూసీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాంగాట్ల వెంకట్ స్వామి జిల్లా నాయకులు గొర్ల సత్యం కార్మికులు మల్లేష్, వంశీ, డి శ్రీను, సింగోటి తదితరులు పాల్గొన్నారు

# ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు....

### రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి

### శాంతి భద్రతల నిర్వహణ చాలా కీలక అంశం

### భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం ద్వారా రెవెన్యూ సదస్సుల నిర్వహణ

### రాబోయే 4 సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం

### ఎలిగేడు మండలానికి నూతన ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేయాలి

### ఎలిగేడు మండలంలో నూతన పోలీస్ స్టేషన్ ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి




పెద్దపల్లి జిల్లా జూన్ 13: లోకల్ గైడ్:గత పాలకులు నాశనం చేసిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ అదే సమయంలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.శుక్రవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుదిల్ల శ్రీధర్ బాబు, కరీంనగర్ సుధా చైర్మన్ కే నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు లతో కలిసి ఎలిగేడు మండలంలో నూతన పోలీస్ స్టేషన్ ను ప్రారంభించారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, మండల ఏర్పాటుకు కృషిచేసిన నాయకులు ఎమ్మెల్యేగా గెలిచిన తరువాతే ఇక్కడ పోలీస్ స్టేషన్ వచ్చిందని అన్నారు. నిత్యం ప్రజలతో ఉంటూ వారి కష్టాల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో కృషి చేసే నాయకుడు పెద్దపల్లి ఎమ్మెల్యే గా ఉన్నారని మంత్రి అభినందించారు. ఎన్నికల సమయంలో కొంతమంది నాయకులు అకస్మాత్తుగా ప్రజలలోకి వస్తారని, ఓడిపోయిన గెలిచిన తర్వాత కనిపించరని, పెద్దపల్లి ఎమ్మెల్యే మాత్రం ఓడిపోయిన సమయంలో కూడా పూర్తిస్థాయిలో ప్రజలలో ఉన్నారని, ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కూడా ప్రజలలో ఉంటూ పని చేస్తున్నారని మంత్రి ప్రశంసించారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గత పాలకులు విచిన్నం చేసినప్పటికీ ఇందిరమ్మ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని అన్నారు. గత పాలకుల సంక్షేమ పథకాలు కొనసాగిస్తూ అదనంగా నూతనంగా సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులను ప్రజా ప్రభుత్వం చేపట్టిందని అన్నారు.గత పాలకులు తీసుకుని వచ్చిన ధరణి చట్టం వల్ల కేవలం పాలకుల కుటుంబ సభ్యులు మాత్రమే లబ్ధి పొందారని, అనేక మంది రైతులకు కన్నీళ్లు మిగిల్చిన ధరణి చట్టాన్ని ప్రభుత్వం రద్దు చేసి భూ సమస్యల పరిష్కారానికి అద్భుతమైన భూ భారతి చట్టం ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు. ప్రతి రెవెన్యూ గ్రామానికి అధికారులు వచ్చి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారని, ప్రజల నుంచి భూ సమస్యల గురించి దరఖాస్తులు తీసుకొని క్షేత్రస్థాయిలోనే వాటిని పరిష్కరిస్తారని అన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సు ప్రయాణం, గురుకులాల్లో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్ చార్జీలు 200 శాతం పెంపు, పేదలకు సన్న బియ్యం పంపిణీ, 22 వేల 500 కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు అందుతుందని, రాబోయే 4 సంవత్సరాల కాలంలో సుమారు 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లను కట్టాలని ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.మంత్రి వర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ,మండలం ఏర్పాటు చేసిన 24 సంవత్సరాల తర్వాత స్థానిక ఎమ్మెల్యే కృషి ఫలితంగా నేడు పోలీస్ స్టేషన్ ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ముఖ్యమంత్రి హామీ మేరకు అత్యాధునిక సదుపాయాలతో ఎలిగేడు మండలంలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. సామాన్య ప్రజలకు కష్టాలను పరిష్కరించే దిశగా పోలీస్ అధికారులు నేడు విధులు నిర్వహిస్తున్నారని, గ్రామ స్థాయి నుంచి పక్కాగా శాంతి భద్రతలు నిర్వహించేలా పోలీస్ వ్యవస్థ పని చేస్తుందని మంత్రి తెలిపారు. పోలీస్ స్టేషన్ కు చాలా తక్కువ మంది రావాలని, ప్రజలు శాంతియుతంగా ఉండాలని అన్నారు. ప్రభుత్వం ఎక్కడ ఆసుపత్రులను నిర్మించినా కూడా ప్రారంభోత్సవ సమయంలో ప్రాంత ప్రజలకు తక్కువ రోగాలు రావాలని, ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన చికిత్స అందాలని కోరుకుంటామని అదే విధంగా పోలీస్ స్టేషన్ కు రావాల్సిన పరిస్థితి ఎవరికి రావద్దని, తమ సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రజలను సొంత చుట్టాలు వస్తే ఏ విధంగా పరిష్కరిస్తామో ఆ విధంగా పోలీస్ సిబ్బంది పరిష్కరించాలని మంత్రి సూచించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎలిగేడు మండలానికి అత్యధిక సంఖ్యలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. నిరుపేదలను స్పష్టంగా గుర్తించి వారికి సంక్షేమ పథకాలు లబ్ధిదారుల ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సదుపాయాలను వసతులను ప్రజా ప్రభుత్వం మెరుగుపర్చిందని, మన పెద్దపల్లి జిల్లా కలెక్టర్ సతీమణి ఇటీవల గోదావరిఖని జనరల్ ఆసుపత్రి లో ప్రసవించిందని ప్రభుత్వ ఆసుపత్రి ను ఉపయోగించే ప్రజలలో భరోసా కల్పించినందుకు మంత్రి జిల్లా కలెక్టర్ ను అభినందించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ, ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 57వ మండలంగా 2001 సంవత్సరంలో ఎలిగేడు ఏర్పాటు కావడం జరిగిందని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎలిగేడు పోలీస్ స్టేషన్ హామి గత పాలకులు నిర్లక్ష్యం చేసిందని, ప్రజా పాలన వచ్చిన తర్వాత శ్రీధర్ బాబు నాయకత్వంలో ముఖ్యమంత్రి ఒప్పించి నేడు ఎలిగేడు పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనే మండల ఆఫీసు, తహసిల్దార్ కార్యాలయం ఏర్పాటు చేశామని, ప్రస్తుతం ప్రజా పాలనలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఎలిగేడు మండల ప్రజల కోసం రాబోయే విద్యా సంవత్సరం నాటికి ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ మాట్లాడుతూ, మన కమిషనరేట్ పరిధిలో నాలుగు నూతన పోలీస్ స్టేషన్ లను ఒకే రోజు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని, స్థానిక ఎమ్మెల్యే మంత్రి వర్యుల కృషి ఫలితంగా ఇది సాధ్యమైందని అన్నారు. ఎలిగేడు మండలంలో 12 గ్రామ పంచాయతీల పరిధిలో గల 20వేల జనాభాకు ఉపయోగపడేలా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేశామని, 20 కిలోమీటర్ల ఏరియా పరిధిలో పోలీస్ స్టేషన్ నడిపించుకు నేందుకు అవసరమైన పోలీస్ సిబ్బంది ఎస్ఐ సిఐలను కేటాయించామని అన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రజలను ఎలా రిసీవ్ చేసుకోవాలి అనే దానిపై సంపూర్ణ శిక్షణ సిబ్బందికి అందించామని అన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్, డిసిపి కరుణాకర్, అదనపు కలెక్టర్లు డి.వేణు, జే.అరుణశ్రీ, రెవెన్యూ డివిజన్ అధికారి

బి.గంగయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్ , ప్రజా ప్రతినిదులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతే రాజు విత్తనంతోనూ, భూమితోనూ ఒక్కటైన అన్నదాతకు చట్టబద్ధ రక్షణ, భరోసా

**- రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం.కోదండరెడ్డి.**




గద్వాల, లోకల్ గైడ్ :రైతులు ఎదుర్కొంటున్న పత్తి విత్తనాల సమస్యలకు శాశ్వత పరిష్కారంగా,కంపెనీలపై నియంత్రణతో పాటు రైతుల హక్కులను బలపరిచే కొత్త విత్తన చట్టం త్వరలో అమలులోకి రానుందని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ,రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం.కోదండరెడ్డి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అధ్యక్షతన విత్తన పత్తి పంటకు సంబంధించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించేందుకు, సమస్య పరిష్కారానికి అభిప్రాయ సేకరణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు, రైతుల ప్రతినిధులు, సీడ్ ఆర్గనైజర్స్, కంపెనీల ప్రతినిధులు వారి వారి అభిప్రాయాలు కమిషన్ కు వివరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం.కోదండరెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో రైతులు శ్రమతో సాగు చేస్తున్న పత్తి పంట దేశీయంగా మాత్రమే కాకుండా చైనా వంటి దేశాలకు పోటీ ఇవ్వగల స్థాయిలో ఉందని, ఇది రాష్ట్ర గర్వకారణమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు పలు పథకాలు, కొత్త విధానాలను అమలుచేస్తుండటం రైతుల సంక్షేమానికి నిదర్శనమని అన్నారు.




గద్వాలలో పత్తి విత్తనాల సమస్యలు తీవ్రంగా ఉండటంతో, కమిషన్ క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతుల సమస్యలు నేరుగా తెలుసుకోవడానికి ఈ సమావేశాన్ని నిర్వహించినట్లు తెలిపారు.రైతులు పత్తి విత్తనాలు ఫెయిల్,అధిక వడ్డీ రేట్లతో అప్పుల్లో కూరుకుపోతూ ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి తీవ్రంగా బాధించేదిగా ఉందని తెలిపారు. రైతుల శాశ్వత రక్షణ కోసం కొత్త విత్తన చట్టాన్ని ప్రభుత్వం 15%-%20 రోజుల్లో తీసుకురాబోతుందని, ఇది విత్తన కంపెనీలపై నియంత్రణతో పాటు రైతుల హక్కులకు రక్షణ కల్పించనుందని చెప్పారు. గతంలో ధరణి చట్టం వల్ల భూముల సమస్యలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న నేపథ్యంలో, నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం భూభారతి చట్టం ద్వారా వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకువచ్చిందని, ఇదే విధంగా విత్తన చట్టం రైతులకు మేలు చేసే విధంగా రూపొందించబడుతోందని తెలిపారు. వ్యవసాయ రంగంలో మహిళలకు ఎదురుపడుతున్న సమస్యలను పరిగణలోకి తీసుకుంటామని, మహిళ రైతులకు ఎటువంటి అన్యాయం జరగకుండా అన్ని విధాలుగా న్యాయం చేస్తామని అన్నారు. ములుగు జిల్లాలో మొక్కజొన్న సమస్యపై కమిషన్ స్పందించి న్యాయం చేసిందని గుర్తుచేశారు. గద్వాలలో విత్తనాల నాణ్యత, సరఫరా, కంపెనీల బాధ్యతపై స్పష్టత ఉండేందుకు రైతులకు మధ్యవర్తులతో సంబంధం లేకుండా నేరుగా కంపెనీలతో సంబంధం పెట్టుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వడ్డీ వ్యాపారం చేసే మనీ లెండర్లు లైసెన్స్‌తో పాటు ఆర్బీఐ నిబంధనల మేరకు వ్యవహరించాలని, లావాదేవీలపై కాలానుగుణంగా ఆడిట్ జరపాలని అధికారులను ఆదేశించారు. అన్నదాతే దేశానికి వెన్నెముక అని, రైతే రాజు అనే సత్యాన్ని గుర్తుపెట్టుకొని ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతులకు అండగా నిలుస్తుందని తెలిపారు. కమిటీ సభ్యులు కెవి నర్సింహా రెడ్డి మాట్లాడుతూ, సీడ్ పత్తి విషయంలో ఆర్గనైజర్లపై రైతులకు నమ్మకం లేకపోవడం వల్ల అందరికీ నష్టం జరుగుతుందని అన్నారు. ఆర్గనైజర్లు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచిస్తూ, త్వరలోనే కొత్త చట్టం ద్వారా ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం అందుబాటులోకి వస్తుందని చెప్పారు. కమిటీ సభ్యులు సునీల్ కుమార్ మాట్లాడుతూ, 2005 లో ఏర్పాటు చేసిన ఒప్పంద వ్యవసాయ చట్టం ప్రకారం ముందుకు వెళ్లాలన్నారు. రైతుకు నష్టం వాటిల్లినప్పుడు కంపెనీ భరించాల్సిన రిస్కును రైతులు భరించడం ఇబ్బందికరంగా ఏర్పడిందన్నారు. భూమి హక్కు ప్రతి ఒక్కరికి తెలుసుండాల్సిన అవసరం ఉందన్నారు.దేశంలో 60%-%70 శాతం ప్రజలు వ్యవసాయంపై ఆధారపడగా, దానికి సంబంధించి 50కి పైగా చట్టాలు ఉన్నాయని, వాటిపై రైతులు అవగాహన పెంచుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం భూమి, విత్తనం, మార్కెట్ రంగాల్లో అభివృద్ధి కోసం కొత్త చట్టాలు తీసుకొచ్చి రైతులకు మేలు చేకూరుస్తుందని తెలిపారు. ఇప్పటికే భూభారతి చట్టం అమల్లోకి వచ్చినట్లే, విత్తన చట్టం కూడా త్వరలో అమలులోకి వస్తుందని అన్నారు. జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ మాట్లాడుతూ, రైతుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరుగుతుందన్నారు. రైతుల అభిప్రాయాలను తెలుసుకున్న విధంగా పరిష్కరించే దిశగా ప్రభుత్వం సమగ్ర చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు. జిల్లాలో పత్తి విత్తనాలే ప్రధాన ఆదాయ మార్గం కావడంతో సుమారు 30 వేల ఎకరాల్లో సాగు కొనసాగుతూ 40 వేల మంది రైతులు విత్తన ఉత్పత్తి చేస్తున్నారని తెలిపారు.అందుకే ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కొత్త విధానాలు, చట్టాలు రూపొందించే పనిలో ఉన్నదని తెలిపారు. రైతుల నుంచి సూచనలు స్వీకరించి, వాటిని పాలసీ మేకింగ్‌లో భాగంగా తీసుకుంటామని పేర్కొన్నారు. జిల్లాలో విత్తనాల సమస్యలపై పూర్తి అవగాహనతో సమీక్ష చేసి, క్రమపద్ధతిలో తీసుకెళ్లే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కంపెనీల నుంచి స్పష్టమైన డేటాను సేకరించి, ఫెయిల్యూర్ అయిన విత్తనాలపై పూర్తి నివేదిక సమర్పిస్తామని తెలిపారు.మనీ లెండింగ్ యాక్ట్, ఒప్పందాలపై స్పష్టత కోసం ఎస్‌ఓపీ తయారుచేసి తగిన చర్యలు తీసుకుంటామని, రైతుల శ్రేయస్సే లక్ష్యంగా అన్ని విధాలుగా కృషి చేస్తామని అన్నారు. అనంతరం కమిషన్ చైర్మన్ వివిధ సమస్యలపై బాధితుల సమస్యల పరిష్కారంపై వినతి పత్రాలను సేకరించారు. అంతకు ముందు పుటన్‌పల్లి గ్రామంలో పత్తి విత్తనాల పంటలపై క్షేత్రస్థాయిలో పరిశీలించి, రైతులను నేరుగా కలుసుకుని వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, ఆర్డీఓ అలివేలు, కమిటీ సభ్యులు రాములు నాయక్, సునీల్ కుమార్, రాంరెడ్డి గోపాల్ రెడ్డి, గడుగు గంగాధర్, కేవీ.నర్సింహా రెడ్డి, మారికంటి భవాని, అలంపూర్ మాజీ శాసన సభ్యులు సంపత్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్, జిల్లా అధికారులు, సీడ్ పత్తి ఆర్గనైజర్లు, కంపెనీ ప్రతినిధులు, రైతులు, రైతు సంఘాలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## 116, 119 సర్వే నెంబర్ల ప్రభుత్వ భూమిలో

## 70 సంవత్సరాలుగా సేద్యం చేసుకుంటున్న రైతులకు వెంటనే పట్టాలివ్వాలి




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్ : మహబూబాబాద్ జిల్లాదశాబ్దాలుగా మద్దివంచ రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించి ఇప్పటికైనా సాగులో వున్న రైతులకు పట్టా హక్కులు కల్పించాలిమహబూబాబాద్ కలెక్టరేట్ ముందు రైతుల ధర్నా....గార్ల మండలం మద్ది వంచ రెవెన్యూ పరిధిలో 116, 119 సర్వే నెంబర్లలో 900 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని 70 సంవత్సరాల పైగా గిరిజన, గిరిజనేతర పేద రైతులు అందులో సేద్యం చేసుకొని జీవిస్తున్నారని, అట్టి భూములకు వెంటనే పట్టాలు ఇవ్వాలని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య డిమాండ్ చేశారు. మద్దివంచ రెవెన్యూ గ్రామ పరిధిలోని రైతులు తాము దశాబ్దాలుగా సాగు చేసుకొంటున్న భూములకు పట్టాలివ్వాలని కోరుతూ ఈరోజు మహబూబాబాద్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈధర్నా నుద్దేశించి సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య మాట్లాడుతూ మద్దివంచలో సగానికి పైగా ప్రభుత్వ భూములే ఉన్నాయని, అనాదిగా పేద రైతులు ఆ భూములను సాగు చేసుకుంటున్నప్పటికీ ఇప్పటివరకు వారికి పట్టాలివ్వలేదని, ఇది ముమ్మాటికీ ప్రభుత్వాధికారుల వైపు నుండి జరిగిన వైఫల్యమేనని అన్నారు. 116, 119 సర్వే నెంబర్ల లోని భూములను సాగు చేసుకుంటున్న రైతులకు ఎలాంటి రుణ సౌకర్యాలు కానీ, రైతుబంధు, రైతు భరోసా లాంటి ప్రభుత్వ పథకాలు గాని అమలు కావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మాన్యువల్ పహణీల ద్వారా రైతులు బ్యాంకుల నుండి పంట రుణాలు తీసుకున్నారని ఇప్పుడు డిజిటలైజేషన్ అయిన తర్వాత పహణీ నకళ్ళు రాకపోవడంతో వారికి రుణమాఫీ కూడా జరగడం లేదని ఆయన అన్నారు.ప్రస్తుత రెవెన్యూ సదస్సులలో ఈభూముల పట్టాల కోసం రైతులు పెట్టుకొంటున్న అప్లికేషన్లను కూడా అధికారులు తీసుకోవటం లేదని అన్నారు.116,119 సర్వే నెంబర్లలో సాగులో వున్న గిరిజన, గిరిజనేతర పేద రైతులందరికీ పట్టాలివ్వాలని ఐలయ్య డిమాండ్ చేశారు.ప్రభుత్వాధికారులు స్పందించకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. అనంతరం ప్రతినిధి బృందం కలెక్టర్ కు విజ్ఞాపన పత్రం సమర్పించారు.ఈకార్యక్రమంలో పార్టీ గార్ల మండల కార్యదర్శి గుగులోత్ సక్రు,ఐఎఫ్టీయూ జిల్లా కార్యదర్శి శివ్వారపు శ్రీధర్,పీడియస్యూ జిల్లా కార్యదర్శి బోనగిరి మధు, మద్దివంచ మాజీ సర్పంచ్ కుసిని బాబూరావు, పార్టీ డివిజన్ నాయకులు గౌని భద్రయ్య, ఏఐకేఎంఎస్ నాయకులు ముండ్ల రంగారావు,గౌని మల్లేశ్,పెసా కమిటీ చైర్మన్ దారావత్ భావ్ సింగ్,రైతులు నల్లబెల్లి అప్పయ్య,గౌడి మంగయ్య, బాడిశ వెంకటేశ్వర్లు, మహ్మద్ అబ్రార్,పకీర్ మహ్మద్, చిటాకుల రాములు,బాడిశ జయమ్మ,నల్లబెల్లి చంద్రయ్య, దారవత్ రవి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహాలకు శంకుస్థాపన



మిడ్జిల్ జూన్ 13 :(లోకల్ గైడ్):మిడ్జిల్ మండలం మల్లాపూర్ గ్రామంలో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేశారు ఈ సందర్భంగా లబ్ధిదారుల నలుగురికి ఇండ్లకు సంబంధించిన ప్రొసీడింగులు పంపిణీ చేశారు సాంకేతిక కారణాల వల్ల 10 గృహాలకు సంబంధించిన ప్రొసీడింగులు రావాల్సి ఉందని నాయకులు తెలిపారు, ఈ కార్యక్రమం లో ఎంపీడీవో గీతాంజలి శ్రవణ్ కుమార్ శ్రీనివాసులు మిడ్జిల్ మాజీ సర్పంచ్ శారద వెంకటయ్య మాజీ ఎంపీటీసీ గౌస్ మల్లాపూర్ కాంగ్రెస్ అధ్యక్షులు సుకుమార్ రెడ్డి లింగం గౌడ్ కొప్పుల మధు మాజీ సర్పంచ్ అయ్యన్న గౌడ్ మాజీ సర్పంచ్ విష్ణువసు రెడ్డి టైలర్ బంగారి రవీందర్ రెడ్డి సైదులు శ్రీకాంత్ వెంకటయ్య వెంకటమ్మ మరియు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## వనపర్తి వెంకయ్య

## భౌతిక దేహాన్ని సందర్శించి నివాళులర్పించిన

### నలగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.( లోకల్ గైడ్).,తిప్పర్తి మండలం రాయన్న గూడెం లో మాజీ ఎంపీటీసీ వనపర్తి సైదులు తండ్రి వనపర్తి వెంకయ్య మరణించడంతో వారి భౌతిక దేహాన్ని నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి సందర్శించి నివాళులర్పించి.. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిప్పర్తి మండల పార్టీ అధ్యక్షులు పల్ రెడ్డి రవీందర్ రెడ్డి, నల్గొండ పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, కందుల లక్ష్మయ్య, వనపర్తి జ్యోతి,వనపర్తి నాగేశ్వరరావు, రాజుపేట మాజీ సర్పంచ్ పురుషోత్తం తదితరులు వెంటఉన్నారు.

## నేడే లోక్ అదాలత్, ను సద్వినియోగం చేసుకోవాలి.

హనుమకొండ జిల్లా ప్రతినిధి ( లోకల్ గైడ్ ):జాతీయ వ్యాప్తంగా నిర్వహించబోవుచున్న లోక్ అదాలత్ ను నేడు అనగా తేదీ:14.06.2025 శనివారం రోజున ఉదయం గం.10.10 ని.ల సమయంలో వరంగల్, హన్మకొండ జిల్లా కోర్టు ప్రాంగణంలో వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, వరంగల్- చైర్మన్స్ వి.బి.నిర్మలా గీతాంబ, పట్టాభి రామారావు ప్రారంభించుచున్నారు.ఈ జాతీయ లోక్ అదాలత్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కమీషనర్ ఆఫ్ పోలీస్ సన్ ప్రీత్ సింగ్, ఉమ్మడి వరంగల్ జిల్లాల కలెక్టర్లు, ఉభయ జిల్లాల న్యాయమూర్తులు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, వరంగల్, హనుమకొండ కార్యదర్శులు యం.సాయి కుమార్, క్షమాదేశ్ పాండే, వరంగల్, హనుమకొండ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, న్యాయవాదులు, వివిధ బ్యాంకు మేనేజర్లు తదితరులు పాల్గొనుచున్నారు.

## వియత్నాం విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్న గీతం అధ్యాపకుడు

### -రెండు వారాల వర్క్ షాప్ నిర్వహణ కోసం తరలి వెళ్తున్న-డాక్టర్ నిరంజన్..అప్పస్వామి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని సీఎస్ఈ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ నిరంజన్ అప్పస్వామి వియత్నాం విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీపై శిక్షణ ఇవ్వనున్నారు. హోచిమిన్ సిటీలోని వియెన్ డాంగ్ కళాశాల సైబర్ సెక్యూరిటీపై రెండు వారాల కార్యశాల నిర్వహించడానికి ఆయనను అధికారికంగా ఆహ్వానించింది. దీనిని 2025 జూన్ 16 నుండి జూలై 1, మధ్య నిర్వహించ నున్నారు. డాక్టర్ నిరంజన్ అంకితభావంతో కూడిన విద్యావేత్త, పరిశోధకుడు, సైబర్ సెక్యూరిటీ విద్య, అభ్యాసాన్ని అభివృద్ధి చేయడంలో బలమైన నిబద్ధత కలిగి ఉన్నారు. ఆన్ లైన్ సైబర్ దాడులకు వ్యతిరేకంగా వినియోగదారు ల రక్షణ కోసం ఆయన పరిశోధన చేశారు. దాదాపు 21 పాఠ్య పుస్తకాలతో పాటు సీ, సీం, జావా, పైథాన్, డేటా స్ట్రక్చర్స్, నెట్ వర్క్ సెక్యూరిటీ వంటి సంక్లిష్ట విషయాలను సరళీకరించి, అభ్యాసకులకు అందుబాటు లోకి తెచ్చారు. డాక్టర్ నిరంజన్ ఇప్పటివరకు 12 పరిశోధనా పత్రాలను (నాలుగు వెబ్ ఆఫ్ సైన్స్ లో, ఎనిమిది స్కోపస్ లో) ప్రచురించారు. మెషిన్ లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీ, అసాధారణ గుర్తింపు (అనామలీ డిటెక్షన్), గోప్యతను (ఫిషింగ్) దొంగిలించకుండా నివారించడం, సురక్షిత పంపిణీ (సెక్యూర్ కీ డిస్ట్రిబ్యూషన్) వంటివాటిలో ఆయన నైపుణ్యం సాధించారు. డాక్టర్ నిరంజన్ కు విద్య పట్ల ఉన్న అంకితభావం తరగతి గదిని దాటి విస్తరించి, 'ప్రోగ్రామింగ్ విత్ నిరంజన్' పేరిట యూట్యూబ్ ఛానెల్ ద్వారా పలువురికి నాణ్యమైన విద్యా విషయాలను అందిస్తున్నారు. సాంకేతిక సమాజంపై ఆయన గణనీయమైన ప్రభావాన్ని గుర్తించి, ఆయన చేసిన కృషికి గుర్తింపుగా ఐ ట్రిపుల్ ఈలో సీనియర్ సభ్యత్వంతో పాటు ఐఈటీఈ ఇండియా ఫెలోషిప్ ను కూడా ఇచ్చి సత్కరించారు. కోర్ జావా, ఫ్లట్టర్ ప్రోగ్రామింగ్, కృత్రిమ మేధస్సు (ఏఐ) వినియోగంపై డాక్టర్ నిరంజన్ అనేక అంతర్జాతీయ కార్యశాలలను నిర్వహించి, కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీలో జ్ఞాన అంతరాలను తగ్గించేందుకు యత్నించారు. వియత్నాంలో శిక్షణతో పాటు బోధించే అవకాశం అందుకున్న డాక్టర్ నిరంజన్ ను గీతం ఉన్నతాధికారులు అభినందించి, అంతర్జాతీయ విద్యా కార్యకలాపాలలో ఆయన విజయం కొనసాగాలని అభిలషించారు.

## హైరిస్క్ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించండ

## సీజనల్ వ్యాధుల నివారణ పై ప్రజలకు అవగాహన కలిగించండి

### జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ కె.వి స్వరాజ్యలక్ష్మి




లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా:, శుక్రవారం నాడు నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ లోని సమావేశ మందిరంలో క్షేత్ర సాయి సిబ్బందికి సీజనల్ వ్యాధుల నివారణ పై జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ కె.వి స్వరాజ్యలక్ష్మి అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా డి



ఎమ్ హెచ్ ఓ మాట్లాడుతూ క్షేత్రస్థాయి సిబ్బంది ఇంతకుముందు గత సంవత్సరం ఎక్కువగా డెంగ్యూ, మలేరియా, నీళ్ల విరోచనాలు, జ్వరాలు నమోదైన గ్రామ మరియు పట్టణ ప్రాంతాల్లో అంటు వ్యాధుల నివారణ పై ప్రత్యేక దృష్టి సారించాలని సిబ్బందికి సూచించారు. దోమ కాటు వ్యాధులైన డెంగ్యూ, మలేరియా , చికున్ గున్యా రాకుండా ప్రతి శుక్రవారం పొడి దినం(డ్రై డే) పాటించాలని, దోమలు ఇంట్లోకి ప్రవేశించకుండా కిటికీలకు తలుపులకు ఇనుప జాలీలను బిగించుకోవాలని, దోమతెరలు వాడాలని,ఇంటి ఆవరణలో , పరిసరాలలో నీరు నిలవకుండా చేసుకోవాలని, పాత టైర్లు, పనికిరాని ప్లాస్టిక్ మరియు గాజు సీసాలు, డిస్పోజబుల్ కప్పులు, కొబ్బరి చిప్పలు తమ ఇంటి ఆవరణలో లేకుండా చేసుకునే విధంగా ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని, మరియు అనుమానం ఉన్న వారి రక్త నమూనాలను టి-దయాగ్నొస్టిక్ హబ్ కు ప్రతినిత్యం పంపాలని తెలియజేశారు. కలుషితమైన నీరు ఆహారం ద్వారా వ్యాపించే టైఫాయిడ్, దయేరియా తదితర వ్యాధులపై ప్రజలను అప్రమత్తం చేయాలని , ముఖ్యంగా పరిశుభ్రమైన త్రాగునీరు, చేతుల పరిశుభ్రత , పరిసరాల పారిశుధ్యం గురించి ఏ ఎన్ ఎం లు, ఆశా కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కలిగించాలని తెలియజేశారు. గాలి ద్వారా వ్యాపించే స్వైన్ ఫ్లూ, కోవిడ్- 19 నివారణ గురించి ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. జూన్ 16వ నుండి జులై 31 వ తారీకు వరకు నిర్వహించబోతున్న "నీళ్ల విరేచనాలను ఆపండి" కార్యక్రమంలో ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలుఐదు సంవత్సరాల లోపు చిన్నారుల ఇంటికి వెళ్లి ముందస్తు జాగ్రత్తగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేయాలని, డయేరియా కలిగిన పిల్లలకు జింక్ మాత్రలు, ఓ ఆర్ ఎస్ పాకెట్లు ఇవ్వాలని క్షేత్రస్థాయి సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ డివిజన్ ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకట దాస్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ ప్రదీప్, ఎపిడెమియాలజిస్ట్ ప్రవల్లిక, ఎ.ఎం. ఒ ఆర్. శ్రీనివాసులు, డిపిఓ రేనయ్య, ఏపీవో విజయ్ కుమార్ ,రాజేష్ వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఎం ఎల్ హెచ్ పి లు, పర్యవేక్షణ సిబ్బంది, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు

## విదేశీ పర్యటన ముగించుకుని నేడు స్వదేశానికి తిరిగి వచ్చిన

### -శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్..రవి కుమార్ యాదవ్

శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మసీద్ బాండ బిజెపి కార్యాలయంలో హాఫీజ్ పేట్ డివిజన్ కంటెస్టడ్ కార్పొరేటర్ బోయిని అనూష మహేష్ యాదవ్ వారికి స్వాగతం పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు బి.మహేష్ యాదవ్, రాజేష్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## తిప్పర్తి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.





నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్: తిప్పర్తి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని,సాధారణ ప్రసవాలను పెంచాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. అలాగే శిశు మరణాల సంభవించకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని , ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజలకు ఎప్పటికప్పుడు వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.శుక్రవారం ఆమె తిప్పర్తి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏఎన్ సి రిజిస్టర్, ఓ పి రిజిస్టర్, హై రిస్క్ రిజిస్టర్ లను పరిశీలించారు . కాగా పి హెచ్ సి లో శుక్రవారం వరకు 40 ఎఎన్ సి లు అయినట్టు పీహెచ్ సి వైద్యాధికారి ఏం ప్రదీప్ బాబు జిల్లా కలెక్టర్ కు వివరించారు. సాధారణ ప్రసవాలపై జిల్లా కలెక్టర్ వివరాలు తెలుసుకున్న సందర్భంలో పీహెచ్ సిలో గతనెల ఒక డెలివరీ చేయడం జరిగిందని డాక్టర్ తెలపగా, ప్రసవాల సంఖ్య పెంచాలని, సాధారణ ప్రసవాలు చేయాలని అన్నారు .శిశు మరణాలు సంభవించ కుండా ముందుగానే తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. నూతనంగా మనం చేపట్టిన ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రం సమావేశం మందిరం నిర్మాణ పనులపై జిల్లా కలెక్టర్ ఆరా తీయగా, మీటింగ్ హాల్ నిర్మాణం పూర్తయి ప్రారంభానికి సిద్ధంగా ఉందని వైద్యాధికారి జిల్లా కలెక్టర్ కు తెలిపారు. ఆసుపత్రి సేవల పట్ల ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. మరో వైద్యాధికారి డాక్టర్ మమత, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు .అనంతరం జిల్లా కలెక్టర్ తిప్పర్తికి నూతనంగా మంజూరైన జూనియర్ కళాశాల నిర్మాణానికై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్థలాన్ని పరిశీలించారు .

## గర్భిణీ స్త్రీలకు మంచి పౌష్టికాహారం అంగన్వాడి సెంటర్లతోనే సాధ్యం

### -జిన్నారం మాజీ ఎంపీపీ..రవీందర్ గౌడ్




పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): గర్భిణీ స్త్రీలకు మంచి పౌష్టికాహారం అందిచడం అంగన్వాడి సెంటర్లతోనే సాధ్యంమవు తుందని జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ అన్నారు. గడ్డపోతారం మున్సిపాల్ పరిధిలోని వావిలాల గ్రామంలో అంగన్వాడి సెంటర్ లో మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ గర్భిణీ మహిళలకు పౌష్టికాహారం అందచేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ..ప్రతి గ్రామాలలో అంగన్వాడి సెంటర్లలో గర్భిణీ మహిళలకు మంచి పౌష్టిక ఆహారం అందిస్తున్నారని మహిళలందరూ అంగన్వాడి సెంటర్ లలో అందించే పౌష్టికాహారం తీసుకోవాలని తెలిపారు. గర్భిణీ మహిళలకు పుట్టబోయే పిల్లలకు దోహదపడుతుంద ని. పుట్టబోయే పిల్లలకు కావలసిన పోషక పదార్థాలు కలిగి ఉంటాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్, మాజీ వార్డ్ నెంబర్లు, యువజన సంఘాల నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## అద్వాన వాణిజ్య పంటలను సాగు చేయాలి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) రైతులు వ్యవసాయం ద్వారా మంచి లాభాలు సంపాదించేందుకు ఎప్పుడూ పండించే సాధారణ పంటలు కాకుండా, ఉద్యాన, వాణిజ్య పంటలను సాగు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. ఈ పంటల వల్ల అధిక దిగుబడి, ఆదాయం వస్తుందని అన్నారు.ముఖ్యంగా ఇటీవలి కాలంలో పలువురు రైతులు వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేస్తూ మంచి లాభాలను పొందుతున్నారని, నల్గొండ జిల్లాలో విభిన్న పంటలను పండించి అధిక ఆదాయం



ఆర్జిస్తున్న రైతుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుండడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా, తిప్పర్తి మండలం,అంతాయ గూడెం లో రైతు కమలాకర్ రెడ్డి సాగు చేస్తున్న "అంజీర"తోటను పరిశీలించారు. అంజీర ఎన్ని ఎకరాలలో సాగు చేస్తున్నారని? పండిన పంటను ఎక్కడ అమ్ముతున్నారని? మార్కెట్ ఉందా? నీటి సౌకర్యం ఉందా? ఫామ్ పాండు ఏమైనా నిర్మించుకున్నారా ? బ్రాండింగ్ ,మార్కెటింగ్ ,తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. తొమ్మిది ఎకరాలలో అంజీర సాగు చేశామని, ప్రస్తుతం ఇది మొదటి పంట అని, 15 నెలలు అవుతున్నదని, ఈ జనవరి నుండి దిగుబడి మొదలయిందని, ఒక ఎకరాకు రెండు లక్షల రూపాయల వరకు పెట్టుబడి పెట్టడం జరిగిందని, డ్రిప్ పద్ధతిలో నీళ్లు అందిస్తున్నామని, ప్రస్తుతం ఎకరాకు నాలుగు టన్నుల దిగుబడి వస్తున్నదని, సరాసరి ఎకరాకు లక్ష ఇరవై వేల రూపాయల లాభం వస్తున్నదని ,స్థానిక మార్కెట్ తోపాటు, చెన్నై, బెంగళూరు వంటి పట్టణాలకు పంపిస్తున్నామని, గతంలో వాటర్ మిలన్, బొప్పాయి,వంకాయ వంటి పంటలు పండించడం జరిగిందని, ఇప్పుడు వాటికి బదులుగా అంజీర తోటను పెంచుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంజీర కు బ్రాండింగ్ చేసేందుకు గల అవకాశాలను పరిశీలించాలని ,అలాగే మార్కెటింగ్ లో సహాయం చేసే అంశం, స్థానిక స్వయం సహాయక మహిళా సంఘాల సహకారంతో వీలైతే ఒక రైతు ఉత్పత్తి కేంద్రాన్ని స్థాపించి దాని ద్వారా మార్కెటింగ్ కు చర్యలు తీసుకోవాలని ,ప్యాకింగ్ హౌస్ కు ఆర్థిక సహాయం అందించే విషయం పరిశీలించాలని ఉద్యాన శాఖ అధికారి అనంతరెడ్డిని ఆదేశించారు. జిల్లాలో అంజీర తోపాటు, ఇతర ఉద్యాన పంటలు, పప్పుధాన్యాలు పండిస్తున్న రైతుల పంటలకు బ్రాండింగ్ కల్పించే విషయమై ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపించాలని, స్వయం సహాయక బృందాలతో అనుసంధానం చేసుకుని రైతులకు మంచి ధర వచ్చేలా, మార్కెటింగ్ లభించే విధంగా లేబులింగ్ చేసి పంపించేలా ఉన్న అవకాశాలు అన్నింటిని పరిశీలించాల్సిందిగా ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతు కమలాకర్ రెడ్డి సుగుణమ్మ దంపతులను శాలువాతో సన్మానించారు. వారు పండిస్తున్న అంజీర తోట బాగుందని, వీరిని చూసి ఇతర రైతులు కూడా ముందుకు రావాలని ఉద్యాన శాఖ ద్వారా డ్రిప్, మొక్కలకు సబ్సిడీపై ఆర్థిక సహాయం అందించేందుకు అవకాశాలు ఉన్నాయని ,వీటిని రైతులు సద్వినియోగం చేసుకొనిఉద్యాన, వాణిజ్య పంటల వైపు దృష్టి సారించాలని ,వీటి ద్వారా ఎక్కువ ఆదాయం పొందవచ్చునని తెలిపారు. జిల్లా ఉద్యానశాఖ అధికారి అనంత రెడ్డి,తహసిల్దార్ పరశురాం,ఇతర అధికారులు,తదితరులు ఉన్నారు.

## విదేశీ పర్యటన ముగించుకుని

## నేడు స్వదేశానికి తిరిగి వచ్చిన

### -శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్..రవి కుమార్ యాదవ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మసీద్ బాండ బిజెపి కార్యాలయంలో హాఫీజ్ పేట్ డివిజన్ కంటెస్టడ్ కార్పొరేటర్ బోయిని అనూష మహేష్ యాదవ్ వారికి స్వాగతం పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు బి.మహేష్ యాదవ్, రాజేష్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం



మోత్కూర్ లోకల్ గైడ్ : మున్సిపాలిటీ కేంద్రంలో వెంకటేశ్వర కాలనీలోని వెంకటేశ్వర స్వామి గోదాదేవి పద్మావతి అమ్మవార్ల దేవస్థానములో తృతీయ వార్షికోత్సవ బ్రంమోత్సవం సందర్భంగా అర్చకులు కారంపూరి నర్సింహా చార్యులు



,అరునా చార్యులు,మనసా వెంకట రమణ చార్యులు,పారునంది దక్షణ మూర్తి గార్లచే శాంతిపాఠం, ద్వారాపూజ,మూర్తికుంభ హారాధన హెూమం,నిత్య పూర్ణాహుతి,స్వామి వారి కళ్యాణముఅనంతరం మహా అన్న ప్రసాదం జరిగింది ఆలయ నిర్మాణ దాత ఎగుమటి రాంరెడ్డి అరుణ గార్లు యగశాలకు సుమారు 3 లక్షల రూపాయలు ప్రకటించారు ,స్థల దాత సూరం సోమిరెడ్డి రమాదేవి గార్లు ఆలయ అర్చకులు నివాస గృహంకై సుమారు 25 లక్షల వరకు కట్టిస్తాం అని హామీ ఇచ్చారు. వారిని ఆలయ కమిటీ. తరుపున ఘనంగా సన్మానించారు, ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ ముప్ప వెంకట్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి సోమా వెంకన్న,కోశాధికారి అమనగంటి వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ లు కొప్పుల కరుణాకర్ రెడ్డి,గుండా మల్లేష్,మొగుళ్ల సోమయ్య,గుండా బాలాజీ,మెట్టు మంగేష్, మద్రి జయశ్రీ,సోలిపురం శైలజ,ముప్ప తిరుమల్ రెడ్డి, కమిటీ సభ్యులు,భక్తులు అధిక స్ఖ్యలో స్వామివారి కల్యాణాన్ని వీక్షించారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# ప్రైవేట్ స్కూల్ నిబంధనలు పాటించని బస్సులపై చర్యలు తీసుకోవాలి

## నవ తెలంగాణ విద్యార్థి సంఘం. రాష్ట్ర కార్యదర్శి పల్లపు తులసి రామ్.



నిర్మల్ : లోకల్ గైడ్ :నిర్మల్ జిల్లా లోని తెలంగాణలో పాఠశాలలు పున,ప్రారంభమైన నేపథ్యంలో ప్రైవేట్ స్కూల్ బస్సులను సీజ్ చేయాలని నవ తెలంగాణ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి పల్లపు తులసీరామ్ కోరారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆర్ టి ఓ ఆఫీస్ జూనియర్ అసిస్టెంట్ హైమద్ కు వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు ఫిట్నెస్ లేని ప్రైవేట్ స్కూల్ బస్సులను షేర్ చేయాలని ఆర్టీవో ఆదికారులని కోరారు. ప్రైవేట్ బస్సులలో ఇన్సూరెన్స్ అండ్ ఫిట్నెస్ బస్సుల్లో ఫస్ట ఎయిడ్,కిట్, సానిటైజర్, డ్రైవర్ హెల్త్ సర్టిఫికెట్,అగ్ని ప్రమాద జాగ్రత్తలు ఉండాలని అన్నారు. లేని వారి పై చర్యలు తీసుకోవాలని. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా బస్సులు నడిపిస్తున్న ప్రైవేటు విద్యాసంస్థల యజమానులపై చర్యలు తీసుకోవాలని ఆయన హెచ్చరించారు. వెంటనే ప్రభుత్వం స్పందించి నిబంధనలకు విరుద్ధంగా వ్యవరిస్తున్న ప్రైవేటు విద్యాసంస్థల యజమానులపై చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు వీటివల్ల రాష్ట్ర మతంటా పాఠశాలలు. కళాశాలలు ప్రారంభమయ్యాని. తమ వాహనాలపై దృష్టి సారిస్తలేదన్నరు. పిల్లలు భవిష్యత్తును దృష్టిలో ఉంచాలని పేర్కొన్నారు వాహనాలు సక్రమంగా లేనియెడల వాటిని సీజ్ చేసి యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా కార్యదర్శి నిర్మల్ జిల్లా ఇన్చార్జి వేముల శ్రీనివాస్ నిర్మల్ పట్టణ అధ్యక్షులు రాజు పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన నూతన కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి...

## స్వాగతం పలికిన అదనపు కలెక్టర్లు, అధికారులు..



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) జూన్ 13 : నిజామాబాద్ జిల్లా కలెక్టర్ గా టి.వినయ్ కృష్ణారెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సాయంత్రం 4.45 గంటల సమయంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వద్దకు చేరుకున్న జిల్లా పాలనాధికారికి అదనపు కలెక్టర్లు సాదరంగా స్వాగతం పలికారు. నేరుగా తన చాంబర్ కు చేరుకున్న కలెక్టర్ అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం అదనపు కలెక్టర్లు



అంకిత్, కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో తదితరులతో భేటీ అయ్యి జిల్లా స్థితిగతులు, స్థానిక పరిస్థితుల గురించి వారితో చర్చించారు. అంతకుముందు కొత్త కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా పాలనాధికారిని ఆయన ఛాంబర్ లో వివిధ శాఖల అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి పరిచయం చేసుకున్నారు. అదనపు కలెక్టర్లతో పాటు ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు కలెక్టర్ కు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు.

# క్షౌర వృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలి.

## జూన్ 17న చలో ఇందిర పార్కు.



మోత్కూరు లోకల్ గైడ్: మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో తెలంగాణ క్షౌరవృతిదారుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా క్షౌరవృతిదారులకు ప్రభుత్వం ఉచిత కరెంటు పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని , ఎల్టి 2 కేటగిరీ నుండి ఎల్టి 4 కేటగిరిగా మార్చాలని కోరుతూ కోరుతూ ఈ నెల జూన్ 17న ఇంద్ర పార్క్ ముందు జరిగే ధర్నాలో క్షౌరవృత్తిదారులందరూ పాల్గొని జయప్రదం చేయాలని జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల బిక్షం అన్నారు. మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా లో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తిదారులకు (సెలూన్ షాపులకు ) 200 యూనిట్లు ఉచితంగా అందించిన గత ప్రభుత్వం ఈ ప్రభుత్వంలో ఇప్పటివరకు పెండింగ్ లో బిల్లులు చెల్లించకుండా కరెంట్ అధికారులు వృత్తిదారులను వేధిస్తున్నారని తక్షణమే ప్రభుత్వం స్పందించి నిధులు విడుదల చేసి బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. వృత్తిదారులకు ప్రభుత్వమే ప్రత్యేక రక్షణ చట్టం చేయాలని, 50 సంవత్సరాలు నిన్న క్షౌర వృత్తి దారులకు వృద్ధాప్య పింఛను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేతి వృత్తి దారుల సంఘం మండల అధ్యక్షులు అన్నదాత రామలింగం, మండల కోశాధికారి అన్నదాసు విద్యాసాగర్, అన్నం దాసు లింగం, అన్నదాసు మత్స్యగిరి, సురేష్, వెంకటేష్ ,గణేష్, నరేష్, స్వామి, మల్లేష్, మణికంఠ, రాములు, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి...



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: (లోకల్ గైడ్)రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డికి కంటేశ్వర్ బైపాస్ రోడ్ లో గల ఎమ్మెల్యే కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నర్సరీ నుంచి ఇంటర్ వరకు ప్రైవేట్ విద్యా సంస్థలు లక్షలాది రూపాయలు ఫీజులు పెట్టి విద్యార్థుల నుంచి ముక్కు పిండి వసూలు చేస్తున్నారన్నారు..బుక్స్ యూనిఫామ్, షూ, ల్యాబ్,ఈవెంట్స్, సైన్స్ ఫెయిర్ రకరకాల పేర్లతో ఫీజుల దోపిడీ చేస్తున్నారన్నారు..వీటిని నియంత్రించడానికి ఫీజుల నియంత్రణ చట్టం రాష్ట్ర ప్రభుత్వం తీసుకురావాలన్నారు.. వచ్చే అసెంబ్లీ సమావేశాలలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొని ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలన్నారు..ఫీజుల నియంత్రణపై అధ్యయనం చేసిన తెలంగాణ విద్యా కమిషన్ "తెలంగాణ ప్రైవేట్ అండ్ ఎయిడెడ్ స్కూలు రెగ్యులేటరీ అండ్ మానిటరింగ్ కమిషన్ ముసాయిదా బిల్లు 2025 " పేరిట జనవరి 24 రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక ఇచ్చిందని గుర్తు చేశారు .అదేవిధంగా పేద విద్యార్థులు చదువుకునే ఇంటర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఈ విద్యా సంవత్సరం నుంచి అమలు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే డిమాండ్స్ ను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ జిల్లా నాయకులు మనోజ్ , నగర నాయకులు సాయికిరణ్,రాజు,చరణ్ తేజ,రెడ్డి,వంశీ, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యాన వాణిజ్య పంటలను సాగు చేయాలి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.





నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) రైతులు వ్యవసాయం ద్వారా మంచి లాభాలు సంపాదించేందుకు ఎప్పుడూ పండించే సాధారణ పంటలు కాకుండా, ఉద్యాన, వాణిజ్య పంటలను సాగు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. ఈ పంటల వల్ల అధిక దిగుబడి, ఆదాయం వస్తుందని అన్నారు. ముఖ్యంగా ఇటీవలి కాలంలో పలువురు రైతులు వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేస్తూ మంచి లాభాలను పొందుతున్నారని, నల్గొండ జిల్లాలో విభిన్న పంటలను పండించి అధిక ఆదాయం ఆర్జిస్తున్న రైతుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుండడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా, తిప్పర్తి మండలం,అంతాయ గూడెం లో రైతు కమలాకర్ రెడ్డి సాగు చేస్తున్న "అంజీర"తోటను పరిశీలించారు. అంజీర ఎన్ని ఎకరాలలో సాగు చేస్తున్నారని? పండిన పంటను ఎక్కడ అమ్ముతున్నారని? మార్కెట్ ఉందా? నీటి సౌకర్యం ఉందా? ఫామ్ పాండు ఏమైనా నిర్మించుకున్నారా ? బ్రాండింగ్ ,మార్కెటింగ్ ,తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. తొమ్మిది ఎకరాలలో అంజీర సాగు చేశామని, ప్రస్తుతం ఇది మొదటి పంట అని, 15 నెలలు అవుతున్నదని, ఈ జనవరి నుండి దిగుబడి మొదలయిందని, ఒక ఎకరాకు రెండు లక్షల రూపాయల వరకు పెట్టుబడి పెట్టడం జరిగిందని, డ్రిప్ పద్ధతిలో నీళ్లు అందిస్తున్నామని, ప్రస్తుతం ఎకరాకు నాలుగు టన్నుల దిగుబడి వస్తున్నదని, సరాసరి ఎకరాకు లక్ష ఇరవై వేల రూపాయల లాభం వస్తున్నదని ,స్థానిక మార్కెట్ తోపాటు, చెన్నై, బెంగళూరు వంటి పట్టణాలకు పంపిస్తున్నామని, గతంలో వాటర్ మిలన్, బొప్పాయి,వంకాయ వంటి పంటలు పండించడం జరిగిందని, ఇప్పుడు వాటికి బదులుగా అంజీర తోటను పెంచుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంజీర కు బ్రాండింగ్ చేసేందుకు గల అవకాశాలను పరిశీలించాలని ,అలాగే మార్కెటింగ్ లో సహాయం చేసే అంశం, స్థానిక స్వయం సహాయక మహిళా సంఘాల సహకారంతో వీలైతే ఒక రైతు ఉత్పత్తి కేంద్రాన్ని స్థాపించి దాని ద్వారా మార్కెటింగ్ కు చర్యలు తీసుకోవాలని ,ప్యాకింగ్ హౌస్ కు ఆర్థిక సహాయం అందించే విషయం పరిశీలించాలని ఉద్యాన శాఖ అధికారి అనంతరెడ్డిని ఆదేశించారు. జిల్లాలో అంజీర తోపాటు, ఇతర ఉద్యాన పంటలు, పప్పుధాన్యాలు పండిస్తున్న రైతుల పంటలకు బ్రాండింగ్ కల్పించే విషయమై ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపించాలని, స్వయం సహాయక బృందాలతో అనుసంధానం చేసుకుని రైతులకు మంచి ధర వచ్చేలా, మార్కెటింగ్ లభించే విధంగా లేబులింగ్ చేసి పంపించేలా ఉన్న అవకాశాలు అన్నింటిని పరిశీలించాల్సిందిగా ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతు కమలాకర్ రెడ్డి సుగుణమ్మ దంపతులను శాలువాతో సన్మానించారు. వారు పండిస్తున్న అంజీర తోట బాగుందని, వీరిని చూసి ఇతర రైతులు కూడా ముందుకు రావాలని ఉద్యాన శాఖ ద్వారా డ్రిప్, మొక్కలకు సబ్సిడీపై ఆర్థిక సహాయం అందించేందుకు అవకాశాలు ఉన్నాయని ,వీటిని రైతులు సద్వినియోగం చేసుకొనిఉద్యాన, వాణిజ్య పంటల వైపు దృష్టి సారించాలని ,వీటి ద్వారా ఎక్కువ ఆదాయం పొందవచ్చునని తెలిపారు. జిల్లా ఉద్యానశాఖ అధికారి అనంత రెడ్డి,తహసిల్దార్ పరశురాం,ఇతర అధికారులు,తదితరులు ఉన్నారు. ఉద్యాన వాణిజ్య పంటలను సాగు చేయాలి

# చందానగర్ రైల్వే అండర్పాస్ లో వర్షపు నీరుతో

## -ఇబ్బందులు పడుచున్న ప్రజలు, పత్తా లేని ప్రజాప్రతినిధులు

## -బిఆర్ఎస్ నాయకుడు..రవి యాదవ్





శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): రాత్రి కురిసిన వర్షానికి పాపి రెడ్డి కాలనీ రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి లోకి నీళ్లు రావడంతో తక్షణమే చర్యలు తీసుకున్న బిఆర్ఎస్ నాయకులు మారబోయిన రవి యాదవ్ అక్కడ ఉన్న మోటర్ నీటిలో మునిగిపోవడంతో కొత్త మోటర్ రెంటుకు తీసుకువచ్చి పగలు, రాత్రి నీళ్లను పైకి ఎత్తిపోయడం జరిగింది అని అన్నారు. ఈ సందర్భంగా రవి యాదవ్ మాట్లాడుతూ..అకాల వర్షల వలన ప్రజలకు ఇబ్బందులు వస్తె పత్తాలేని ప్రజాప్రతినిధు లు, అధికారులు, స్పందించడం లేదు ఇప్పుడు అయిన వెంటనే స్పందించి రాబోవు రోజులలో శాశ్వతంగా రైల్వే అండర్పాస్ లో నీరు చేరకుండా పరిష్కారం చేయాలని అధికారులను కోరారు.

# మంచిర్యాల అభివృద్ధే కాంగ్రెస్ ఎజెండా...

## ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు.

## రోడ్డు వెడల్పు పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ప్రేం సాగర్ రావు.



మంచిర్యాల ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల పట్టణ నియోజకవర్గ అభివృద్ధికి చేపట్టిన పనుల నిర్మాణాలు సాధ్యమైనంతగా త్వరితగతిన పూర్తి చేసేందుకు అధికారులు పట్టణ ప్రజల సహకారంతో కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేం సాగర్ రావు తెలిపారు. శుక్రవారం విశ్వనాథ ఆలయ ప్రాంగణంలో షాపింగ్ కాంప్లెక్స్ లను కూల్చివేసే కార్యక్రమాలను ఎమ్మెల్యే,అధికారులు స్థానిక నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు గురువారం ప్రారంభించిన ఆలయ ప్రాంగణంలోని షాపింగ్ కాంప్లెక్స్ ను రెండు మూడు రోజుల్లో పూర్తి చేయడం జరుగుతుందని,అంతేకాకుండా ఆలయాల అంతర్భాగంలో కూడా ఆగమ శాస్త్ర పండితుల సలహాలతో మెరుగుపరిచేందుకు కృషి చేస్తామని అన్నారు. అదేవిధంగా పట్టణంలోని రోడ్డు వెడల్పు కార్యక్రమాలు,ఐటీ పార్కు నిర్మాణ పనులను,లక్ష్మీ టాకీస్ నుండి రంగపేట వరకు వెళ్లే ఫోర్ లైన్ రోడ్డు నిర్మాణాలు,పట్టణంలో మాతా శిశు ఆసుపత్రి పనులు ఇదివరకే చేపట్టడం జరిగిందని,మరో ఐదు ఆరు నెలల్లో అభివృద్ధి పనులన్నీ పూర్తి చేయడం జరుగుతుందన్నారు. మంచిర్యాలను అన్ని విధాల అభివృద్ధి చేయడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో ఖమ్మంను ఆదర్శంగా తీర్చిదిద్దుతా...

## రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు

**నాట్ల కంటే ముందే రైతుల బ్యాంకు ఖాతాలో రైతు భరోసా జమ**

**గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే మనకు రోగాలు రావు**

**రఘునాథపాలెం మండలంలో పర్యటించి రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి తుమ్మల**





లోకల్ గైడ్ :ఖమ్మం:అభివృద్ధి పనుల్లో ఆదర్శంగా ఖమ్మంను తీర్చిదిద్దుతామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం మంత్రివర్యులు రఘునాథపాలెం మండలంలో పర్యటించి రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. రేగులచలక గ్రామం ఎస్సీ కాలనీలో 20 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన, రేగులచలకలో 22 లక్షల 50 వేలతో నిర్మించిన అంతర్గత రోడ్లను ప్రారంభోత్సవం చేసారు. కోయచలక గ్రామం ఎస్సీ కాలనీలో 20 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులకు, కోయచలక నుండి కామాంచికల్ వరకు 2 కోట్ల 50 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన, కోయచలకలో 16 లక్షలతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లను ప్రారంభోత్సవం చేసారు. కోయచలక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తూ ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతున్నదని అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం అందరూ ప్రశాంతంగా, కలిసి మెలిసి పని చేసుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో గత పాలకులు ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ అదనంగా వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజా పాలనకు ప్రకృతి కూడా సహకరిస్తుందని, సమృద్ధిగా వర్షాలు పడుతున్నాయని రైతులు నాట్లు వేసేందుకు సిద్ధమయ్యారని, నాట్ల కంటే ముందే రైతుల బ్యాంకు ఖాతాలో రైతు భరోసా నిధులు జమ చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామాలలో రోడ్లు ఇరుగ్గా ఉన్నాయని, భవిష్యత్తులో ప్రజలకు ఇబ్బందులు వస్తాయని, గ్రామస్తులు చర్చించుకుని రోడ్డు విస్తరణ పనులు చేసేందుకు సహకరించాలని, ప్రజలు ఒప్పుకుంటే డబుల్ రోడ్డు వేస్తామని అన్నారు. మన గ్రామాలను పరిశుభ్రంగా పెట్టుకుంటే రోగాలు రావని, మన డబ్బులు మన చేతిలో ఉంటాయని, పిల్లలను ఉన్నత చదువులు చదివించుకొని సుఖంగా ఉండవచ్చని అన్నారు. అపరిశుభ్రత వల్ల కుటుంబాలు నాశనం అవుతాయని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసిన తర్వాత వాటి నిర్వహణ కూడా పకడ్బందీగా జరగాలని అన్నారు. రాష్ట్రంలో ఖమ్మం జిల్లాకు మంచి పేరు ఉందని, అభివృద్ధి పనుల కోసం ముఖ్యమంత్రిని ఒప్పించి మరో వంద కోట్లు తీసుకుని వచ్చిన వాటిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే అభివృద్ధి పనులను సమాంతరంగా చేపడుతున్నామని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు మాట్లాడుతూ గత ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు అదనంగా ఆర్టిసి బస్సుల్లో మహిళలకు ప్రయాణం, సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ కార్యక్రమాల అమలుతో పాటు అభివృద్ధి పనుల్లో రాష్ట్రంలోని మిగిలిన నియోజకవర్గాల కంటే మెరుగ్గా ఖమ్మంను మంత్రి అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. రైతులకు మంత్రి అన్ని రకాలుగా అండగా ఉంటూ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని, రఘునాథపాలెం మండలంలో మంచుకొండ ఎత్తిపోతల పథకం నిర్మించి చెరువులలో నీళ్లు నింపడం జరిగిందని అన్నారు. ఖమ్మం నగరంలో వైద్య కళాశాల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. అనంతరం మంత్రి, లబ్ధిదారులకు రేషన్ కార్డులను, కోయచలక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, స్కూల్ యూనిఫాంలను అందజేశారు. చిన్నపిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డి.సి.సి.బి. చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి డి. పుల్లయ్య, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అద్భుతంగా ఆర్థోపెడిక్ వైద్యం అందించిన మలక్ పేట యశోద హాస్పిటల్..

- హైదరాబాద్ మలక్ పేట యశోదా ఆసుపత్రిలో ఒకేసారి రెండు మోకాలి చిప్పల మార్పిడి శస్త్రచికిత్స




లోకల్ గైడ్: ఖమ్మం: హైదరాబాద్ మలక్ పేటలోని యశోదా ఆసుపత్రి అధునాతనమైన ఆర్థోపెడిక్ వైద్య సేవల్లో మరో కీలక ఘట్టానికి నాందీ పలికింది . ఖమ్మం జిల్లాలోని ఎన్కూరు మండలం తిమ్మారావుపేట గ్రామానికి చెందిన తుమ్మ నాగమణి కొన్ని సంవత్సరాలుగా తీవ్రమైన ఆస్టియో ఆర్థరైటిస్ (ఓ ఏ) రుమటాయిడ్ ఆర్థరైటిస్ (ఆర్ ఏ) లతో బాధపడుతోంది . చాలాకాలంగా ఆమెకు అడుగు తీసి అడుగు వేయడం కూడా కష్టతరమైపోయింది . కనీసం తన పనులు తాను చేసుకోలేని స్థితికి రోగి చేరుకుంది . నిపుణులైన హైదరాబాద్ మలక్ పేట , యశోదా ఆసుపత్రి వైద్యబృందం ఆమెకు రెండు మోకాళ్లకూ ఒకేసారి మోకాలి చిప్పల మార్పిడి శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించి ఓ సరికొత్త జీవితాన్ని ప్రసాదించింది . తుమ్మ నాగమణి తీవ్రమైన మోకాలి నొప్పి , నడవడంలో తీవ్రస్థాయి ఇబ్బందులు , మోకాళ్ల జాయింట్లు పూర్తిగా దెబ్బతిన్న స్థితిలో హైదరాబాద్ మలక్ పేటలోని యశోదా ఆసుపత్రిలో చేరారు . వీటివల్ల ఆమె పూర్తిగా మంచానికే అంకితమైన పరిస్థితి . విస్తృతమైన వైద్య పరీక్షలు , క్లినికల్ మూల్యాంకనం , మరియు రేడియాలజికల్ పరిశీలనల అనంతరం , ఆమెకు ఎండ్–స్టేజ్ ఆస్టియోఆర్థరైటిస్ ఉందని వైద్యులు నిర్ధారించారు . దీనికి తోడు ఆస్టియోపోరోసిస్ , అంతకు ముందు చేసిన కుడి మోకాలిచిప్ప మార్పిడి (టి కే ఆర్) ఆమె పరిస్థితిని మరింత దిగజార్చాయి . హైదరాబాద్ మలక్ పేట్ , యశోదా ఆసుపత్రి ఆర్థోపెడిక్ బృందం , సీనియర్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కృష్ణ సుబ్రమణ్యం నాయకత్వంలో జనవరి 25, 2025న రోగికి విజయవంతంగా ఎడమ మోకాలి సంపూర్ణ మార్పిడి శస్త్ర చికిత్స (టి కె ఆర్) చేసింది . అత్యాధునిక శస్త్రచికిత్సా పద్ధతులు , క్రమబద్ధమైన శస్త్రచికిత్స తర్వాతి చికిత్స (ఫిజియోథెరపీ) కారణంగా , తుమ్మ నాగమణి పరిస్థితి క్రమక్రమంగా మెరుగయ్యింది . ఆమె అతి తక్కువ సమయంలోనే తిరిగి చక్కగా నడవగలిగారు . కేవలం మూడు రోజుల్లో రోగి పూర్వ స్థితితో పోలిస్తే చాలా మెరుగైన కదలికలతో నడవగలిగే స్థాయికి చేరుకుని ఆసుపత్రినుండి డిశ్చార్జ్ అయ్యి పూర్తి స్వాతంత్ర్యంతో తన పనులు తాను చేసుకోగలిగే స్థితిలో ఇంటికి తిరిగి వెళ్లారు . హైదరాబాద్ మలక్ పేట యశోదా ఆసుపత్రిలో మాత్రమే కాక యశోదా అసుపత్రి అన్ని శాఖల్లోనూ అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని , నిపుణులైన యశోదా వైద్య బృందం ద్వారా అత్యంత క్లిష్టతరమైన జబ్బులు , వ్యాధులకు కూడా చికిత్స జరుగుతోందని డైరెక్టర్ గోరుకంటి పవన్ , యూనిట్ హెడ్ కె.శ్రీనివాసరెడ్డి , శ్రీనివాస్ చిదుర తెలిపారు . నిపుణులైన యశోదా ఆసుపత్రి వైద్య బృందం సాధిస్తున్నఅద్భుతమైన విజయాలకు , అందిస్తున్న అంతర్జాతీయ స్థాయి అత్యాధునికమైన వైద్య సేవలకు ఈ కేసు మరో చక్కటి ఉదాహరణ . హైదరాబాద్ మలక్ పేట యశోదా ఆసుపత్రిలో మాత్రమే కాక యశోదా అసుపత్రి అన్ని శాఖల్లోనూ అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని , నిపుణులైన యశోదా వైద్య బృందం ద్వారా అత్యంత క్లిష్టతరమైన జబ్బులు , వ్యాధులకు కూడా చికిత్స జరుగుతోందని మలక్ పేట యశోదా హాస్పిటల్స్ డైరెక్టర్ గోరుకంటి పవన్ , యూనిట్ హెడ్ కె.శ్రీనివాసరెడ్డి , జనరల్ మేనేజర్ శ్రీనివాస్ చిదుర లు ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు .

## కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిన్న జరిగిన అహ్మదాబాద్ విమాన ప్రమాద మృతులకు శ్రద్ధాంజలి



మహబూబాబాద్ జిల్లా (లోకల్ గైడ్):మహబూబాబాద్ కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిన్న జరిగిన అహ్మదాబాద్ విమాన ప్రమాద మృతులకు శ్రద్ధాంజలి ఘటించి, రెండు నిమిషాలు మౌనం పాటించి వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరడం జరిగింది. అదేవిధంగా ప్రభుత్వం మరియు ఎయిర్ ఇండియా వారు మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలని కోరడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నామిరెడ్డి వెంకటరెడ్డి, కార్యదర్శి పట్టాభి లక్ష్మయ్య, ముఖ్య సలహాదారులు మైసా శ్రీనివాస్, పెద్ది వెంకన్న, హట్యా నాయక్, పొక్కుల సదానందం, బుర్ల ప్రభాకర్, మేడ వెంకట్, జిలకర శ్రీహరి, ఓలం విద్యాసాగర్, కొడం శ్రీనివాస్, నరసింహారావు, జరుపుల వీరన్న, హేమంత్ రెడ్డి, బద్రు, శ్రీనివాస్ రెడ్డి, సంద వెంకన్న, పొక్కుల , పరమాత్మ చారి, నేతుల వెంకన్న, దేవ్ సింగ్, వెంకటేశ్వర్లు,రాజు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు...

ఎమ్మెల్యే డా మురళి నాయక్

మహబూబాబాద్ నియోజక వర్గానికి 150 కోట్ల రూపాయల నిధులు మంజూరు



మహబూబాబాద్ జిల్లా (లోకల్ గైడ్):మహబూబాబాద్ నియోజక వర్గం లో నూతనంగా ఏర్పడిన కేసముద్రం మున్సిపాలిటీ మరియు ,మహబూబాబాద్ మున్సిపాలిటీలకు అభివృద్ధికి కొన్ని నిధులు కావాలని ముఖ్యమంత్రి ని ,మరియు ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి నీ మన మహబూబాబాద్ ఎమ్మెల్యే డా"భూక్యా మురళి నాయక్ అడిగగా వెంటనే కేసముద్రం మున్సిపాలిటీకి 100 కోట్ల రూపాయలు,మహబూబాబాద్ మున్సిపాలిటీకి 50 కోట్ల రూపాయలు మంజూరు చేసిన మన ప్రియతమా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి కి శాలువా కప్పి వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన మహబూబాబాద్ శాసన సభ్యులు డా"భూక్యా మురళి నాయక్ అంతేకాకుండా మహబూబాబాద్ చుట్టు ఔటర్ రింగ్ రోడ్డు కి కూడా ఎమ్మెల్యే అడగగా దానికి ముఖ్యమంత్రి మరియు వేం నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించి దానిని కూడా అతిత్వరలో అనుమతులు ఇస్తానని తెలియజేశారు...



# భూ భారతి చట్టం ద్వారా

## భూ సమస్యల పరిష్కారం... అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్ష, కార్యదర్శులకు, అధికారులకు భూ భారతి చట్టంపై అవగాహన కల్పించిన అదనపు కలెక్టర్





లోకల్ గైడ్ ఖమ్మం: ప్రభుత్వం రూపొందించిన నూతన భూ భారతి చట్టం ద్వారా ప్రజల భూ సమస్యల పరిష్కారానికి మార్గం లభిస్తుందని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం అదనపు కలెక్టర్, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు తో కలిసి కలెక్టరెట్ లోని సమావేశ మందిరంలో సహకార శాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్ష, కార్యదర్శులకు, కో ఆపరేటివ్ అధికారులకు భూ భారతి చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు భూ భారతి చట్టం తీసుకుని వచ్చారని, దీని ద్వారా భూ సమస్యలు సత్వర పరిష్కార మవుతాయనీ, భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్లపై ప్రజలకు అభ్యంతరం ఉంటే అప్పీల్ చేసుకునే అవకాశం భూ భారతి చట్టం కల్పించిందని, తహసిల్దార్ నుంచి సిసిఎల్ఏ వరకు అప్పీల్ చేసుకోవచ్చని, గతంలో కేవలం సివిల్ కోర్టుల ద్వారా మాత్రమే లభించే పరిష్కారం నేడు రెవెన్యూ వ్యవస్థ దగ్గర అందుబాటులో ఉంటుందని అన్నారు. వారసత్వం లేదా వీలునామా ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి హక్కుల రికార్డులో మ్యుటేషన్ చేస్తారని, తహసిల్దార్ నిర్ణీత వ్యవధి 30 రోజుల లోగా విచారణ జరిపి నిర్ణయం తీసుకుంటారని అన్నారు. పెండింగ్ సాదా బైనామా సమస్యల పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ భూభారతి చట్టంపై ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి గంగాధర్, డిసిసిబి సీఈఓ వెంకట ఆదిత్య, వరంగల్ తెలంగాణ కో ఆపరేటివ్ యూనియన్ వైస్ ప్రిన్సిపల్ రాజయ్య, కో ఆపరేటివ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కూరగాయల మార్కెట్ లో అక్రమంగా కేటాయించిన షెటర్ లు తొలిగించాలి...



మంచిర్యాల ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో నూతనంగా నిర్మించిన కూరగాయలు మార్కెట్ లో అనర్హులకు అక్రమంగా షటర్ లు కేటాయించారని పలువురు బాధితులు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మార్కెట్ లో షట్టర్ లు లాటరి పద్ధతి ద్వారా 25మందికి కెటాయిస్తామన్నారని,కాని కొంతమంది లాలుచి పడి,డబ్బులకు అమ్ముడుపోయి లాటరీ తీసే సమయములో అప్పటికప్పుడు కొంతమంది పేర్లు ఉన్న చిట్టిలను కమీషనర్ కు ఇచ్చి అప్పటికప్పుడు ఆ చిట్టిలలో ఉన్న పేర్లును ప్రకటించారని ఆరోపించారు. అయితే ఈ వ్యవహారమంత కలెక్టర్,బెల్లంపల్లి మున్సిపల్ అధికారుల సమక్షంలోనే జరగడం,ఈ విషయమై జిల్లా కలెక్టర్,ఆర్ డి ఓ,మున్సిపల్ కమిషనర్ లకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. నిజమైన లబ్దిదారులకు అన్యాయం జరిగిందని వారు తెలిపారు. అధికారులు తీసిన చిట్టిలపై ఉన్న పేర్లు గతంలో కూరగాయల వ్యాపారం చేసుకున్న వారు ఉన్నారా అని ప్రశ్నించారు. మార్కెట్ ప్రాంతంలో గతంలో అల్లం,వెల్లిపాయలు,చాపలు,కోళ్ళు,పాన్ టేలాలు నడుపుతు గత 40సంవత్సరాల నుండి వ్యాపారం నిర్వహించేవారు ఉండగా,అధికారులు కేటాయించిన షెటర్లలో వారు ఇక్కడ ఏ విధమైన వ్యాపారాలు చేసారని వారికి మార్కెట్లో షట్టర్లు కేటాయించారని ప్రశ్నించారు. కూరగాయల మార్కెట్ ను తీసివేసెట్టప్పుడు అర్హులైన వీరందరికి నూతనంగా నిర్మించే కూరగాయల మార్కేట్ భవనంలో షట్టర్లు కేటాయిస్తామని హామి ఇచ్చి,నిజమైన లబ్దిదారులకు షెటర్లు ఇవ్వకుండా అన్యాయం చేసారని తెలిపారు. నూతన షెటర్లును లాటరీ ద్వారా కేటాయింపు విషయంలో లాటరీ తీసే సమయంలో వెనక వైపు నుండి దొంగ చీటిలను కలెక్టర్ ఉన్న సమయంలోనే కూరగాయల వ్యాపారానికి సంభంధం లేని వారి పేర్లు డ్రా పద్ధతి ద్వారా వారికి అక్రమంగా దుకాణాలు కేటాయించేందుకు ఎవరు పాల్పడ్డారు వారి వ్యవహారానికి సంబంధించిన సాక్షాలు,ఫోటోలు,విడియోలు తమ వద్ద ఉన్నాయని, ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ అధికారులు స్పందించి మార్కెట్లో అక్రమంగా కేటాయించిన షెటర్ లను నిజమైన లబ్ధిదారులకు అందజేయాలని వారు డిమాండ్ చేశారు. షట్టర్ల కేటాయింపులో అక్రమాలకు పాల్పడిన సంబంధిత అధికారులను గుర్తించి వెంటనే సస్పెండ్ చేయాలని వారు కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి అఫ్జల్,మంచిర్యాల జిల్లా మీడియా కన్వీనర్ దేవసాని ఆనంద్,బాధితులు స్వామి,జె మనోహర్ ఎల్ల శ్రీనివాస్,మీర్జా ఖలీల్ బేగ్,ఎండి జలీల్,పడాల సుదర్శన్,ఎండి ఖలీల్ బేగ్,ఎండి నూర్ ఖాన్ తదితరులు ఉన్నారు.

## అనారోగ్యానికి గురైన కార్యకర్తను పరామర్శించిన ఎమ్మెల్యే కాటిపల్లి



కామరెడ్డి,లోకల్ గైడ్:క్కనూరు మండలం కాచాపూర్ గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు శివరాజు ఇటీవల అనారోగ్యానికి గురైన సంగతి తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి పరామర్శించిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి . అతని కుటుంబ సభ్యులకు బీజేపీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు .

## మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు...

మంత్రి వివేక్ శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు...



మంచిర్యాల ప్రతినిధి (లోకల్ గైడ్)తెలంగాణ రాష్ట్ర కార్మిక మైనింగ్ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన మంత్రి డాక్టర్ వివేక్ ను బెల్లంపల్లికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు శుక్రవారం హైదరాబాదులోని ఆయన నివాసంలో కలిసి శాలువాతో సత్కరించి,పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఓబీసీ స్టేట్ వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ యాదవ్,ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి శ్రీ జమ్మికుంట విజయ్,ఓబిసి జిల్లా కో చైర్మన్ బండి లక్ష్మణ్,ఐఎన్టియుసి బెల్లంపల్లి ఏరియా సెక్రటరీ సోకల శ్రీనివాస్, మాజీ ఎస్సీ సెల్ డిస్టిక్ సెక్రటరీ మొండి తదితరులు ఉన్నారు.

## యూత్ కరేజ్ అధ్యక్షుడు ఆదిల్ సల్మాన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన అతని మిత్ర బృందం



లోకల్ గైడ్– షాద్నగర్ :రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ యూత్ కరేజ్ అధ్యక్షుడు అదిల్ సల్మాన్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ సాల్వాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అఫ్సర్,శివ సాయి,వినయ్,క్రాంతి, భరత్,జస్వంత్, మహేష్, అహ్మద్, సాయి దీప్ తదితరులు పాల్గొన్నారు.

## నేడే రక్తదాన శిబిరం మరియు ఉత్తమ రక్తదాతల పురస్కారాల కార్యక్రమం

కామారెడ్డి ,లోకల్ గైడ్:కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) 12 వ వార్షికోత్సవం సందర్భంగా జూన్ 14 నుండి జూలై 6 వరకు రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు . జాతీయ అధ్యక్షుడు అశోక్ అగర్వాల్ సూచనల మేరకు దేశవ్యాప్తంగా లక్ష యూనిట్ల రక్తాన్ని సేకరించడం కోసం రాష్ట్రవ్యాప్తంగా రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని జాతీయ అడ్వైజరీ బోర్డ్ సభ్యులు గంజి రాజమౌళి గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు . జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా సహకారంతో తెలంగాణ సేవాదళ్ విభాగం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని , దానిలో భాగంగానే శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒకటి వరకు రక్తదాన శిబిరం కొనసాగుతుందని అన్నారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జూనియర్ మరియు యూత్ విభాగం ఆధ్వర్యంలో సంవత్సర కాలంలో మూడు సార్లు రక్తదానం చేసిన ఉత్తమ రక్తదాతలకు ప్రశంస పురస్కారాలను అందచేయనున్నట్లు తెలిపారు . రక్తదానం చేసిన రక్త దాతలకు ఆర్కే డిగ్రీ , పీజీ కళాశాలలో మధ్యాహ్నం ఒకటి గంటలకు నిర్వహించడం జరుగుతుందని ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి సిహెచ్ ఆర్ ఆర్ వరప్రసాద్,న్యాయ సేవాధికారిత సంస్థ కార్యదర్శి నాగరాణి,ప్రముఖ సమాజ సేవకులు గౌతమ్ లు రానున్నట్లు తెలిపారు .రక్తదానం చేయాలనుకునే వారు 9492874006 నంబర్ కి సంప్రదించాలని అన్నారు.

## అర్హులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ. మంజూరు పత్రాలు అందజేస్తున్న నాయకులు రత్నం ప్రదీప్.



మంచిర్యాల ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలోని కాసిపేట మండలంలోని గ్రామపంచాయతీలకు చెందిన పలువురు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్ శుక్రవారం మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మండలానికి 463ఇండ్లు మంజూరయ్యాయని,ఇటీవల పైలెట్ ప్రాజెక్టులో భాగంగా తీసుకున్న బుగ్గగూడెం గ్రామపంచాయతీకి 117ఇండ్లు ఎమ్మెల్యే కృషితో మంజూరు అయ్యాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తు ముందుకు వెళుతుందని అన్నారు. ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేల నేతృత్వంలో ఇల్లు లేని నిజమైన లబ్ధిదారులకు ఇందిర మైండ్లు అందజేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. గత పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పేదవాళ్లకు ఒక్క ఇల్లు కూడా ఇచ్చిన దాఖలాలు లేవని,కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు,నాయకులు పాల్గొన్నారు.

## మోదీ ప్రభుత్వం 11 ఏళ్ళ పూర్తిపై ఫోటో ఎగ్జిబిషన్

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి, (లోకల్ గైడ్) భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పాలన పూర్తి అవుతున్న సందర్భంగా బిజెపి జిల్లా కన్వీనర్ ఏలే చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గురువారం భువనగిరి పట్టణంలోని జగ్జీవన్ రావు విగ్రహం వద్ద 11 ఏళ్ల మోడీ పాలన చిత్రపట ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ సంఘటన ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారి జీ, మాజీ ఎమ్మెల్యే పి. ధర్మారావు, భరత్ ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా ఫోటో ఎగ్జిబిషన్ తో మోదీ ప్రభుత్వం అందిస్తున్న మంచి సేవలు,పథకాలు గురిచ్చి ప్రజలకు తెలుస్తాయన్నారు. పాకిస్తాన్ కవ్వింపు చర్యలతో దేశ ప్రజలను పొట్టన పెట్టుకుంటే ఆపరేషన్ సింధూర్ తో మహిళ మేజర్లతో తగిన బుద్ధి చెప్పడం దేశంలోని ప్రజలందరినీ ఒక తాటిపై తీసుకొస్తూ దేశాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని ,అలాగే ప్రపంచ స్థాయిలో భారతదేశానికంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు రావడం కేవలం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వల్లే సాధ్యమైందని అని అన్నారు. కుమ్మరి సంఘం నుండి మట్టితో తయారు చేసిన బాటిల్లు వారికి బహుకరించారు.అనంతరం శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్, జిల్లా కన్వీనర్ పట్నం కపిల్, పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, జిల్లా కో కన్వీనర్ ఉడుత భాస్కర్, గుంట్ల సత్యం, ప్రవీణ్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, పోతంశెట్టి రవీందర్, దాసరి మల్లేషం, చందుపట్ల వెంకటేశ్వర్లు, కనంటి ధనంజయ్, నర్ల నర్సింగ్ రావు, గూడూరు సూర్యనారాయణ రెడ్డి, పడల శ్రీనివాస్, సిఎన్ రెడ్డి, పడమటి జగన్మోహన్ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, చందా మహేందర్ గుప్తా, మాయ దశరథ, కొల్లా భిక్షపతి, జాయినపల్లి శ్యామ్ సుందర్ రెడ్డి, పట్నం శ్రీనివాస్, పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, యాదిరెడ్డి, సుర్వి శ్రీనివాస్, కాదూరి అచ్చయ్య, వైజయింతి, పాదరాజు ఉమాశంకర్ రావు, మధురి, డిఎల్ ఎన్ గౌడ్, నీలం రమేష్, నల్లమాస వెంకటేశ్వర్లు, సుదర్శన్, కర్రె ప్రవీణ్, రవీందర్ రెడ్డి, సదానందం, సహేశ్, తడిసిన మల్లారెడ్డి, మట్ట ఆంజనేయులు, రత్నపురం శ్రీశైలం, ఎదుగని సంతోష్, ఆకుతోట, రామకృష్ణ, రాళ్లబండి కృష్ణచారి, యాట వెంకటేష్, కొలిచెలిమి మల్లేష్, తుమ్మల నగేష్, వాస నర్సింగ్, గాయపాక పృధ్వీ, మహమూద్, మంగు నరసింహారావు, నరేష్, మండల కన్వీనర్, కో కన్వీనర్లు పాల్గొన్నారు.

## 18 సంవత్సరాల లోపు బాలలను పనులలో పెట్టుకుంటే యాజమనులపై కేసులు : అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి, ( లోకల్ గైడ్)18 సంవత్సరాల లోపు బాలలను పనులలో పెట్టుకుంటే యాజమనులపై కేసులు నమోదు అవుతాయని జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. "ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లామహిళా శిశు, దివ్యాంగుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ, ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన దినోత్సవ ర్యాలీ జెండా ఊపి ప్రారంబించారు. బాలకార్మిక నిర్మూలన దినోత్సవానికి సంబంధించిన పోస్టర్స్, కరపత్రాలను విడుదల చేసి మాట్లడుతూ బాల కార్మిక చట్టాల గురుంచి, కర్మగారాలు ఫ్యాక్టరీ, హొటల్స్, కిరాణషాపులు, ఇటుక బట్టీలు,కోళ్ల ఫారాలలో 18 సంవత్సరాల లోపు బాలలను పనులలో పెట్టుకున్నట్లయితే యాజమనులపై కేసులు నమోదు అవుతాయని. ఒకవేళ పిల్లలను పనిలో పెట్టుకున్నట్లయితే 2 సంవత్సరాల జైలు శిక్ష 50 వేల రుపాయాల జరిమాన విధించడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రతి గ్రామాలలో, పట్టణాలలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనా చట్టాల గురించి అవగాహన కార్యక్రమాలు జరిపించాలన్నారు. అనంతరం జిల్లా సంక్షేమ అధికారి నరసింహ రావు ర్యాలీలో పాల్గొని షాపు యజమానులు బాల కార్మికులను పనిలో పెట్టుకోకూడదని కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ డిఓ నాగిరెడ్డి, డీఐఈఓ రమణీ , జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పాపిరెడ్డి, సిడీపిఓ శైలజ, ఏ ఎల్ ఓ మోయిజుద్దీన్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, సఖీ విభాగం, జిల్లా సంక్షేమ శాఖ, స్కోప్ ఎన్జిఓ , అంగన్వాడీ టీచర్లు, విద్యాశాఖ విద్యార్ధులు పాల్గొన్నారు.

## గ్రామాలలో మౌళిక వసతుల కలపన పై ప్రత్యేక దృష్టి ఎమ్మెల్యే

### ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజల అవసరాలను సకాలంలో సమకూరుస్తున్న ప్రజాప్రభుత్వం కాంగ్రెస్ప్రభుత్వమని,-వనపర్తి శాసనసభ్యులు తూడిమేఘారెడ్డి




వనపర్తి లోకల్ గైడ్,రాష్ట్ర ప్రభుత్వం విద్యా,క్రీడా రంగాలను బలోపేతం చేసేందుకు, గ్రామాలలో మౌళిక వసతుల కలపన పై ప్రత్యేక దృష్టి సారిస్తుందన్నారు.మునుపెన్నడూ లేనివిధంగా విద్యా కమిషన్ ను ఏర్పాటు చేసి,ప్రణాళికా బద్దంగా ముందుకెళ్తూ పాఠశాలల పునః ప్రారంభం రోజు కన్నా ముందే పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు,నోటబుక్కులు,ఏకరూప దుస్తులు చేరిపోవడం పాఠశాలల ప్రారంభం రోజే విద్యార్థులకు అందజేయడం ఇందుకు నిదర్శనం అన్నారు.శుక్రవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, పెబ్బేరు శ్రీరంగాపురం మండలాలలో పర్యటిస్తున్నారు. శ్రీరంగాపురం మండలంలోని శేరుపల్లి గ్రామంలో రూ.20 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనంను ప్రారంభించిన అయ్యవారిపల్లిగ్రామంలోనిర్వహించినబడిబాట,అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొన్నారు రాష్ట్ర ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా అందిస్తున్న ఏకరూప దుస్తువులను నోట్ బుక్కులను,పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. అయ్యవారిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు.ఎమ్మెల్యే మేఘా రెడ్డి పెబ్బేరు,శ్రీరంగపురం మండలాలలోని ఈర్లదిన్నె, బునియాదిపూర్, సూగూరు, గ్రామాల్లో పర్యటించి నూతన పంచాయతీ భవనాలకు అంగన్వాడి భవన నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు.ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ , పెబ్బేర్ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ప్రమోదిని రెడ్డి ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, యాపర్ల రాంరెడ్డి, పెబ్బేరు మండల యూత్ అధ్యక్షులు రాజేష్, వనపర్తి మాజీ, కౌన్సిలర్ బ్రహ్మం చారి, మధుసూదన్ గౌడ్, నాయకులు రంజిత్ కుమార్, వెంకట్ రాములు, శ్రీహరి రాజు, యుగేందర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ కురుమూర్తి, గంధం రాజశేఖర్, వెంకటేష్ సాగర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల రక్షణ చట్టాలపై భరోసా టీం అవగాహన...




మంచిర్యాల ప్రతినిధి (లోకల్ గైడ్):కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లారెబ్బన మండలం నక్కల గూడా గ్రామంలోని మహిళలకు,బాలికలకు జిల్లా భరోసా టీం ద్వారా మహిళా చట్టాలపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు.కొముదం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ పాటిల్ కాంతిలాల్ సుభాష్ ఆదేశాల మేరకు,ఎఎస్పీ చిత్తరంజన్ పర్యవేక్షణలో గ్రామస్తులకు మరోసారి టీం ఇన్చార్జి మహిళ ఎస్సై తిరుమల పలు చట్టాలపై అవగాహన కల్పించారు.ఈ సందరబంగా ఆమే మాట్లాడుతు బాల బాలికలు అత్యవసర సమయాల్లో భరోసా టీం ను సంప్రదించాలని కోరారు.అత్యాచార బాధితులకు భరోసా సెంటర్ అండగా ఉంటుందని,భరోసా సెంటర్లో బాధితులకు లభించే సేవల గురించి వివరించారు.అదేవిధంగా లీగల్ అడ్వైజర్ మాట్లాడుతు బాలికలకు సేఫ్ టచ్,అన్ సేఫ్ టచ్,ఫోక్సో చట్టం గురించి,పోక్సో చట్టం ప్రకారం అమలులో ఉన్న శిక్షల గురించి,బాల్య వివాహ నిరోధక చట్టం గురించి,ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.విద్య ద్వారానే సమాజంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు.బాలికలకు సెల్ఫ్ కాన్ఫిడెన్స్ తో ఎలా ముందుకు వెళ్లాలో వివరించారు.ప్రస్తుత సమాజంలో ఉన్న పరిస్థితుల గురించి అవగాహన కల్పించారు.మొబైల్ ఫోన్స్ ద్వారా ఉండే లాభాలు,నష్టాలు గురించి తెలియజేశారు.భరోసా కౌన్సిలర్ మాట్లాడుతు ముఖ్యంగా సామాజిక మాధ్యమాలైన ఫేస్ బుక్,వాట్సాప్,ఇన్స్టా గ్రాం లాంటి సామాజిక మాధ్యమాల వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని ఫోటోలు,వీడియోలు పోస్ట్ చేసే సమయంలో జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.జిల్లాలోని మహిళలకు రక్షణ కల్పించడం కోసమే షీ టీం,భరోసా సెంటర్లు పనిచేస్తున్నాయని,అలాగే ఏదైనా అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్ చేయాలని పేర్కొన్నారు.భరోసా సెల్ నెంబర్ 8712670561కు కాల్ చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భరోసా టీం లీగల్ సపోర్ట్ పర్సన్ శైలజ,కౌన్సిలర్ జీవిత,ఎఎన్ఎం విజయ లక్ష్మీ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి విజేతలకు మెడల్స్ అందజేసిన అదనపు కలెక్టర్



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి, (లోకల్ గైడ్ ): రాష్ట్ర స్థాయిలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ గచ్చిబౌలిలో నిర్వహించిన సిఎం కప్ -2024లో కిక్ బాక్సింగ్ పోటీలలో యదాద్రి భువనగిరి జిల్లా నుండి ఎంపికై రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన విధ్యార్థిని విద్యార్థులకు జిల్లా అడిషినల్ కలెక్టర్ (రెవెన్యు) వీరారెడ్డి సర్టిఫికేట్ లు మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిషత్తు లో జాతీయ అంతర్జాతీయ క్రీడలలో పాల్గొని ఎన్నో పథకాలు సాధించి మన యదాద్రి భువనగిరి జిల్లా పేరును మొదటి స్థానంలో ఉంచాలని కోరారు. యువజన, క్రీడల అధికారి కే.ధనంజనేయులు మాట్లాడుతూ క్రీడాకారులు జాతీయ అంతర్జాతీయా క్రీడలలో పాల్గొని ఎన్నో పతకాలు సాధించి కృషి పట్టుదలతో క్రీడా స్పూర్తితో ముందుకు సాగాలని భవిషత్తులో మరిన్ని పతకాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రాండ్ మాస్టర్ ఎం. శ్రీనివాస్, మాస్టర్ జే.సందీప్, క్రీడకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం

**- పిల్లల చేత అక్షరాభ్యాసం చేయించిన ఉపాధ్యాయులు.**
**- బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి.**
**- పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్.**



లోకల్ గైడ్/ తాండూర్: పెద్దేముల్ మండల పరిధిలోని బండమీదిపల్లి ఎంపిపిఎస్ ప్రభుత్వ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో సరస్వతి ఫోటోకు పూజ నిర్వహించి, పిల్లల చేత అక్షరాభ్యాసం చేయించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శంకర్ మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ ఆదేశాల మేరకు, సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. గ్రామంలోని ప్రజలందరూ.. బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సూచించారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. గ్రామంలోని ప్రతి ఒక్కరు... తమ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి, నాణ్యమైన విద్యను అందించేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కాగా ప్రతినెల మూడో శనివారంలో తల్లిదండ్రుల సమక్షంలో మీటింగ్ ఏర్పాటు చేసి, విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలను, ప్రగతిని, తల్లిదండ్రులకు తెలియజేస్తామని స్పష్టం చేశారు. అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కావాల్సిన అనేక రకాలైన మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని వివరించారు.కావున ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి, ప్రభుత్వ పాఠశాలలను కాపాడాలని, విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పునాదులు నిర్మించాలని తల్లిదండ్రులను కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకర్, పంచాయతీ కార్యదర్శి మొగులప్ప,ఉపాధ్యాయులు శివానీ,మనీలా,అంగన్వాడి టీచర్ నాగమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రిలో వైభవంగా ఊంజల్ సేవ



ముద్ర యాదగిరిగుట్ట:(లోకల్ గైడ్):యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శుక్రవారం ఆండాల్ అమ్మవారికి ఆలయ అర్చకులు వైభవంగా ఊంజల్ సేవను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అమ్మవారిని ప్రత్యేక పీఠంపై అధిష్టింపజేసి అద్దాల మండపంలో వివిధ పుష్పాలతో శోభాయమానంగా అలంకరించి శ్రీ సూక్త పారాయణం నిర్వహించారు.సాయంత్రం వెండి జోడు సేవలను నిర్వహించారు.కార్యక్రమంలో ఆలయ ఉప ప్రధానార్చకులు సురేంద్రాచార్యులు,మాధవాచార్యులు అర్చకులు శ్రీకాంతాచార్యులు అధికారులు నవీన్,ఎస్పీఎఫ్ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా పాఠశాల భవనం.

**- శిథిలావస్థలో ఉన్న పాఠశాల తరగతి గదులు.**
**- పూర్తిగా శిథిలావస్థలో పాఠశాల భవనం పైకప్పు.**
**- తరగతిగది లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులు.**
**- పెద్దేముల్ మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ పాఠశాల గదుల ఆకృతి.**



లోకల్ గైడ్/తాండూర్: వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ పాఠశాల భవనం ప్రమాదకరంగా మారింది.పాఠశాల పైకప్పు పెచ్చులు ఊడి...తరగతి గదులు పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయి.దీంతో పాఠశాలలోని విద్యార్థులు తరగతి గదిలో కూర్చోవడానికి భయపడుతునట్లు విద్యార్థుల తల్లిదండ్రులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.వర్షాకాలం రావడంతో... ఎప్పుడు పైకప్పు పెచ్చులు ఊడి తమపైన పడతాయేమోనని భయాందోళన చెందుతున్నారు.అంతే కాక వర్షధారకు పాఠ్య పుస్తకాలు మొత్తం తడిసిపోతున్నాయని విద్యార్థులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా.. శిథిలావస్థలో ఉన్న పాఠశాలలను తొలగించి, నూతన భవనాలను నిర్మిస్తాము అని అన్నారు.కానీ ఇప్పటివరకు ఎలాంటి మరమ్మతులు చేపట్టకపోవడంతో, విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దీంతో పెచ్చులు ఊడిడిన భవనంలో కూర్చోవడానికి విద్యార్థులు బిక్కుబిక్కుమంటున్నారు.కాగా పాఠశాల గది పూర్తిగా శిథిలావస్థలో ఉన్న నేపథ్యంలో, విద్యార్థులకు తరగతి గదులు సరిపోవటం లేదని ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సరిపడా తరగతి గది లేకపోవడంతో, విద్యార్థులను తరగతి గది బయట కూర్చోబెట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆందోళన చెందుతున్నారు.కావున శిథిలావస్థలో ఉన్న పాఠశాల గదులను సత్వరమే మరమ్మత్తులు చేయించి,తరగతి గదలను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు అధికారులను కోరుతున్నారు.

## రక్తదానం చేయండి ప్రాణాలు కాపాడండి...




మంచిర్యాల (లోకల్ గైడ్)సికిల్ సెల్ వ్యాధితో బాధపడుతున్న వ్యాధిగ్రస్తులను అదేవిధంగా రోడ్డు ప్రమాదాలలో గాయపడి ప్రాణాపాయ స్థితిల ఉండే ప్రాణాలను కాపాడేందుకు ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి రక్తదానం చేయాలని రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కోశాధికారి పడాల రవిందర్ పిలుపునిచ్చారు.జూన్ 14న ప్రపంచ రక్తదాత దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం రెడ్ క్రాస్ సొసైటీ నిలయంలో ఆయన రక్తదానం చేశారు.అత్యవసర సమయాల్లో ప్రాణాలు రక్షించడానికి రక్తదానం ఎంతో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు.ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యం మరింత మెరుగు పడుతుందని తెలిపారు. ఇప్పటికీ తాను 24సార్లు రక్తదానం చేసినట్లు తెలిపారు.

## పట్టపగలు వెలుగుతున్న వీధి లైట్లు

-పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు

-అధికారుల నిర్లక్ష్యంపై స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు




లోకల్ గైడ్ /బషీరాబాద్:పట్టపగలు విద్యుత్ దీపాలు వెలుగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు అసహన వ్యక్తం చేస్తున్నారు. బషీరాబాద్ మండల పరిధిలోని నంద్యా నాయక్ తాండ గ్రామపంచాయతీలో శుక్రవారం ప్రధాన రహదారి మార్గంలో ఉన్న కరెంటు స్తంభాలకి పట్టపగలే వీధిలైట్లు వెలుగుతున్నాయి. విద్యుత్ను పొదుపుగా వాడుకోవాలని చెప్పే అధికారులే మిట్ట మధ్యాహ్నం వీధిలైటు వెలుగుతున్న పట్టించుకోవడంలేదని స్థానిక ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.కాగా విద్యుత్ శాఖ అధికారులకి ఇంత నిర్లక్ష్యం తగదని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి వీధిలైట్ల నిర్వహణ సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రమాదపు అంచుల్లో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్.

**- పశువుల పట్ల శాపంగా మారిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్**
**- ఆందోళన చెందుతున్న వాహనదారులు, పశువుల కాపరులు.**



లోకల్ గైడ్/ తాండూర్: పెద్దేముల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి సంబంధించిన ప్రహరీ గోడకు పక్కనే, తాండూర్-సంగారెడ్డి ప్రధాన రహదారికి మీటర్ దూరంలో ఓ ట్రాన్స్ఫార్మర్ ప్రమాదకరంగా మారింది.నిత్యం ఇదే రహదారి గుండా వందల మంది వాహనదారులు, పదుల సంఖ్యలో పాదచారులు,పశువులు, జంతువులు సైతం ఇదే మార్గాన వెళ్తుంటాయి.అయితే రహదారికి పక్కనే విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ అమర్చబడి ఉంది. ట్రాన్స్ఫార్మర్ చుట్టూ ఎలాంటి కంచ లేకపోవడంతో, అటు పక్క వెళ్లే పశువులు ట్రాన్స్ఫార్మర్కు తగిలి మృత్యువాత పడే అవకాశాలు మెండుగా ఉన్నట్లు పశువుల కాపరులు, స్థానికులు బిక్కుబిక్కుమంటున్నారు. ఏమరపాటు వాయించిన పశు వులకు,జంతువులకు మనుషులకు సైతం తీవ్ర ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ట్రాన్స్ఫార్మర్ పరిధిలో... ఏపుగా చెట్లు ఉండడంతో, షార్ట్ సర్క్యూట్ జరిగి విద్యుత్కు అంతరాయం కలిగే అవకాశం కూడా ఉంది అని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కాబట్టి సంబంధిత విద్యుత్ అధికారులు స్పందించి... తక్షణమే ప్రమాదపు అంచుల్లో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కు కంచె నిర్మించి పశువులు,జంతువులు వాహనదారులు పాదచారుల ప్రాణాలను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

## హనుమకొండ

# జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన స్నేహ శబరీష్



హనుమకొండ జిల్లా ప్రతినిధి ( లోకల్ గైడ్ ):హనుమకొండ జిల్లా నూతన కలెక్టర్ గా స్నేహ శబరీష్ శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన నూతన కలెక్టర్ స్నేహ శబరీష్ కు జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, జడ్పీ సీఈవో విద్యాలత, ఇతర శాఖల జిల్లా అధికారులు, తహసీల్దారులు, కలెక్టరేట్ ఉద్యోగులు పూల మొక్కలు, పుష్పగుచ్చాలను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# నిరుపేదల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యం గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపనలు

### గ్రామాల్లో నెలకొన్న పండుగ వాతావరణం

### జడ్చర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి



మిడ్జిల్ జూన్ 13:(లోకల్ గైడ్): తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని జడ్చర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి అన్నారు శుక్రవారం మిడ్జిల్ మండల పరిధిలోని మల్లాపూర్ కొత్తూరు గ్రామాల లో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేశారు ఈ సందర్భంగా ఆయా గ్రామాల లో లబ్ధిదారుల కు ఇండ్లకు సంబంధించిన ప్రొసీడింగులు పంపిణీ చేశారు సాంకేతిక కారణాల వల్ల గృహాలకు సంబంధించిన



ప్రొసీడింగులు రావాల్సి ఉందని నాయకులు తెలిపారు అనంతరం పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వం పది సంవత్సరాలలో గ్రామానికి ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదని నిరుపేదలను చాలా ఇబ్బందులకు గురి చేసిన ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని వారన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చినటువంటి హామీలన్నీ అమలు చేస్తుందని వారన్నారు గ్రామ గ్రామాన ఇందిరమ్మ గృహాల శంకుస్థాపనలతో పండగ వాతావరణం నెలకొంటున్నదని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గీతాంజలి శ్రవణ్ కుమార్ శ్రీనివాసులు మిడ్జిల్ మాజీ సర్పంచ్ శారద వెంకటయ్య మాజీ ఎంపీటీసీ గౌస్ సాయిలు మాజీ ఎంపిటిసి సత్యం గుప్తా మిడ్జిల్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కావాలి రాము మల్లాపూర్ కాంగ్రెస్ అధ్యక్షులు సుకుమార్ రెడ్డి లింగం గౌడ్ కొప్పుల మధు మాజీ సర్పంచ్ అయ్యన్న గౌడ్ మాజీ సర్పంచ్ విష్ణువసు రెడ్డి టైలర్ బంగారి రవీందర్ రెడ్డి సైదులు శ్రీకాంత్ వెంకటయ్య వెంకటమ్మ మరియు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## హనుమకొండ,

# వరంగల్ కలెక్టర్లను కలిసిన మున్సిపల్ కమిషనర్...

### బల్దియా కమిషనర్ గా బాధ్యతల స్వీకరణ.





హనుమకొండ జిల్లా ప్రతినిధి ( లోకల్ గైడ్ ): వరంగల్, బల్దియా కమిషనర్ గా శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టిన చాహత్ బాజ్ పాయి హన్మకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు, పి.ప్రావిణ్య, డా.సత్య శారద లను, ఆయా జిల్లాల కలెక్టర్ కార్యాలయాల్లో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్లు కమిషనర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# గణప సముద్రం రిజర్వాయర్ నిర్మాణానికి రైతులు పెద్ద మనసుతో సహకరించాలని

### వనపర్తి రెవెన్యూ డివిజనల్ అధికారి సుబ్రహ్మణ్యం



వనపర్తి లోకల్ గైడ్, :శుక్రవారం ఘనపూర్ మండలంలోని రైతు వేదికలో ఇరిగేషన్ అధికారి, సర్వేయర్ తో కలిసి గణప సముద్రం రిజర్వాయర్ లో భూములు కోల్పోతున్న రైతులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణప సముద్రం రిజర్వాయర్ పూర్తి నిర్మాణానికి 603.46 ఎకరాల భూమి అవసరం ఉన్నదని ఇందులో 388 ఎకరాలు గణప సముద్రం చెరువు లోపల శిఖం పట్టాలు ఉన్నట్లు తెలిపారు. శిఖం పట్టాలు కలిగిన వారు చెరువులో నీరు లేనప్పుడు మాత్రమే ఒక పంట వేసుకోడానికి అవకాశం ఉంటుంది. మొత్తం 603.46 ఎకరాల్లో 991 మంది రైతులు ఉండగా ఇప్పటికే 251 మంది రైతులు భూమి ఇచ్చేందుకు అంగీకారం తెలిపి అవార్డులు తీసుకోవడం జరిగింది. మిగిలిన 740 మంది రైతులు సైతం అంగీకరిస్తే గణప సముద్రం రిజర్వాయర్ పూర్తి అవుతుందని తద్వారా 5200 ఎకరాలకు సాగు నీరు అందించవచ్చన్నారు. ఘనపూర్ మండలం తో పాటు నిజాలపూర్, ముసాపేట, ముహమ్మద్ ఖాన్ పల్లి గ్రామాల రైతులకు సాగునీరు అందుతుంది. భూమి కోల్పోతున్న రైతులకు అక్కడి మార్కెట్ విలువ, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎకరాకు 11 నుంచి 12 లక్షల రూపాయల పరిహారం అందుతుందని వెల్లడించారు. కొంత మంది రైతులు కొంత భూమి కోల్పోతున్నప్పటికీ అనేక మంది రైతులకు సాగు నీరు ఇచ్చి సహాయ పడ్డ వారుగా నిలిచిపోతారనీ రైతులకు విజ్ఞప్తి చేశారు. భూములు కోల్పోతున్న రైతులకు నష్ట పరిహారం ఇవ్వడంతో జరుగుతుందన్నారు. గణప సముద్రం రిజర్వాయర్ నిర్మాణానికి రైతులు పెద్ద మనసుతో సహకరించాలని కోరారు. ఇరిగేషన్ డి. ఈ నరేందర్ రెడ్డి, సర్వేయర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన

### -మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



వనపర్తి లోకల్ గైడ్ : వనపర్తి గోపాల్ పెట్ మండలం, తాడిపత్రి గ్రామానికి చెందిన బీ అర్ యస్ పార్టీ నాయకులు సందీప్ తండ్రి కీ" శే.చకిలాల శ్రీశైలం బోర్ మెకానిక్ ఆకస్మిక గుండెపోటు తో గత వారం రోజుల క్రితం మరణించారు. ఇట్టి విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి తెలియ జేసిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గోపాల్ పెట్ మండలం, తాడిపత్రి గ్రామానికి చెందిన బీ అర్ యస్ పార్టీ మండల యూత్ అధ్యక్షు లు రాజు నానమ్మ కీ" శే" పెంటమ్మ గత వారం అనారోగ్యంతో మరణించారు .ఇట్టి విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించిన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియ జేసిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మంత్రి వెంట మండల పార్టీ అధ్యక్షులు బాలరాజ్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ చంద్ర శేఖర్ శ్రీనివాస్ బాల్ రెడ్డి, మన్యం నాయక్, నాగరాజు శివ గిరి రాంబాబు నాయకులు శంకరయ్య, కృష్ణయ్య, రాజు భీముడు, ఉప్పరి గంగాపురి



రాజు, నారాయణ, జ్యోతి , గ్రామ పెద్దలు పాల్గొన్నారు.బుద్ధారం గ్రామ మాజీ సర్పంచ్ పలుస కృష్ణయ్య సోదరుడు నాగయ్య కుటుంబాన్ని పరామర్శించిన

**౦-మాజీ మంత్రి**

**గోపాలపేట మండలం బుద్ధారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పలుస కృష్ణయ్య గౌడ్ సోదరుడు**

కీ"శే. పలుస నాగయ్య గౌడ్ అనారోగ్యంతో మరణించారు. ఇట్టి విషయం తెలుసుకొని బుద్ధారంలోని వారి నివాసానికి వెళ్లి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించిన కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి తెలియజేసిన మాజీ మంత్రి వర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వెంట మండల పార్టీ అధ్యక్షులు బాలరాజ్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ చంద్ర శేఖర్, శ్రీనివాస్,బాల్ రెడ్డి, మన్యం నాయక్, బిళ్ళకంటి రాజు ,యస్.శ్రావణ్ కుమార్,ఆర్.వెంకటయ్య,లచ్చ గౌడ్, ఓంకార్, శేఖర్, పుల్యా నాయక్, రాందాస్,తోళ్ళ రవి, సోడె వెంకటయ్య, విజయ్ గౌడ్,గోపాల్, మల్లెల రాజు,విష్ణు,వెంకటేష్,జాంప్ల తదితరులు ఉన్నారు.

## సంగారెడ్డి జిల్లా

# నూతన కలెక్టర్ గా పి. ప్రావీణ్య బాధ్యతలు స్వీకరణ





సంగారెడ్డి , జూన్ 13 , లోకల్ గైడ్ న్యూస్ ప్రతినిధి :- సంగారెడ్డి ఐ బి గెస్ట్ హౌస్ కి చేరుకున్న నూతన జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య కి అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఆర్ డి ఓ రవీంధర్ రెడ్డి మొక్కలు అందజేసి స్వాగతం పలికారు.అనంతరం కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో నూతన జిల్లా కలెక్టర్ గా పి. ప్రావీణ్య, శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. 2016 బ్యాచ్ ఐఏఎస్ అధికారైన పి. ప్రావీణ్య గతంలో హనుమకొండ జిల్లా కలెక్టర్‌గా, అలాగే గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా, అదనపు కమిషనర్‌గా అనేక పరిపాలనాత్మక బాధ్యతలు నిర్వహించారు.

# జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ( డి ఎల్ ఎస్ ఏ) ప్యార లీగల్ వాలంటరీ ( పి ఎల్ వి ) లకు ఐడి కార్డులు అందజేత



జనగాం టౌన్ ( లోకల్ గైడ్ ) జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్యారా లీగల్ వాలంటరీలకు ఐడి కార్డులు ఇవ్వడం జరిగింది. ఈనాటి సమాజంలో బడుగు బలహీనవర్గాల పేదలకు న్యాయం జరగాలంటే వారు న్యాయస్థానాల వరకు వచ్చి ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తున్నందున అలాంటి పేదవారికి న్యాయపరమైన సమస్యలు గుర్తించి చట్టాలలోని సెక్షన్లు తెలిపి వారికి న్యాయం చేసే విధంగా ప్యారా లీగల్ వాలంటీర్లను తయారు చేసి శిక్షణ ఇచ్చి సమాజంలోని సేవా కార్యక్రమాలు ప్రతిదీ మేమున్నామంటూ చేయాలని ఈ యొక్క వాలంటీర్లను సమాజ సేవ కొరకు ఉపయోగించాలని సదుద్దేశంతో గత నెల రోజులుగా శిక్షణ ఇచ్చి ఈ రోజు సీనియర్ సివిల్ జడ్జి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ జనరల్ సెక్రటరీ విక్రం మరియు జిల్లా సూపరిండెంట్ అధికారి సీతారాములు ఆధ్వర్యంలో ఐడి కార్డులు అందజేశారు ఈ యొక్క కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాల పి ఎల్ వి లు హాజరై ఐడి కార్డులు అందుకున్నారు జిల్లాస్థాయిలో సేవలందించేందుకు అవకాశం కల్పించినందుకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు ప్యారా లీగల్ వాలంటీర్లు కృతజ్ఞతలు తెలిపినారు

# ఈవీఎం గోదాం పరిశీలన

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్




జనగామ లోకల్ గైడ్ జూన్ 13:భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం, జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలో గల ఈవీఎం గోదాంను శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, పరిశీలించారు.ఈ సందర్భంగా భద్రతా నమోదు పుస్తకం, సీసీ కెమెరాల పని తీరు, మంటల నియంత్రణ పద్ధతులను పర్యవేక్షించారు. ఈవీఎం వీవీ ప్యాట్లు, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్ల నిర్వహణలో పారదర్శకంగా వ్యవహరించాలని, భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని పోలీసు సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు.

# బాధ్యతలు స్వీకరించిన నూతన కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

### స్వాగతం పలికిన అదనపు కలెక్టర్లు, అధికారులు



నిజామాబాద్, లోకల్ గైడ్ : నిజామాబాద్ జిల్లా కలెక్టర్ గా టి.వినయ్ కృష్ణారెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సాయంత్రం 4.45 గంటల సమయంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వద్దకు చేరుకున్న జిల్లా పాలనాధికారికి అదనపు కలెక్టర్లు సాదరంగా స్వాగతం పలికారు. నేరుగా తన చాంబర్ కు చేరుకున్న కలెక్టర్ అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో తదితరులతో భేటీ అయ్యి జిల్లా స్థితిగతులు, స్థానిక పరిస్థితుల గురించి వారితో చర్చించారు. అంతకుముందు కొత్త కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా పాలనాధికారిని ఆయన ఛాంబర్లో వివిధ శాఖల అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి పరిచయం చేసుకున్నారు. అదనపు కలెక్టర్లతో పాటు ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు కలెక్టర్ కు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు.

## నాడు మాట ఇచ్చాడు నేడు మాట నిలుపుకున్న సద్దాం హుస్సేన్

హనుమకొండ జిల్లా ప్రతినిధి ( లోకల్ గైడ్ ): శుక్రవారం రోజు వేలేరు మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో వేలేరు మాజీ ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్ కుమారుడు సిరాజుల్ హుస్సేన్ ను చేర్పించడం జరిగింది.స్వయంగా మండల ఎం ఆర్ ఓ కోమి, ఎం ఈ ఓ చంద్రమౌళి సమక్షంలో ఈ అడ్మిషన్ తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు సద్దాం హుస్సేన్ ని తహశీల్దారు ఎం ఈ ఓ, గ్రామ ప్రజలు అభినందించారు. మీ లాంటి ప్రజా ప్రతినిధుల పిల్లలు మన ఈ పాఠశాలలో చేర్పించడం వలన మన బడి మరింత అభివృద్ధి చెందుతుంది అని ఆశిస్తున్నాము అని తెలిపారు. సద్దాం హుస్సేన్ మాట్లాడుతూ ఎంతో మంది విద్యార్థులని మేధావులుగా తీర్చిదిద్దిన మన ఈ పాఠశాలలో నా కుమారుడు కూడా చదువుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. గతంలోనే ఒక నిండు సభలో నా కుమారుడిని ఇదే పాఠశాలలో చేర్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది అని తెలిపారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు ఎం ఆర్ ఓ అక్షరాభ్యాసం చేపించి పాఠశాలను వేసవి సెలవుల అనంతరం పునఃప్రారంభించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయినిలు, అంగన్వాడీ టీచర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విమాన ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి, సంతాపం, వ్యక్తం చేసిన

## కొడంగల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు పట్నం నరేందర్ రెడ్డి.

లోకల్ గైడ్/దౌల్తాబాద్: గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్ లో జరిగిన ఘోర విమాన ప్రమాదం కొడంగల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు పట్నం నరేందర్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నివాసాల మీద విమానం కూలడంతో జరిగిన ఘోర ప్రమాదంలో ప్రయాణికులు, సామాన్యులు,వైద్య విద్యార్థులు మరణించడం పట్ల తీవ్ర విచారాన్ని వ్యక్తం చేస్తూ, సంతాపాన్ని ప్రకటించిన మాజీ శాసనసభ్యులు నరేందర్ రెడ్డి. మరణించిన కుటుంబాలను ఎక్స్గ్రేషియా ప్రకటించి ఆర్థికంగా వారి కుటుంబన్నీ ఆదుకోవాలని,వారి ఆప్తులను కోల్పోయి దుఃఖంలో ఉన్న వారి కుటుంబ సభ్యులకు కొడంగల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు నరేందర్ రెడ్డి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. పవిత్రమైన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# కందనెల్లి గ్రామంలో భారీ చోరీ.

### - సుమారు ఏడు తులాల బంగారం, రెండు తులాల వెండి మాయం.

లోకల్ గైడ్/ తాండూర్: పెద్దేముల్ మండల పరిధిలోని కందనెల్లి గ్రామంలో దొంగతనం జరిగిన ఘటన పెద్దేముల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాలు ఎలా ఉన్నాయి.. మండల పరిధిలోని కందనెల్లి గ్రామానికి చెందిన జంగం ప్రభులింగం ఇంట్లో గురువారం రాత్రి ఎవరు లేని సమయంలో తాళం ఉన్న ఇంటిని గమనించిన దొంగలు సుమారు రూ.93,000 విలువ గల నగలు దొంగిలించాడు. ఈ క్రమంలో స్థానికులు తెలిపిన సమాచారం మేరకు, ఆధారాల కోసం సంఘటన స్థలా నికి చేరుకోగా, పూర్తి సమాచారం కోసం డాగ్ స్క్వాడ్, క్లూస్ టీమ్ సహాయంతో ముమ్మర గాలింపు చర్యలు చేపట్టినట్లు ఎస్సై ప్రశాంత్ వర్ధన్ తెలిపారు.ఇదిలా ఉంటే, కుటుంబ సభ్యులు తెలిపిన కథనం ప్రకారం.. గురువారం ఉదయం మా అవసరాల దృష్ట్యా హైదరాబాద్ వెళ్ళాము.అయితే హైదరాబాద్ నుంచి తిరిగి వద్దామని అనుకునే సమయంలో, సాయంత్రం కావడంతో తిరిగి ఇంటికి రాలేకపోయాము.మరసటి రోజు శుక్రవారం ఉదయం మా గ్రామం అయినా కందనెల్లి నుంచి మీ ఇంటి తలుపులు తెరుచుకొని ఉన్నాయి అని బంధువు అయినటువంటి అరుణ్ మాకు ఫోన్ చేయడం జరిగింది.దీంతో ఉలికిపడి, మేము రాలేము ఒకసారి ఇంట్లోకి వెళ్లి చూడు అని మా బంధు అయినటువంటి అరుణ్ కు చెప్పడంతో, ఆయన ఇంటిలోకి వెళ్లి చూడగా, ఇంట్లోని సామాన్లు ఎక్కడికి అక్కడ చిందరవంధరంగా పడి ఉండటాన్ని గమనించారు. దీంతో స్థానికులకు ఫోన్ చేయగా,స్థానికులు పోలీసులకు సమాచారం అందించినట్లు వారు తెలిపారు.ఈ నేపథ్యంలో పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ముమ్మారంగా దర్యాప్తు ప్రారంభించారు.అదే సమయంలో పోలీసులు దానికి సంబంధించి ఎంత మేరకు దొంగతనం జరిగింది అని అడగగా, సుమారు 7 తులాల బంగారం, రెండు తులాల వెండి, 30-40 వేల నగదు పోయినట్లు పోలీసులకు తెలిపినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ మేరకు కుటుంబ సభ్యులు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పెద్దేముల్ ఎస్సై ప్రశాంత్ వర్ధన్ వెల్లడించారు.

# ఇరాన్‌పై ఇజ్రాయిల్ దాడులపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన భారత్



న్యూఢిల్లీ : పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ వాతావరణంపై తీవ్ర ఆందోళన చెందుతున్నట్లు భారత్ పేర్కొంది. ఈ పరిస్థితిపై విదేశాంగ మంత్రిత్వ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. "ఇరాన్ మరియు ఇజ్రాయెల్ మధ్య ఇటీవలి పరిణామాలపై మేము తీవ్ర ఆందోళన చెందుతున్నాము. అణు స్థావరాలపై దాడులకు సంబంధించిన నివేదికలతో సహా అక్కడి పరిస్థితిని మేము నిశితంగా పరిశీలిస్తున్నాము. ఉద్రిక్తతలను తీవ్రతరం చేసే చర్యలకు దూరంగా ఉండాలని భారత్ ఇరుదేశాలను కోరుతోంది" అని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఉద్రిక్తతలను పెంచే చర్యలు నివారించాలని భారత్ కోరుతున్నట్లు పేర్కొంది. ఉద్రిక్తతలను తగ్గించడానికి మరియు అంతర్లీనంగా సమస్యలను పరిష్కరించేందుకు ఇప్పటికే జరుగుతున్న చర్చలు, దౌత్య మార్గాలను ఉపయోగించుకోవాలని సూచించింది. భారత్ రెండు దేశాలతో సన్నిహిత మరియు స్నేహపూర్వక సంబంధాలను కలిగి ఉందని, సాధ్యమైన మేర సహాయం అందించేందుకు సిద్ధంగా ఉందని ఎంఇఎ తెలిపింది. ఇరాన్‌లోని అణు పరిశోధనా కేంద్రాలు సహ బహుళ లక్ష్యాలపై దాడులు నిర్వహించినట్లు ఇజ్రాయెల్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇరాన్, ఇజ్రాయెల్‌లో పెరుగుతున్న ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా ఇరు దేశాల్లోని భారత రాయబార కార్యాలయాలు భారత పౌరులకు హెచ్చరికలు జారీ చేశాయి.

# విమాన ప్రమాద స్థలిని పరిశీలించిన మోడీ



అహ్మదాబాద్ : ప్రధాని మోడీ అహ్మదాబాద్ విమాన ప్రమాదస్థలిని పరిశీలించారు. అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం జరిగిన తీరు.. మృతుల గురించి తెలుసుకున్నారు. ఇక ప్రమాదంలో చనిపోయిన మృతుల కుటుంబాలను మోడీ పరామర్శించనున్నారు. గురువారం మధ్యాహ్నం ఎయిరిండియా బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం ప్రమాదానికి గురైంది. అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే విమానం కూలిపోయింది. మెడికోలో ఉంటున్న హాస్టల్‌పై విమానం కూలిపోయింది. విమానంలో 230 మంది ప్రయాణికులు, ఇద్దరు పైలెట్లు సహా 12 మంది సిబ్బందితో 265 మంది విమాన ప్రమాదంలో చనిపోయినట్లు సమాచారం. మృతుల్లో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపాని (68) కూడా ఉన్నారు. ఇక మృతుల కుటుంబాలకు టాటా గ్రూప్ రూ.కోటి పరిహారం ప్రకటించింది.

# అగ్రి గోల్డ్ బాధితులకు రూ.611 కోట్ల ఆస్తుల పునరుద్ధరణ..

## ఈడీ కీలక విజయం



హైదరాబాద్, : డైరెక్టరేట్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఈడీ) హైదరాబాద్ జోన్ కార్యాలయం, అగ్రి గోల్డ్ గ్రూప్ కంపెనీలు నడిపిన పొంజీ స్కీమ్ బాధితులకు సంబంధించి రూ. 611 కోట్ల విలువైన ఆస్తులను పునరుద్ధరించడం ద్వారా మరోసారి విజయాన్ని సాధించింది. అటాచ్ మెంట్ సమయంలో వీటి విలువ రూ.611 కోట్లు కాగా, ప్రస్తుత మార్కెట్ విలువ రూ.1000 కోట్లు మించిపోయే అవకాశం ఉంది. ఈ ఏడాది మే నెలలో ఈడీ, మనీలాండరింగ్ నిరోధక చట్టం 2002 సెక్షన్ 8(8) కింద ప్రత్యేక పీఎంఎల్ఏ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిలో అటాచ్ చేసిన స్థిర, చర ఆస్తులను ఆంధ్రప్రదేశ్ సీఐడీకి విడుదల చేసి, ఆస్తులను బాధితులకు తిరిగి అప్పగించే నిమిత్తంగా ఆంధ్రప్రదేశ్ ఫైనాన్షియల్ ఎస్టాబ్లిష్‌మెంట్ డిపాజిటర్ల పరిరక్షణ చట్టం, 1999 ప్రకారం పునరుద్ధరించాలని కోరింది. హైదరాబాద్‌లోని మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి ప్రత్యేక పీఎంఎల్ఏ కోర్టు, ఈ పిటిషన్‌ను జూన్ 10, 2025న ఆమోదించింది. ఈ మేరకు 397 స్థిర ఆస్తుల పునరుద్ధరణకు మార్గం సాఫీ అయింది. వీటిలో 380 ఆస్తులు ఆంధ్రప్రదేశ్‌లో, 13 తెలంగాణలో, 4 కర్ణాటక రాష్ట్రంలో ఉన్నాయి. వీటిలో వ్యవసాయ భూములు, నివాస మరియు వాణిజ్య స్థలాలు, అపార్ట్‌మెంట్లు ఉన్నాయి. అగ్రి గోల్డ్ గ్రూప్‌పై ఈడీ 2018లో దర్యాప్తు ప్రారంభించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, ఒడిశా, అండమాన్ - నికోబార్ లలో నమోదైన పలు ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈ కేసు విచారణకు వచ్చింది. అగ్రి గోల్డ్ కంపెనీలు అనైతిక రియల్ ఎస్టేట్ వ్యాపారం పేరుతో పొంజీ స్కీమ్ నడిపి దాదాపు 19 లక్షల ఖాతాదారుల నుంచి రూ.6380 కోట్లను వసూలు చేశాయి. 130కి పైగా కంపెనీలను ఏర్పాటు చేసి ప్రజల వద్ద నుండి 'ప్లాట్ అడ్వాన్స్' పేరుతో డిపాజిట్లు వసూలు చేశారు. ఈ డబ్బులను వారు ప్రజలకు తెలియకుండా పవర్, డైరీ, ఆరోగ్యం, ఎంటర్‌టైన్‌మెంట్, వ్యవసాయ రంగాల్లో పెట్టుబడులు పెట్టారు. ఒప్పందం ప్రకారం డబ్బును తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. వేలాది కమిషన్ ఏజెంట్లను నియమించి ప్రజలను మోసం చేశారు. ఈడీ దర్యాప్తులో భాగంగా దాదాపు రూ.4141.2 కోట్ల విలువైన స్థిర, చర ఆస్తులను అటాచ్ చేసింది. 2020 డిసెంబర్‌లో అవ్వ వెంకట రామారావు, అవ్వ శేషు నారాయణ రావు, అవ్వ హేమ సుందర వర ప్రసాద్‌ను అరెస్ట్ చేసింది. 2021 ఫిబ్రవరిలో 14 మందిపై ప్రత్యేక పీఎంఎల్ఏ కోర్టులో అభియోగ పత్రం దాఖలు చేశారు. 2024 మార్చిలో మరో 22 మందిపై సప్లిమెంటరీ ఛార్జ్‌షీట్ సమర్పించారు. ఇంతకు ముందు 2025 ఫిబ్రవరిలో రూ.3339 కోట్ల విలువైన ఆస్తులను బాధితులకు పునరుద్ధరించారు (ప్రస్తుత విలువ రూ.6000 కోట్లు). తాజా పునరుద్ధరణతో కలిపి మొత్తం రూ.3950 కోట్ల విలువైన ఆస్తులు బాధితులకు తిరిగి అప్పగించబడ్డాయి. వాటి ప్రస్తుత మార్కెట్ విలువ రూ.7000 కోట్లకు పైగా ఉంటుంది. ఈ చర్యలు నేరస్తుల వద్ద నుంచి దోచుకున్న ఆస్తులను తిరిగి న్యాయబద్ధంగా బాధితులకు అప్పగించడంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తీసుకున్న ప్రాముఖ్యమైన అడుగుగా భావించబడుతుంది.

# న్యాయం కోసం తప్పా నేను దేనికి లొంగను

హైదరాబాద్, : వ్యవసాయ రంగాన్ని కేంద్రంగా చేసుకుని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చిట్ చాట్ లో చేసిన వ్యాఖ్యలు రైతుల ఆకాంక్షలకు ప్రతినిధిగా నిలిచాయి. ప్రస్తుతంగా రైతుల అవసరాలపై, పథకాల అమలుపై ఆయన చేసిన వ్యాఖ్యలు పరిశీలనకు వస్తే, ప్రభుత్వం రైతుకు తోడుగా నిలుస్తుందని స్పష్టంగా తెలుస్తోంది. రైతుల రుణ భారం తగ్గించేందుకు పాత రుణాల మాఫీ పూర్తయ్యిందని మంత్రి తెలిపారు. "రైతు బంధు పేరుతో గతంలో అన్ని



పథకాలను ఆపేశారు. కానీ ఇప్పుడు అన్నింటినీ ఒక్కొక్కటిగా తీర్చుకుంటూ వస్తున్నాం. ఇప్పటి వరకు రైతుల ఖాతాల్లోకి నేరుగా వెళ్లింది రూ.36,000 కోట్లు" అని వెల్లడించారు. విత్తనాల విషయంలో నకిలీ విత్తనాలను అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. నకిలీ విత్తనాల విషయంలో పీడీ యాక్ట్ అమలు చేస్తామని హెచ్చరించారు. ఎరువుల విషయంలో షిప్ రాకపోవడం వల్ల ఇబ్బందులు వచ్చాయని చెప్పారు. యూరియా వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. అన్ని జబ్బులకూ కారణం యూరియా. కేంద్రానికి కూడా సలహా ఇచ్చాను. యూరియా తగ్గిస్తే మన పంటలకు ప్రపంచ మార్కెట్ లో విలువ పెరుగుతుందని అన్నారు. డ్రై ల్యాండ్ పంటలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు, గతంలో ఇచ్చినట్లే ఇప్పుడు కూడా మద్దతు ఇస్తామని చెప్పారు. కోటలు వేసిన రైతులకు కూడా రైతు భరోసా ఇచ్చే యోచనలో ఉన్నామన్నారు. పెంచిన మద్దతు మొత్తం రూ.6,000. మునుపు రూ.5,000 ఇస్తే, ఇప్పుడు పెంచాం అని తెలిపారు. పామాయిల్ ఉత్పత్తిపై ప్రాముఖ్యత పెరుగుతోంది. "కొజికోడ్‌లో రిఫైనరీ, సీడ్ గార్డెన్ ఏర్పాటు అవుతుంది. ఇది దేశంలో ఎక్కడా లేదు. వచ్చే సీజన్‌కు వెంచర్, కొజికోడ్ ఫ్యాక్టరీలు సిద్ధం చేస్తాం" అని వెల్లడించారు. తెలంగాణలో మినిమం గ్యారెంటీ ప్రైస్ ఉండాలని కోరారు. సౌత్ రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కలిసి ప్రధానిని కలిసి ఒత్తిడి తీసుకురాగలమని భావిస్తున్నాం అని తెలిపారు. తెలంగాణ వరి ఉత్పత్తిలో టాప్ లో ఉందని గుర్తుచేశారు. ఈటెల రాజేందర్ ఆరోపణలపై స్పందిస్తూ, "కమిషన్ రిపోర్ట్ వచ్చిన తర్వాత ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ప్రజాధనం దుర్వినియోగం కాకూడదు, కానీ అభివృద్ధి జరగాలి" అని అన్నారు. అలాగే మార్కెట్ చైర్మన్ నియామకం ఎమ్మెల్యే పరిధిలో జరిగిందని పేర్కొన్నారు.

# సైన్స్ మ్యూజియమ్స్ ఉద్యమానికి సారథి



శాస్త్రవేత్తలు జె.వి. నార్లీకర్, ఎమ్.ఆర్. శ్రీనివాసన్ కనుమూయడానికి మూడు రోజులు ముందు భారతదేశంలో విజ్ఞాన శాస్త్ర ప్రచారానికి సైన్స్ మ్యూజియమ్, సైన్స్ సెంటర్, సైన్స్ పార్క్, సైన్స్ సిటీ వంటి విలక్షణమైన, వైవిధ్యమైన కృషి చేసిన సరోజ్ ఘోష్ మే 17న అమెరికాలోని సియాటిల్ నగరంలో గతించారు. బిర్లా ఇండస్ట్రియల్ అండ్ టెక్నాలజికల్ మ్యూజియమ్ డైరెక్టర్‌గా, నేషనల్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ మ్యూజియమ్స్ డైరెక్టర్ జనరల్‌గా, ఇంకా ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆఫ్ మ్యూజియమ్స్ అధ్యక్షులుగా సేవలందించిన ప్రతిభావంతుడు సరోజ్ ఘోష్ 1935 సెప్టెంబర్ 1న కోల్‌కతాలోజన్మించిన సరోజ్ అక్కడే జాదవపూర్ విశ్వవిద్యాలయంలో ఎలక్ట్రికల్ కమ్యూనికేషన్‌లో ఇంజనీరింగ్ పట్టా పొందారు. తర్వాత 1958లోనే కోల్‌కతాలో నిర్మాణంలో ఉన్న బిర్లా ఇండస్ట్రియల్ అండ్ టెక్నాలజికల్ మ్యూజియమ్ లో టెక్నికల్ ఆఫీసర్‌గా చేరారు. 1970 దశకంలో ఘోష్ అమెరికా వెళ్లి హార్వర్డ్ యూనివర్శిటీ నుంచి ఎంఎస్ డిగ్రీని, పిమ్మట స్మిత్ సోనియన్ ఇన్‌స్టిట్యూట్ నుంచి పరిశోధక పట్టాను గడించారు. తర్వాత జాదవ్‌పూర్ యూనివర్శిటీ నుంచి పిహెచ్‌డి పొందారు. అమెరికాలో ఉన్నప్పుడు శాన్‌ఫ్రాన్సిస్కోలోని ది ఎక్స్‌ప్లోరేటోరియమ్‌లో పిల్లలు సైన్స్ ఎగ్జిబిట్స్ చూస్తూ, వాటితో అంతర్గాగమవుతూ సైన్స్ నేర్చుకునే విధానం ఆయనను ఆకట్టుకుంది. ఇదే ముందు ముందు ఘోష్ చేయబోయే సైన్స్ మ్యూజియమ్స్ అద్భుతాలకు బీజప్రాయమైన స్ఫూర్తిగా మారింది. 1950 దశకం మొదట్లోనే అప్పటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ, పారిశ్రామికవేత్త ఘనశ్యామ్ దాస్ బిర్లా, ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త కె.ఎస్. కృష్ణన్, పశ్చిమ బెంగాల్ అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ బి.సి. రాయ్ సంయుక్తంగా సైన్స్ వ్యాప్తికి మ్యూజియమ్స్ నిర్మాణాల అవసరమని ప్రణాళికలు వేశారు. ఇందులో భాగంగా మొదట 1956 లో బిర్లా మ్యూజియమ్, పిలానీ సైన్స్ మ్యూజియమ్, ఢిల్లీ ఏర్పడగాటీ 1959లో కలకత్తాలోని బిర్లా ఇండస్ట్రియల్ %ఁ% టెక్నాలజికల్ మ్యూజియమ్ 1959లో మొదలైంది. 1965లో బెంగళూరులో విశ్వేశ్వరాయ ఇండస్ట్రియల్ అండ్ టెక్నాలజికల్ మ్యూజియమ్ వచ్చింది. 1978లో ఈ సైన్స్ మ్యూజియమ్స్‌ను పర్యవేక్షించేందుకు నేషనల్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ మ్యూజియమ్స్ కొత్తగా ఏర్పడి, సరోజ్ ఘోష్ డైరెక్టరయ్యారు. అంతర్జాతీయ బాలల సంవత్సరమైన 1979లో అప్పటి ముంబైలోని 30 లక్షల మంది పిల్లలకు ఒక విజ్ఞానవంతమైన జనామతి ఇవ్వాలని సరోజ్ ఘోష్ భావించారు. అంతే, వర్లీలోని మునిసిపల్ గార్బేజ్ పేరుకుపోయిన చోటు ప్రపంచంలోనే తొలి సైన్స్ పార్క్ రావడానికి దారి చూపింది. కేవలం చూడటమే కాకుండా పిల్లలు అందులో అంతర్భాగమై ఒకవైపు వినోదంగా ఆనందిస్తూ మరోవైపు సైన్స్ సూత్రాలను అర్థం చేసుకుంటూ అనుభవం పొందే ఇంట్రాక్టివ్ విధానంలో దీనిని రూపొందించారు. పూర్తి హంగులతో ఇది ముంబైలో 1985 నవంబర్ 11న నెహ్రూ సైన్స్ సెంటర్‌గా మొదలైంది. 1986 లో నేషనల్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ మ్యూజియమ్స్‌కు తొలి డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు తీసుకున్న సరోజ్ ఘోష్ అంతర్జాతీయ స్థాయిలో మెగా ట్రావెలింగ్ సైన్స్ ఎగ్జిబిషన్‌ను 'ఇండియా: ఎ హెరిటేజ్ ఆఫ్ సైన్స్' పేరున విభిన్న ప్రయత్నాన్ని మొదలుపెట్టారు. ఫలితంగా అమెరికా, ఫ్రాన్స్, సోవియట్ రష్యా, జర్మనీ, చైనా, బాంగ్లాదేశ్ మొదలైన దేశాలలో సైన్స్ ప్రాముఖ్యానికి సంబంధించి మనకు గొప్ప పేరు లభించింది. 1992లో మెగా సైన్స్ సెంటర్‌ను 'సైన్స్ సిటీ' పేరున నగరంలోని ఎక్కువ జనాభాకు వినూత్నంగా సైన్స్‌ను తెలియజేస్తే పద్ధతిలో స్పేస్ థియేటర్, మోషన్ సిమ్యులేటర్, ఎవల్యూషన్ సెంటర్ వంటి వాటితో రూపొందించడానికి కోల్‌కతాలో శ్రీకారం చుట్టారు. నిర్వహణకు అదనంగా వనరుల అవసరం లేకుండా, ఆదాయం పొందుతూ సాగే రీతిన కోల్‌కతాలో 50 ఎకరాల స్థలంలో మొట్టమొదటి సైన్స్ సిటీ 1997లో మొదలైంది. దినసరి 15 లక్షల మంది సందర్శకులతో ఇది మన దేశంలో అగ్రస్థానంలో ఉంది. ఈన 18 ఏళ్ల సర్వీసులో దేశవ్యాప్తంగా 18 చోట్ల సైన్స్ సంబంధించిన మ్యూజియమ్ సెంటర్ పార్క్స్ సిటీలను సరోజ్ ఘోష్ ఏర్పరచారు. 1997 లో ఆయన పదవీ విరమణ చేసినా, తన ఉద్యమం ఆగలేదు. కోల్‌కతా మ్యూజియం సొసైటీ వారికి కోల్‌కతా పనోరమా ఇంకా పార్లమెంట్ మ్యూజియమ్, రాష్ట్రపతి మ్యూజియమ్ రూపుదిద్దుకోవడానికి కృషి చేశారు. అహ్మదాబాద్‌లో సైన్స్ సిటీ సంబంధించిన కృషి చేశారు. భారత రాష్ట్రపతికి మ్యూజియమ్ అడ్వైజర్ గా కూడా పని చేశారు. ఆయనకు పద్మశ్రీ, పద్మభూషణ్ గౌరవంతో పాటు, నేషనల్ సైన్స్ అకాడమీ వారి ఇందిరా గాంధీ ప్రైజ్, యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ సైన్స్ పాపులరైజేషన్ అవార్డు, ఎన్‌సిఎస్‌టిసి వారి చిల్డ్రన్ సైన్స్ పాపులరైజేషన్ అవార్డు వంటివి పొందారు. పిల్లలకే కాకుండా అందరికీ సైన్సు పట్ల జిజ్ఞాస, అవగాహనను వినోదంతో పాటు ఆహ్లాదంగా కలిగించే ఉద్యమానికి నాయకుడైన సరోజ్ ఘోష్ కనుమూసినప్పుడు ఆయన కోరిక మేరకు తన శరీరాన్ని వాషింగ్టన్ యూనివర్శిటీ ఫర్ సైంటిఫిక్ స్టడీస్‌కు అందజేశారు. సరోజ్ ఘోష్ ప్రారంభించిన ఈ వినూత్న సైన్స్ ప్రచారోద్యమంలోనూ రూపొందింది మరింత మందిని ఆకర్షిస్తూ సాగుతోంది.

# ఆరోపణలపై దృష్టి పెట్టని ఇసి





మహారాష్ట్రలో 2024 అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో బయటపడిన లోపాలపై లోక్‌సభ విపక్ష నాయకుడు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇబ్బందికరమైన ప్రశ్నలను లేవనెత్తారు. అవి నిర్దిష్టమైన అంశాలు సాధారణంగా ఎన్నికలకు, అసెంబ్లీ ఎన్నికలకు మధ్య ఓటర్ల జాబితాలో అసాధారణంగా ఓటర్లు పెరగడం, పోలింగ్ రోజు సాయంత్రం 5 గంటల తరువాత ఓటర్లు అత్యధిక సంఖ్యలో ఓటు వేయడం, పోలింగ్ ప్రక్రియకు సిసిటివి అనుసంధానం నివారిస్తూ 1961నాటి ఎన్నికల నిబంధనలను కేంద్ర ప్రభుత్వం సవరించడం, ఈ అంశాలపై రాహుల్ ప్రశ్నలు లేవనెత్తారు. 2024 లోక్‌సభ, శాసనసభ ఎన్నికల మధ్య కేవలం ఐదు నెలల్లోనే మహారాష్ట్రలో 41 లక్షల మంది కొత్త ఓటర్లు చేరడంపై రాహుల్ ఆశ్చర్యం వ్యక్తంచేశారు. ఇది అద్భుతమైన పెరుగుదల అని ఆయన పరిశీలనా పరంగా వ్యాఖ్యానించారు. ఈ ప్రశ్నలకు ఎన్నికల కమిషన్ సూటిగా సమాధానం చెప్పలేక ప్రతిస్పందించడం చేస్తోంది. వాస్తవంగా పరిశీలిస్తే 2019 శాసనసభ ఎన్నికల్లో మహారాష్ట్రలో నమోదైన ఓటర్ల సంఖ్య 8.98 కోట్లు అని, ఇది 2024 మేలో జరిగిన లోక్‌సభ ఎన్నికల నాటికి 9.29 కోట్లకు పెరిగిందని ఎన్నికల కమిషన్ ధ్రువీకరించింది. 2024 నవంబర్ శాసనసభ ఎన్నికల నాటికి ఈ సంఖ్య 9.70 కోట్లకు పెరిగింది. ఐదేళ్లలో 31 లక్షలు పెరిగితే కేవలం ఐదు నెలల్లో 41 లక్షలు పెరగడం ఆలోచించాల్సింది. 2024 లో మహారాష్ట్రలో సగటున గంటకు 58 లక్షల మంది ఓటర్లు తమ ఓట్లను వేశారని ఎన్నికల కమిషన్ పేర్కొంది. దీని ప్రకారం చివరి రెండు గంటల్లోనే 116 లక్షల మంది ఓటర్లు ఓటు వేసి ఉండేవారు. అప్పుడు 76 లక్షల మంది ఓటర్ల పెరుగుదలపై పూర్తిగా నమ్మకం కుదిరేది. కానీ ఓటర్ల సంఖ్య పెరుగుదల రాష్ట్ర వ్యాప్తంగా ఏకరీతిగా లేదు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి ఎక్కడైతే బలహీనంగా కనిపించిందో ఆ 85 నియోజకవర్గాల్లోని 12,000 బూత్‌ల్లో ఈ పెరుగుదల కేంద్రీకృతం కావడం అనుమానాలకు తావిస్తోంది. ఐదు నెలల్లో ఓటర్ల సంఖ్యలో ఈ అసాధారణ పెరుగుదల ఎలా జరిగిందో కనుగొనడం ఎన్నికల కమిషన్ బాధ్యత. ఇది ఎన్నుమూసుకోవడం తమ పరిధి అంతిక భావంతో చేయడేదని స్పష్టమవుతోంది. ఎన్నికల కమిషనర్ల నియామకాన్ని కూడా రాహుల్ తప్పు పట్టారు. సెలెక్షన్ ప్యానెల్‌లో చీఫ్ జస్టిస్ కూడా భాగంగా ఉండాలని సిఫార్సు చేస్తూ 2023లో సుప్రీం కోర్టు వెలువరించిన తీర్పును కేంద్రం బేఖాతరు చేయడం రాహుల్ ఆక్షేపించారు. గతంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ల పనితీరుపై బిజెపి, కాంగ్రెస్‌లతో సహా రాజకీయ పార్టీలు ఫిర్యాదులు చేశాయి. పరిపాలన, సాంకేతిక భద్రతా చర్యలకు సంబంధించి పరిగణనలోకి తీసుకుంటే చాలా ఫిర్యాదులు పరిశీలనకు నిలబడలేదు. కాంగ్రెస్ ఇప్పుడు ఎన్నికల ప్రక్రియపై దృష్టి కేంద్రీకరించింది. ఎత్తి చూపించిన ప్రాథమిక సమస్యలను ఎన్నికల కమిషన్ పరిష్కరించవలసి ఉంది. సాధారణ ఎన్నికలు, అసెంబ్లీ ఎన్నికలు జరిగిన రాష్ట్రాల్లో నమోదైన ఓటర్ల జాబితాలను పరిశీలిస్తే అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగినట్లు ప్రాథమిక విశ్లేషణలో బయటపడింది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కొత్త ఓటర్లు చాలా ఎక్కువగా నమోదయ్యారు. సాధారణ ఎన్నికల తరువాత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కేవలం ఆరు నెలల్లోనే 39 లక్షల మంది కన్నా ఎక్కువ సంఖ్యలో కొత్త ఓటర్లు నమోదయ్యారు. ఇదే విధంగా 2014 లోనూ కనిపించింది. దాదాపు 4 మిలియన్ ఓటర్ల పెరుగుదల భారీ సంఖ్యే. ఈ నేపథ్యంలో జాబితా పరిశీలనకు ఎన్నికల కమిషన్ ముందస్తుగానే మెషిన్ రీడబుల్ డేటా విడుదల చేయాలి. సాయంత్రం 5 గంటల తరువాత ఓటర్ల సంఖ్య అమాంతంగా, అసాధారణంగా పెరిగిపోయిందన్న వాదన వినిపిస్తుంటే, ఎలక్షన్ కమిషన్ డేటా మాత్రం మహారాష్ట్రలో సాయంత్రం 5 గంటల తరువాత ఓటర్ల సంఖ్య చెప్పుకోదగినంతా పెరగలేదని చెబుతోంది. ఎన్నికల కమిషన్ యాప్ నుంచి వెలువడిన ఈ తాత్కాలిక ఓటింగ్ సంఖ్య మొత్తం పూర్తిగా కచ్చితమని చెప్పలేం. మనుషుల నమోదు చేసిన సంఖ్యపైనే ఇవి ఆధారపడి ఉంటున్నాయి. మెషిన్ కచ్చితంగా లెక్కించిన సంఖ్యతో పోలిస్తే కొన్ని వ్యత్యాసాలు కనిపిస్తాయి. కొంత ఆలస్యంగా ప్రతి ఎన్నికల బూత్ నుంచి 17సి డేటా ద్వారా వచ్చిన ఖరారైన గణాంకాలు తాత్కాలిక ఓటింగ్ శాతం గణాంకాలపై ఆధారపడడం తప్పు. ఓటింగ్ పూర్తయిన తరువాత పోలింగ్ అధికారి పోలైన మొత్తం ఓట్ల సంఖ్యను బూత్ లెవెల్ ఏజెంట్లకు తెలియజేయాలి. దీనివల్ల పారదర్శకత ఏర్పడుతుంది. కానీ మహారాష్ట్ర విషయంలో పోలింగ్ మరుసటి రోజు ఉదయం మొత్తం పోలైన ఓట్ల సంఖ్యను తానే ఎన్నికల కమిషన్ ఏకపక్షంగా బహిరంగంగా ప్రకటించడం వివాదం. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ రోజు సాయంత్రం ఐదు గంటలకు పోలింగ్ శాతం 58.22 శాతం ఉంటే మర్నాడు 66.05 శాతానికి ఎలా ఎగబాకిందని రాహుల్ ప్రశ్నించడం గమనించాల్సి ఉంది. ఏదేమైనా ఎన్నికల కమిషన్ స్పందించాల్సిన మరో వాదన ఉంది. ఫిర్యాదులను పరిశీలించడానికి సిసిటివి ఫుటేజిని, ఓటర్ల జాబితాలను పార్టీలకు, ప్రతినిధులకు అందుబాటులో ఉంచడం తప్పనిసరి. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత వహించడం ఎన్నికల కమిషన్ బాధ్యత. కానీ ఎన్నికల కమిషన్ ఇన్నీ పక్కనపెట్టి భారత్‌లో ఎన్నికల జాబితా రూపకల్పన అనేది ప్రపంచంలోనే అత్యంత పకడ్బందీ, పారదర్శకమైన ప్రక్రియల్లో ఒకటని స్వోత్కర్ష చేయడంలో పారదర్శకత ఏమిటి? భారత ఎన్నికల నిర్వహణలో నిజాయితీ ఉండాలంటే, అభ్యంతరాలను, అభ్యర్థనలను పరిశీలిస్తున్నామని ఎన్నికల కమిషన్ పదేపదే ప్రచారం చేసుకోలేకోవాలి.

# 'పీఎం కుసుమ్'లో దళారీలు!

## రాష్ట్రంలో సౌరవిద్యుత్ ప్లాంట్లు ఏర్పాటుకు అవకాశం పొందిన రైతులతో రాయ'బేరాలు'

## ఈ పథకం లాభదాయకం కాదని నష్టపోతారంటూ ప్రచారం...

## ఎకరాకు రూ. 33 వేలు లీజు చెల్లిస్తామని.. ఏటా 10% పెంచుతామని హామీ



హైదరాబాద్: కేంద్ర ప్రభుత్వ పథకమైన ప్రధానమంత్రి కిసాన్ ఉర్జా సురక్షా ఏవం ఉత్థాన్ మహాభియాన్ (పీఎం కుసుమ్) కింద ఒకటి, రెండు మెగావాట్ల సౌరవిద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసే అవకాశం పొందిన రాష్ట్ర రైతులపై దళారీలు గద్దల్లా వాలుతున్నారు. ఈ పథకం లాభదాయకం కాదని.. సాంకేతిక పరిజ్ఞానం లేనందున గిట్టుబాటుకాక నష్టపోతారని ప్రచారంచేస్తూ ఒత్తిడి తెస్తున్నారు. ఎకరాకు లీజు కింద రూ. 33 వేలు చెల్లిస్తామని.. ఏటా దాన్ని 10 శాతం పెంచుతామని ప్రలోభాలకు గురిచేస్తూ అనుమతులను తమకు ఇప్పించాలని దళారులతోపాటు సౌర ఫలకాల తయారీ సంస్థలు నేరుగా రైతులతో ఫోన్లు చేస్తున్నాయి. అర్హత ఉన్న వారికి ఉద్యోగం కూడా కల్పిస్తామని నమ్మబలుకుతున్నాయి.

### 3 వేల మెగావాట్లు కాస్తా..

వాయు కాలుష్యానికి కారణమయ్యే డీజిల్ పంపుసెట్ల స్థానంలో సౌరశక్తితో నడిచే పంపుసెట్లను రైతులు ఉపయోగించేలా ప్రోత్సహించడంతోపాటు వారు అదనపు ఆదాయం పొందేందుకు 2 మెగావాట్ల వరకు సౌరవిద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేసే ఉద్దేశంతో కేంద్రం పీఎం కుసుమ్ పథకాన్ని తీసుకొచ్చింది. సోలార్ పంపుసెట్లపై 30 శాతం నుంచి 50 శాతం వరకు రాయితీ కూడా అందిస్తోంది. ఈ పథకం కింద రాష్ట్రంలో మొత్తం 3,000 మెగావాట్ల సౌరవిద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఇందుకోసం మెగావాట్‌కు దాదాపు రూ. లక్ష వరకు ఈఎండీ (ఎర్నెస్ట్ మనీ డిపాజిట్) చెల్లించాలని పేర్కొంది. 25 ఏళ్లపాటు రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థలు విద్యుత్‌ను యూనిట్‌కు రూ. 3.13 చొప్పున కొనేలా ఒప్పందం (పీపీఏ) చేసుకుంటాయని వెల్లడించింది. ఇందుకోసం బ్యాంకులు రుణాలు కూడా మంజూరు చేస్తాయని వివరించింది. అయితే సొంత భూమి లేదా లీజుకు తీసుకున్న భూమి ఉంటేనే ఈ పథకం కింద రైతులు అర్హులని పేర్కొంది. దీంతో దాదాపు 6,000 మెగావాట్ల వరకు సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి దరఖాస్తులు వచ్చాయి. అయితే తాము నిర్దేశించిన గడువులోగా రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరించలేదంటూ కేంద్రం 3,000 మెగావాట్ల పథకాన్ని కాస్తా 1,000 మెగావాట్లకు కుదించింది. రాష్ట్ర ప్రభుత్వం పలుమార్లు విజ్ఞప్తి చేయడంతో చివరకు ఈ పథకాన్ని 1,450 మెగావాట్లకు పెంచింది. రైతులు, రైతు బృందాలు, స్వయం సహాయక బృందాలు, ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్లు, ప్రైవేటు వ్యక్తులు 6,000 మెగావాట్లు కోసం దరఖాస్తు చేసినా ఈ ఏడాది చెల్లించింది మాత్రం 1,600 మెగావాట్లకే కావడంతో ఈ ఏడాది 1,450 మెగావాట్లకు మాత్రమే అనుమతులిచ్చే అవకాశం ఉంది.

### 65 శాతం రైతులు నుంచే..

ప్రభుత్వానికి అందిన దరఖాస్తుల్లో సుమారు 65 శాతం రైతుల నుంచే వచ్చాయని విశ్వసనీయంగా తెలిసింది. అయితే ఎక్కువ మంది రైతులు ఒకటి, ఒకటిన్నర మెగావాట్ కోసం దరఖాస్తు చేసుకోగా కొందరు రెండు మెగావాట్లకు దరఖాస్తు చేసుకున్నారు. వారిలో ప్రభుత్వం నుంచి లెటర్ ఆఫ్ అగ్రిమెంట్ పొందిన రైతుల వద్దకు దళారులు ప్రత్యక్షమవుతున్నారు. ఆయా రైతులు అది, సోమవారాల్లో దక్షిణ డిస్కంతో పీపీఏలు కుదుర్చుకోవడానికి రాగా అక్కడ కూడా వారిని ప్రలోభపెట్టేందుకు ప్రయత్నించారు. కొందరు ఉద్యోగులు కూడా దళారులకు సహాయం చేస్తున్నట్లు సమాచారం. కాగా, విద్యుత్ ప్లాంట్లు నెలకొల్పడానికి ఎక్కువగా మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లా నుంచి అధికంగా దరఖాస్తులు వచ్చినట్లు టీజీ రెడ్కో అధికారులు వివరించారు. ప్రభుత్వం ఇప్పటివరకు దాదాపు 70 నుంచి 80మంది రైతులతో పీపీఏలు కుదుర్చుకుంది. ఎస్‌పీడీసీఎల్ జూలై 7 వరకు పీపీఏ ప్రక్రియ కొనసాగుతుందని ఓ అధికారి వివరించారు.

### మెగావాట్‌కు ఏడాదికి 16 లక్షల యూనిట్ల విద్యుత్..

సోలార్ విద్యుత్ ప్లాంట్‌లో ఒక మెగావాట్‌కు ఏడాదికి 16 లక్షల యూనిట్ల విద్యుదుత్పత్తి అవుతుందని అంచనా. సోలార్ ప్యానెల్స్ మేలు రకమైనవి అయితే ఇంకాస్త విద్యుత్ ఉత్పత్తి అవుతుందని అధికారవర్గాల సమాచారం. పీపీఏలు చేసుకున్న తర్వాత బ్యాంకులు రుణాలు ఇవ్వడానికి ముగ్గుచూపుతున్నాయి. అయితే ఒక మెగావాట్‌కు మూడు కోట్ల వరకు వ్యయం అవుతుండగా బ్యాంకులు మాత్రం మెగావాట్‌కు రూ. 2 కోట్ల వరకు మాత్రమే రుణాలు ఇవ్వడానికి అంగీకరిస్తున్నాయని.. మిగిలిన నిధులకు పూచీకత్తు ఇవ్వాలంటున్నాయని పెద్దాపల్లి రైతులు రఘురామ్, అర్జున్ వివరించారు. 25 ఏళ్ల వరకు పీపీఏలు ఉన్న నేపథ్యంలో మొదట్లో భారీగా ఆదాయం రాకపోయినా పదేళ్ల తరువాత నిర్వహణ వ్యయం పోనూ ఏటా రూ. 15-20 లక్షల వరకు ఆదాయం లభించే అవకాశం ఉంటుందని చెబుతున్నారు.

## విమాన ప్రమాదంలో మరణించిన నర్సుపై అనుచిత వ్యాఖ్యలు .. రెవెన్యూ అధికారి సస్పెండ్



తిరువనంతపురం : అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో మరణించిన నర్సు రంజిత జి.నాయర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన రెవెన్యూ అధికారిని సస్పెండ్ చేసినట్లు కేరళ ప్రభుత్వం శుక్రవారం ప్రకటించింది. ఆ అధికారి పోస్టులు నీచమైనవి, ద్వేషపూరితమైనవి మరియు క్రూరమైనవి అని రెవెన్యూ మంత్రి కె. రాజన్ ఒక ప్రకటనలో తెలిపారు. అధికారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రెవెన్యూ మంత్రి ఆదేశాల మేరకు కాసర్‌గోడ్‌కి చెందిన జూనియర్ సూపరింటెండెంట్ ఎ.పవిత్రన్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.ఇన్బసేకర్ పేర్కొన్నారు. విచారణ పెండింగ్‌లో ఉందని అన్నారు.ప్రాథమిక విచారణలో పవిత్రన్ రంజన్‌ను కుల వివక్షతో దూషించారని, దురుసుగా మాట్లాడారని తేలిందని అన్నారు. బిఎన్‌ఎస్ మరియు ఐటి చట్టంలోని నిబంధనల ప్రకారం సోషల్‌మీడియా దుర్వినియోగం ఆరోపణలపై పోలీసులు ఆ అధికారిపై కేసు నమోదు చేసే అవకాశం ఉందని సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. వివరాల ప్రకారం.. తన ఇద్దరు కుమార్తెలు, అనారోగ్యంతో ఉన్న తల్లితో కొన్ని రోజుల పాటు గడిపిన రంజిత నాయర్ లండన్‌కు పయనమైంది. ఆమె గత కొన్నేళ్లుగా లండన్‌లో నర్సుగా విధులు నిర్వహిస్తున్నారు. గురువారం జరిగిన అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో రంజిత కూడా మరణించారు. ప్రమాదం అనంతరం బాధిత కుటుంబాన్ని కేరళ ఆరోగ్యమంత్రి వీణా జార్జ్ కలిశారు. సోషల్ మీడియా పోస్టుపై దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ.. తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వివాదాస్పద పోస్టును సోషల్‌మీడియా నుండి తొలగించారు.

## ఇజ్రాయిల్ తీవ్ర పరిణామాలను ఎదుర్కోనుంది : ఇరాన్



టెహ్రాన్ : ఇజ్రాయిల్ తీవ్ర పరిణామాలను చవిచూస్తుందని ఇరాన్ హెచ్చరించింది. ఇరాన్‌పై ఇజ్రాయిల్ దాడుల్లో ఇద్దరు సీనియర్ సైనిక కమాండర్లు మరియు అగ్రశ్రేణి అణు శాస్త్రవేత్తలు మరణించిన సంగతి తెలిసిందే. దాడులపై ఇరాన్ తీవ్రమైన ప్రతిస్పందన ఉంటుందని ప్రతిజ్ఞ చేసింది. ఈ నేరంతో ఇజ్రాయిల్ తీవ్రమైన మరియు బాధాకరమైన పరిణామాలను ఎదుర్కొంటుందని ఇరాన్ సుప్రీం నేత అయాతుల్లా అలీ ఖమేనీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇరాన్ తీసుకునే చర్యలకు ఇజ్రాయిల్ కఠినమైన శిక్ష ఎదుర్కోవలసి వుంటుందని ఖమేనీ అన్నారు. ఇజ్రాయిల్ క్రూరమైన మరియు రక్తపు మరకల చేతులతో తమ దేశంలో నేరానికి తెరతీసిందని అన్నారు. నివాస కేంద్రాలపై దాడితో ఇజ్రాయిల్ దుర్మార్గపు స్వభావాన్ని గతంలో కంటే అధికంగా బయటపెట్టిందని అన్నారు. ఇజ్రాయిల్ ప్రాణాంతక దాడులకు ప్రతిస్పందించేందుకు తమకు న్యాయమైన చట్టబద్ధమైన హక్కు ఉందని తెలిపారు. ఐరాస నిబంధనల్లోని ఆర్టికల్ 51 ప్రకారం దురాక్రమణకు ప్రతిస్పందించడానికి తమకు చట్టపరమైన హక్కు ఉందని పేర్కొన్నారు. ఇరాన్ సాయుధ దళాలు తమ శక్తి మేరకు దేశాన్ని రక్షించేందుకు యత్నిస్తారని ప్రకటనలో పేర్కొన్నారు. ఇరాన్‌పై ఇజ్రాయిల్ దాడుల పరిణామాలకు అమెరికా బాధ్యత వహించాల్సి వుంటుందని ఇరాన్ పేర్కొంది. తమ చీఫ్ హుస్సేన్ సలామీ హత్యకు ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ కూడా ప్రతిజ్ఞ చేసింది. కఠినమైన, విచారకరమైన ప్రతీకారం కోసం ఇజ్రాయిల్ వేచి ఉండాలని ఒక ప్రకటనలో తెలిపింది. ఇజ్రాయిల్ దాడుల్లో ఇరాన్ సాయుధ దళాల చీఫ్ ఆఫ్ స్టాఫ్ మొహమ్మద్ బాఘేరీ, సీనియర్ రివల్యూషనరీ గార్డ్స్ కమాండర్ అలీ రషీద్ మరణించారని ఇరాన్ మీడియా ప్రకటించింది. అణు శాస్త్రవేత్తలు మొహమ్మద్ మెహదీ టెహ్రాన్చీ మరియు ఫెరెడౌన్ అబ్బాసీలు మరణించారని తెలిపింది.

## ప్రాణాలతో బయటపడ్డ ఒకే ఒక్కడు



గుజరాత్: అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియాకు చెందిన బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ ట్విన్ జెట్ ప్రమాదంలో వందలాది మంది మృతి చెందారు. ఈ ప్రమాదంలో ఒకేఒక్కడు ప్రాణాలతో బయటపడ్డ విషయం తెలిసిందే. అతనే విశ్వష్ కుమార్ రమేష్.. గాయాలతో బయటపడ్డ అతడిని.. సహాయక సిబ్బంది ఆసుపత్రికి తరలించి చికిత్స అందిచారు. ఈ క్రమంలో తాను ఎలా బయటపడ్డాడో ఆసుపత్రిలో డాక్టర్లకు వివరించాడు.. "నేను విమానం నుంచి దూకలేదు. టేకాఫ్ అయిన కాసేపటికే విమానం ముక్కలైంది. నా సీటు విరిగిపోవడంతో దూరంగా ఎగిరిపడ్డా. దీంతో పాటు కొన్ని శిథిలాలు తనకు అడ్డుగా ఉండటంతో.. విమానంలో చెలరేగిన మంటలు నాకు అంటుకోలేదు" అని తెలిపారు. తాజాగా మీడియాతో మాట్లాడారు. "అంతా నా కళ్ల ముందే జరిగింది. ఎలా బతికానో నాకే అర్థం కాలేదు. విమానం కింద పడగానే నేను కూడా చనిపోయానని అనుకున్నా. కళ్లు తెరిచి చూసేసరికి హాస్టల్ భవనం శిథిలాల్లో ఉన్నా. శిథిలాల నుంచి మెల్లగా నడుచుకుంటూ వెళ్లా. మంటల ధాటికి నా ఎడమ చేయికి గాయమైంది" అని విశ్వాస్ తెలిపారు. అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఈ ప్రయాణికుడిని శుక్రవారం ప్రధాని మోడీ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. విశ్వాస్‌కు ఎలాంటి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు.

## సాంకేతిక సమస్యతో ఐఎఫ్ హెలికాప్టర్ అత్యవసర ల్యాండింగ్




న్యూఢిల్లీ : సాంకేతిక సమస్యతో పంజాబ్‌లో వైమానిక దళం (ఐఎఫ్)కి చెందిన అటాక్ అపాచీ హెలికాప్టర్ శుక్రవారం అత్యవసరంగా ల్యాండ్ అయింది. పఠాన్‌కోట్‌లోని వైమానిక కేంద్రం నుండి బయల్దేరిన హెలికాప్టర్ నంగాల్‌పుర్ పరిధిలోని హాలెడ్ గ్రామంలో అత్యవసరంగా దిగింది. సాంకేతిక సమస్యకు సంబంధించి సమాచారం అందడంతో.. ముందు జాగ్రత్త చర్యగా బహిరంగ ప్రదేశంలో ల్యాండ్ చేసినట్లు అధికారులు తెలిపారు. పలువురు అధికారులు, సాంకేతిక బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నారని అన్నారు. అయితే అత్యవసర ల్యాండింగ్ గురించి ఐఎఫ్ ఎటువంటి అధికారిక ప్రకటన చేయలేదు. ప్రతికూల వాతావరణంతో ఏప్రిల్‌లోనూ జామ్‌నగర్‌లోని చెంగా గ్రామంలో ఐఎఫ్‌కి చెందిన ఒక హెలికాప్టర్ అత్యవసరంగా ల్యాండ్ అయిన సంగతి తెలిసిందే.

# ప్రయాణికులపాలిట పీడకల... డ్రీమ్‌లైనర్

### పుష్కరకాలంగా సేవలందిస్తున్నా పుష్కలంగా ఆరోపణలు మోస్తున్న 787 మోడల్ విమానం

### విడిభాగాల బిగింపులో ప్రమాణాలు పాటించట్లేరన్న సంస్థ మాజీ సీనియర్ ఇంజనీర్

### లోపాలతో గతంలో తయారీని నిలిపేసిన బోయింగ్ సంస్థ




విదేశాల్లో మెరుగైన ఉపాధి అవకాశాల కోసం కలలు రెక్కలు కట్టుకుని విమానం ఎక్కే వందలాది మంది ప్రయాణికులు తాజాగా బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ పేరు చెప్పగానే హడలిపోతున్నారు. ఇది మార్గమధ్యంలో కూలిపోయి తమ కలలను కల్లలుచేస్తుందన్న ప్యాసింజర్ల భయాందోళల నడుమ ఈ మోడల్ విమానంపై సర్వత్రా చర్చ నెలకొంది. అమెరికా విమానతయారీరంగ దిగ్గజం బోయింగ్ 2011లో అత్యంత ప్రతిష్టాత్మకంగా అందుబాటులోకి తెచ్చిన ఈ విమానం ఇప్పుడు అత్యంత అప్రతిష్టను మూటగట్టుకుంటోంది. దీంతో ఈ మోడల్ విమానం గత విజయాలు, విశేషాలతోపాటు వివాదాలపర్వాన్ని యావత్ ప్రపంచం ఆసక్తిగా గమనిస్తోంది. వేర్వేరు చోట్ల తయారుచేసి మరోచోట విడిభాగాలను పటిష్టమైన ప్రామాణాలను పాటించకుండానే బిగిస్తున్నారని, డిజైన్ లోపాలున్నాయని ఈ మోడల్‌పై ఎన్నో ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ మోడల్ పుట్టుపూర్వోత్తరాలను ఒకసారి గమనిద్దాం.

విలాసానికి మారుపేరు.. ఎప్పుడొచ్చింది?

2011లో విశ్వవిపణిలోకి తొలిసారిగా అడుగుపెట్టినప్పుడు బోయింగ్ 787%-%8 డ్రీమ్‌లైనర్ విమానంలోని సదుపాయాలు, సామర్థ్యాన్ని చూసిన వాళ్లంతా ఔరా అనేశారు. ఎక్కువ మంది ప్రయాణికుల సీటింగ్ సామర్థ్యంతోపాటు సుదూరాలకు ఇది అవలీలగా వెళ్లగలదు. కొనుగోలుచేసిన, నిర్వహణ సంస్థకు అనువుగా 242 నుంచి గరిష్టంగా 290 వరకు ప్రయాణికులు ఇందులో ప్రయాణించవచ్చు.

సామర్థ్యం ఎంత?

ఏకధాటిగా ఎక్కడా ఆగకుండా ఏకంగా 13,530 కిలోమీటర్లు ప్రయాణించగలదు. దీంతో సుదూర నగరాల మధ్య సంధానకర్తగా ఇది మంచి పేరు తెచ్చుకుంది. అత్యంత పటిష్టమైన, అత్యంత తేలికైన మూలకాలతో విమాన నిర్మాణ విడిభాగాలను తయారుచేశారు. దీంతో మిగతా పోటీ సంస్థల మోడళ్లతో పోలిస్తే దీని బరువు తక్కువగా ఉంటుంది. మైలేజీపరంగా తక్కువ ఇంధనంతో పనిచేస్తుంది.

టెక్నాలజీ ఎలాంటిది?

కొత్తతరం డిజైన్, అధునాతన ఫ్లై%-%బై%-%వైర్ కంట్రోలర్లతో పనిచేస్తుంది. ప్రతి ఆదేశాన్ని పైలట్ ఇవ్వాల్సిన పనిలేకుండా గాల్లో కదిలే దిశ, ఒంపుకు అనుగుణంగా ఆటోమేటిక్‌గా కంప్యూటరే ఆదేశాలు ఇచ్చే వ్యవస్థ ఇందులో ఉంది. అత్యాధునిక ప్రయాణికుల భద్రతా ఏర్పాట్లు దీనిలో ఉన్నాయి. సింథటిక్ విజన్ సిస్టమ్(ఎస్‌వీఎస్) సాయంతో కింద ఉన్న భూభాగాన్ని త్రిమితీయ(3డీ) ఫొటోలు తీసి ల్యాండింగ్, టేకాఫ్ సమయాల్లో రన్‌వేపై పక్షులు, ఎయిర్‌పోర్ట్ వస్తువులు ఏమైనా ఉన్నాయోలేదో వెంటనే అలర్ట్‌చేస్తుంది. మంచుదుప్పటి కప్పుకున్నా, భీకర వర్షం పడుతున్నా రన్‌వే పరిసరాలను స్పష్టంగా చూపిస్తుంది.

ఇంకెన్ని ఫీచర్లు ఉన్నాయి?

ప్రయాణికుల సీటింగ్ క్యాబిన్, కాక్‌పిట్, కార్గో సెక్షన్లు అన్నింటిపైనా సమీకృత పర్యవేక్షణ ఉండేలా ఇంటిగ్రేటెడ్ మాడ్యులర్ ఏవియానిక్స్(ఐఎంఏ) విధానంతో విమానం పనిచేస్తుంది. ఆక్సిజన్ పీడనం, ఇంధన లీకేజీలు, హఠాత్తుగా ప్రయాణ ఎత్తు తగ్గడం, పిడుగులతో కుదుపులకు లోనవడం వంటి సందర్భాల్లో వెనువెంటనే ఆటోమేషన్‌లో తనంతట తానుగా సర్దుబాటు చేసుకునే వ్యవస్థలు ఇందులో ఉన్నాయి.

మరి లోపాలేంటి?

తొలిరోజుల్లో నవతరం విమానానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన 787%-%8 డ్రీమ్‌లైనర్ నెమ్మదిగా విమర్శల సుడిగుండంలో పడింది. 2013లో ఈ మోడల్ విమానాల్లో లిథియం అయాన్ బ్యాటరీలు పేలిపోయాయి. దీంతో అమెరికా ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్(ఎఫ్‌ఏఏ) వీటి రాకపోకలను స్తంభింపజేసింది. విమానం మధ్యలోని ప్రధాన విడిభాగాన్ని ఇతర భాగాలను అనుసంధానించేటప్పుడు సరైన ప్రమాణాలను పాటించట్లేరని 2019లో తొలిసారిగా ఆరోపణలు వచ్చాయి. బిగింపుల మధ్య అతుకులు సరిగా పూడ్చట్లేరని, ఇందుకు కిందిస్థాయి సిబ్బంది నిర్లక్ష్యం కూడా తోడైందని వెల్లడైంది. దీంతో తరలింపు కోసం వాడిన బోల్ట్‌లు ఆ తర్వాత సైతం జాయింట్ల వద్ద అలాగే ఉండిపోయి మొత్తం వ్యవస్థకే సమస్యాత్మకంగా మారుతున్నాయి. సమీక్ష జరిపాకే ఎయిర్‌లైన్స్‌లకు కొత్త విమానాలను డెలివరీ చేయాలని ఎఫ్‌ఏఏ ఆదేశించడంత 2021 జనవరి నుంచి 2022 ఆగస్ట్‌దాకా 787 సిరీస్‌ల డెలివరీ ఆగిపోయింది.

లోపాలను ఎత్తిచూపిన సీనియర్ ఉద్యోగులు

ఏళ్ల తరబడి బోయింగ్ సంస్థలో పనిచేసిన సీనియర్ ఇంజినీర్లు ఈ మోడల్ విమానాల్లో లోపాలు ఉన్నట్లు పలుమార్లు బహిరంగంగా చెప్పారు. బోయింగ్ సంస్థలో ఇంజనీర్‌గా 17 ఏళ్లపాటు పనిచేసిన మాజీ ఉద్యోగి సామ్ సలేహ్‌పోర్ 2024లో ఎఫ్‌ఏఏకు ఫిర్యాదు కూడా చేశారు. "విడిభాగాల ఉత్పత్తి దశలో బోయింగ్ అడ్డదారులు తొక్కుతోంది. విడిభాగాల బిగింపు సమయంలో అత్యున్నత స్థాయి ప్రమాణాలను పాటించట్లేదు. హడావిడిగా తుది ఆమోద ముద్ర వేసేలా ఇంజనీరింగ్ సిబ్బందిపై ఒత్తిడి చేస్తోంది. సరైన బిగింపు లేకపోవడం వల్ల విమానం పాతబడేకొద్దీ లోపం అనేది అత్యంత ప్రమాదకరంగా పరిణమిస్తుంది. అసెంబ్లీ యూనిట్లలో సిబ్బంది అడవిలో టార్జాన్ మాదిరిగా ఒక చోట నుంచి మరోచోటుకు వేగంగా మారుతూ పనిని సవ్యంగా చేయట్లేరని సంస్థకు ఎన్నోసార్లు చెప్పినా ఎవరూ పట్టించుకోలేదు. 2020 ఏడాది నుంచి మూడుసార్లు సంస్థ ఉన్నతాధికారులకు ఫిర్యాదుచేస్తే నన్ను 'నోరు మూస్కో'అన్నారు. ఇన్ని లోపాలతో తయారైన ఈ లోహ విహంగాలు టిక్ టిక్ శబ్దం చేసే టైంబాంబులే. రక్షణ, భద్రతా సంస్కృతికి బోయింగ్ తిలోదకాలిస్తోంది"అని సలేహ్‌పోర్ ఆరోపించారు.

సమస్యలు ఎత్తిచూపి శాశ్వత నిద్రలోకి..

క్వాలిటీ కంట్రోల్ ఇంజనీర్‌గా 32 ఏళ్లు బోయింగ్‌లో పనిచేసిన జాన్ బార్నెట్ సైతం పలు లోపాలను ఎత్తిచూపారు. "అత్యధిక పని ఒత్తిడి కారణంగా సిబ్బంది.. తయారీ లోపాలున్నాసరే ఆయా భాగాలను బిగించేస్తున్నారు. ఆక్సిజన్ వ్యవస్థల్లో ఇలాంటి లోపాలను గుర్తించా. ప్రతి నాలుగింట ఒక ఎమర్జెన్సీ బ్రీతింగ్ మాస్క్‌లో లోపం ఉంది. వాడేటప్పుడు ఇవి విఫలమవడం ఖాయం"అని అన్నాడు. ఈ లోపాలను బయటపెట్టినందుకు ఈయనపై కేసు నమోదైంది. తర్వాత ఈయన ఆత్మహత్యచేసుకున్నారు. విమానాల్లో లోపాల ను క్వాలిటీ ఆడిటర్ జాషువా డీన్ సైతం బయటపెట్టారు. తర్వాత ఆయన సైతం అనారోగ్య సమస్యలతో చనిపోయారు.

# రాజకీయ చదరంగం- కాళేశ్వరం



లక్ష ఎకరాల మాగాణి ఇదీ గత బిఆర్‌ఎస్ ప్రభుత్వ లక్ష్యం. ఆ లక్ష్యానికి విధి ఎదురు తిరిగింది. ఏముంది ఉన్నట్టు ఉండి ఎన్నికలకు ముందు ప్రాజెక్టు కుంగింది. పరిస్థితులు తిరగబడ్డాయి. ప్రభుత్వం మారింది. విచారణలు, పెడబొబ్బలు అన్నీ జరుగుతున్నాయి. కానీ ప్రాజెక్టులో పెట్టిన లక్ష కోట్లు, దాని ఫలితం లక్ష ఎకరాల మాగాణి సాగు మాట ఎక్కడా కనిపిస్తలేదు. ప్రాజెక్టు పనికొస్తుందా లేదా పూర్తి స్థాయిలో కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు తేల్చడం లేదు. మరమ్మతులతో ప్రాజెక్టును రన్ చేస్తారా, మొత్తానికే అలంకారప్రాయంగా వదిలేస్తారా? మరో ప్రత్యామ్నాయం చూపిస్తారా అంటే ఎవరూ ఎటూ తేల్చడం లేదు. ఫలితంగా రెండేళ్ల నుండి ప్రాజెక్టు నుండి చుక్కనీరు వచ్చింది లేదు. ఎకరం మడికి నీరు పారింది లేదు. మరి ఏం జరుగుతున్నదంటే కాళేశ్వరం ప్రాజెక్టు ను రాజకీయ చదరంగంగా మార్చుకొని అన్ని పార్టీలు కాళేశ్వరం ప్రాజెక్టుతోనే భవిష్యత్‌ను వెతుకుంటున్నాయి. లక్ష కోట్లు రూపాయలు కెసిఆర్ దిగమింగి కాళేశ్వరం ప్రాజెక్టును కూళేశ్వరం చేసిండని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెపుతున్నాయి. కానీ ఇప్పటి వరకు నిర్ధారించ లేదు, ఆ నిర్ధారణ కోసమే విచారణ కమిటీ వేసింది. అది పూర్తి కాకుండానే కేంద్ర మంత్రి బండి సంజయ్ సిబిఐ విచారణ కోరుతున్నారు. ఏ విచారణ జరిగినా బిఆర్‌ఎస్‌ను దోషిగా చూపిస్తూ ఆ పార్టీని లేకుండా చేస్తేనే మాకు గమ్యం ఉంటుందని కాంగ్రెస్, బిజెపి పాచికలు వేసి భవిష్యత్‌ను వెతుక్కుంటున్నాయి. ఈ చదరంగంలో ఎవరి పాచికలు ఎలా ఉన్నా రైతులకు, ప్రజలకు సాగు, తాగు నీరు ఇవ్వడంలో ఒక్క అడుగు కూడా ముందుకు పడడం లేదని ప్రజల ఆవేదన. మేడిగడ్డ వద్దనే బ్యారేజ్ నిర్మిస్తే త్రివేణి సంగమంతో పుష్కలమైన నీరు ఉంటుందని, గోదావరి, ప్రాణహిత, సరస్వతీ నదుల అనుసంధానంతో వచ్చిన నీటిని ఒడిసిపట్టి ఉత్తర, దక్షిణ తెలంగాణకు నీరు ఎత్తి పోయవచ్చని మేడిగడ్డ బ్యారేజ్‌ని నిర్మించారు. దానికి సుందిల్ల, అన్నారంలను ఎత్తిపోతుల రిజర్వాయర్లుగా నిర్మించారు. 2015-16లో ప్రారంభమైన కాళేశ్వరం ప్రాజెక్టు పనులు ప్రపంచానికే తలమానికంగా ఉండాలని మూడేళ్లలో పూర్తి చేసి 2018 అసెంబ్లీ ఎన్నికల ముందు మాజీ సిఎం కెసిఆర్ హడావుడిగా ప్రారంభోత్సవం చేశారు. ఆ ప్రాజెక్టును చూపించిన కెసిఆర్ 2018 లో రెండోసారి అధికారం లోకి వచ్చి 2019 పార్లమెంట్ ఎన్నికల్లో సారు కారు పదహారు సీట్లు మావే అంటూ బోల్తాకొట్టారు. ఆ తర్వాత కూడా ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని అన్ని శాఖల నిధులను కుమ్మరించి రూ. లక్ష 20 వేల కోట్ల వరకు నిధులు ఖర్చు చేశారు. 2023 ముందస్తు అసెంబ్లీ ఎన్నికలకు తెరలేపిన కెసిఆర్ మళ్ళీ కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష ఎకరాల మాగాణి సాగులోకి వచ్చిందని ప్రచారం చేస్తూ వచ్చారు. మూడేండ్లు వేరుగా గోదావరి నీటిని ఎత్తి పోసిన ప్రాజెక్టు ఎన్నికల ముందు ఒక్కసారిగా కుంగిపోయింది. అప్పటికే కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి జరిగిందని, పనుల్లో నాణ్యత లేదని కాంగ్రెస్, బిజెపి పార్టీలు ఆరోపిస్తున్న సందర్భంలోనే ప్రాజెక్టు కుంగిపోయి బిఆర్‌ఎస్ ప్రభుత్వ పతనానికి నాంది పలికింది. ఆ పతనం బిఆర్‌ఎస్‌ను ఇంకా వెంటాడుతూనే ఉంది. ఆ వేటను కాంగ్రెస్, బిజెపి పార్టీలు కొనసాగిస్తూ విచారణ ముగించకుండా ఎపిసోడ్‌ల రూపంలో కొనసాగిస్తున్నాయని పబ్లిక్ వర్షన్‌గా ఉంది. ప్రాజెక్టు పనికొస్తుందా, రాదా? కాళేశ్వరం ప్రాజెక్ట్ 2023 అక్టోబర్‌లో కుంగిన తర్వాత ఆ ప్రాజెక్టు పనికి రాదని మూడు పిల్లర్లు భూమిలోకి కుంగడం వల్లనే బ్యారేజ్ కుంగిందని, ప్రాజెక్టులో నీరు నిల్వ చేస్తే ప్రాజెక్టు కొట్టుకుపోతుందని ఎన్‌డిఎస్‌ఎ నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక ఇచ్చింది. ఆ తర్వాత మేడిగడ్డ బ్యారేజ్ లాగే సుందిల్ల, అన్నారం రిజర్వాయర్లు కూడా నీటిని నిల్వచేస్తే కూలిపోతాయని, ఈ ప్రాజెక్టులపై తుది నిర్ణయం వచ్చే వరకు ప్రాజెక్టును రన్ చేయకూడదని ఎన్‌డిఎస్‌ఎ తేల్చింది. ఆ నివేదిక అనంతరం ప్రభుత్వం మారడం, దానిపై కమిషన్ వేయడం ప్రాజెక్ట్ నిర్మాణం అధికారులు, అప్పటి ప్రభుత్వ పెద్దలపై విచారణ కొనసాగుతుంది. అయితే ప్రభుత్వం ప్రత్యేక విచారణలు జరిపిస్తున్నప్పుడు అది పూర్తి అయిన తర్వాతనే ప్రాజెక్ట్ భవిష్యత్‌పై నిర్ణయం తీసుకుంటారా, విచారణకు ప్రాజెక్టును రన్ చేయడానికి లేదా ప్రత్యామ్నాయం చూపెట్టడానికి ప్రస్తుతం ప్రభుత్వం పరిష్కారం చూపిస్తాయా అనేది ప్రజల్లో ఉన్న కోట్ల ప్రశ్నలు. రూ. లక్ష 20 వేల కోట్ల ధనం వెచ్చించి ప్రాజెక్టు నిర్మిస్తే అది పనికిరాదని పాలకులు పక్కన పెట్టడం ఎంతవరకు కరెక్ట్ అని రైతులు ప్రశ్నిస్తున్నారు. మూడు పిల్లర్లు కుంగిపోతే మరమ్మతులు చేసి నీరు ఇవ్వొచ్చని బిఆర్‌ఎస్ అంటే అసలు ఆ ప్రాజెక్టు పనికి రాదని లక్ష కోట్లు కెసిఆర్ కుటుంబం దోచుకొని నాసిరకం ప్రాజెక్టును నిర్మించిందని ముఖ్యమంత్రి, ఇరిగేషన్, ఇతర మంత్రులు అంటున్నారు. వీరి గోల ఎలా ఉన్నా విచారణతో సంబంధంలేకుండా ప్రాజెక్టు పనితీరు తేల్చాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నీటి నిల్వకు పనికిరాదని ఎన్‌డిఎస్‌ఎ ఇచ్చిన నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయంగా తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజ్ నిర్మించాలని అక్కడినుండి నాచురల్ ఫ్లోగా నీటిని తరలించవచ్చని ప్రభుత్వం భావించింది. అయితే అందుకు సంబంధించిన పనులు మొదలుకాలేదు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ ప్రాజెక్టును చేపట్టక, ఇటు కాళేశ్వరం రిపేర్ చేయక రైతులను ఎండబెడుతున్నారనే విమర్శ ప్రభుత్వంపై ఉంది. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో దక్షిణ తెలంగాణకు హైదరాబాద్ సిటీ తాగు నీటికి దేవాదుల కాకుండా తుమ్మిడిహట్టి ప్రాజెక్ట్ నిర్మించాలని ప్రతిపాదన చేశారు. అందుకు సంబంధించి పనులకు గ్రీన్ సిగ్నల్ లభించింది. ఆ తర్వాత సోనియా గాంధీ చేతుల మీదుగా కాంతనపల్లి వద్ద గోదావరి ఎత్తి పోతలకు శంకుస్థాపన చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం పనికి రాదంటే తుమ్మిడిహట్టి వద్ద ప్రత్యామ్నాయ ప్రాజెక్ట్ చేపట్టాలి. లేదంటే కాళేశ్వరం నుండే గోదావరి నీటిని ఎత్తిపోసి మిడ్‌మానేరు నుండి ఎస్‌ఆర్‌ఎస్‌పికి లింక్ చేయాల్సి ఉంటుంది. ఎస్‌ఆర్‌ఎస్‌పి ప్రాజెక్టు నీటితో కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లు పంటలను కాపాడింది. కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిన దరిమిలా గోదావరి నీరు ఎస్‌ఆర్‌ఎస్‌పి కాలువల చెరువుల ద్వారా నీరంది రెండు పంటలు చేతికొచ్చాయి. రాజశేఖర్ రెడ్డి, కెసిఆర్ ప్రభుత్వంలో ఎస్‌ఆర్‌ఎస్‌పి కాల్వల మరమ్మతులు, చెరువులు, కుంటకు అనుసంధానం చేయడం వల్ల ఆ నీటితో ఏటా రెండు పంటలు చేతికొచ్చాయి.

# విమానంలో విద్యుత్

నడవడమే రాని మానవుడు నేడు పక్షిలా గాలిలో ఎగిరిపోయే సాధనాలను కనుగొని ఎక్కడికి అంటే అక్కడికి నిమిషాలు, గంటల్లోనే ప్రయాణిస్తున్నాడు. దేశ విదేశాల్లో విమానంలో చక్కర్లు కొడుతున్నాడు. ఆ విమానం నడవాలంటే మాత్రం ఇంధనంతో పాటు విద్యుత్ కూడా చాలా అవసరం. కానీ, అవే ఒక్కోసారి వందల ప్రాణాలు పోవడానికి కారణం అవుతున్నాయి. అహ్మదాబాద్‌లో గురువారం జరిగిన ఘోర విమాన ప్రమాదం కూడా అలాంటిదే. ఈ దుర్ఘటనకు విమానంలో విద్యుత్ వ్యవస్థ పూర్తిగా విఫలమవడం కారణం కావొచ్చనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో అసలు విమానంలో విద్యుత్ వ్యవస్థ ఎలా పనిచేస్తుంది..? ఎందుకు విఫలం అవుతుంది..? దానివల్ల జరిగిన ప్రమాదాలేంటి? అనే అంశాలపై 'సాక్షి' ప్రత్యేక కథనం.

అమరావతి: విమానంలో ప్రధానంగా నాలుగు రకాల విద్యుత్ వ్యవస్థలు పనిచేస్తుంటాయి. వాటినే ప్రధాన, అత్యవసర, ద్వితీయ, సహాయక విద్యుత్ వ్యవస్థలుగా పిలుస్తుంటారు. వీటితో పాటు ఓవర్‌లోడ్, షార్ట్ సర్క్యూట్ వంటి ఆకస్మిక ప్రమాదాల నుంచి రక్షించేందుకు సర్క్యూట్ బ్రేకర్లను అమర్చుతారు. అత్యవసర సమయంలో వాడుకునేందుకు వీలుగా విద్యుత్‌ను బ్యాటరీల్లో నిల్వ చేస్తారు. నావిగేషన్, కమ్యూనికేషన్, నియంత్రణ, క్యాబిన్, కాక్‌పిట్ లైటింగ్, ఎయిర్ కండిషనింగ్, టీవీ, ఫ్యాన్లు వంటి కీలక పనులకు ఈ విద్యుత్ వ్యవస్థ ఉపయోగపడుతుంది. ఇది ఏమాత్రం విఫలమైనా విమానం కుప్పకూలే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. విమానంలో జనరేటర్లు లేదా ఆల్టర్నేటర్లు అనేవి ఉంటాయి. ఇవి ఇంజిన్‌తో నడుస్తూ విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తాయి. ప్రధాన ఇంజన్లు పని చేయనప్పుడు సహాయక విద్యుత్ యూనిట్ ఆదుకుంటుంది. రామ్ ఎయిర్ టర్బైన్ అనేది కొన్ని సందర్భాల్లో విద్యుత్ వనరుగా పనికొస్తుంది. ట్రాన్స్‌ఫార్మర్ రెక్టిఫయర్ యూనిట్లు కొన్ని వ్యవస్థల కోసం విద్యుత్‌ను అందిస్తుంటాయి. బ్యాటరీలు బ్యాకప్ పవర్




సోర్స్‌లుగా పనిచేస్తాయి. కాకపోతే ఈ వ్యవస్థ అన్ని విమానాల్లోనూ ఒకేలా ఉండదు. సింగిల్ ఇంజిన్ జనరల్ ఏవియేషన్ ఎయిర్‌క్రాఫ్ట్, ఆధునిక, బహుళ ఇంజిన్ కమర్షియల్ జెట్ ఎయిర్‌క్రాఫ్ట్ మధ్య విద్యుత్ వ్యవస్థ సామర్థ్యం, నిర్మాణంలో చాలా తేడా ఉంటుంది.

### ముందే శిక్షణ ఇస్తారు..

విద్యుత్ వల్ల అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపైనా తగిన సూచనలను, శిక్షణను ముందే పైలట్‌లకు తెలియజేస్తారు. విద్యుత్ వ్యవస్థ వైఫల్యాన్ని సూచించడానికి ఒక అమ్మీటర్, లోడ్ మీటర్ లేదా హెచ్చరిక లైట్ ఉంటాయి. బలమైన రక్షణ వ్యవస్థ, పర్యవేక్షణ, వైఫల్య హెచ్చరిక నిబంధనలు విద్యుత్ వ్యవస్థలో ఉంటాయి. ఇవి ఎప్పటికప్పుడు తగిన సూచనలను పైలట్‌లకు అందజేస్తుంటాయి. స్టాండ్‌బై ఫ్లైట్ ఇన్‌స్ట్రుమెంట్స్, ఎయిర్‌క్రాఫ్ట్ ఎమర్జెన్సీ ఫ్లోర్ పాత్ ఇల్యూమినేషన్ వంటి భాగాలు వాటికి సొంత బ్యాకప్ విద్యుత్ ఉంటుంది. విద్యుత్ వ్యవస్థ పూర్తిగా విఫలమైనా కూడా ఇవి పనిచేస్తాయి. విమానంలో సర్క్యూట్ బ్రేకర్ విఫలమైనప్పుడు ఒకసారి మాత్రమే రీసెట్ చేయాలి. రెండోసారి చేయకూడదు. విద్యుత్ జనరేటర్లు, వైర్ల నుంచి పొగలు, మంటలు వస్తే విద్యుత్ ఐసోలేషన్ విధానాన్ని అనుసరించాలి. విమానాన్ని త్వరగా ల్యాండ్ చేయాలి. ఏమాత్రం ఆలస్యమైనా భారీ నష్టం సంభవిస్తుంది.

### విద్యుత్ వ్యవస్థ విఫలంతో విమాన ప్రమాదాలు, దుర్ఘటనల్లో కొన్ని

ఎండీ11 అనే స్విస్ ఎయిర్ విమానంలో విద్యుత్ అగ్నిప్రమాదం వల్ల కెనడా సమీపంలో 1998 సెప్టెంబర్ 2న అట్లాంటిక్ మహాసముద్రంలో కూలిపోయింది. 2010 ఆగస్టు 24న ఉత్తర సూడాన్‌లో ఖార్టూమ్ నుంచి బీరుట్ బయల్దేరిన ఏ321 ఎయిర్‌బస్‌లో జనరేటర్లు దెబ్బతిని విద్యుత్ వ్యవస్థ పనిచేయడం మానేసింది. 49 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. 2009 మార్చి 15న లండన్ హీత్రూ నుంచి ఎడిన్‌బర్గ్‌కు బయల్దేరిన బ్రిటిష్ ఎయిర్‌వేస్‌కు చెందిన ఏ319 విమానంలో విద్యుత్ వైఫల్యం ఏర్పడి పైలట్లకు డిస్‌ప్లే కనిపించలేదు. పొగలు కూడా వచ్చాయి. దీంతో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. 2008 సెప్టెంబరు 22న అమెరికన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన బి752 సియాటిల్ నుంచి న్యూయార్క్ వెళ్తుండగా విద్యుత్ సమస్య ఎదుర్కొంది. చికాగోలో అత్యవసర ల్యాండింగ్ చేశారు. ల్యాండింగ్ గేర్ దెబ్బతిన్నది. 192 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY EMAIL: Localguide9999@gmail.com web:www.localguidenews.com,contact:8977761499